ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

మంగళవారము, ఏప్రిల్ 10, 2007

1వ శా. ప. I స. వాల్యూం -- I నంబరు --5

శక సంవత్సరము - 1929, చైత్రం - 20

**TUESDAY, THE 10th APRIL, 2007**

**1 L.C. I S. VOL-- I No. - 5**

**20 - Chaitra, 1929 - S.E.**

#

శాసన పరిషత్తు సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | ః | డా. ఎ. చక్రపాణి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ పాలడుగు వెంకటరావు |
| | | శ్రీ మహమ్మద్ జానీ |
| | | శ్రీమతి పుల్లా పద్మావతి |
| | | శ్రీ పి. యాదగిరి |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శి | ః | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ కె. తులసీరాం |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. గిరిజా సుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. జగన్నాథరావు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు చర్చలు
## అధికార నివేదిక

**(మొదటి శాసన పరిషత్తు )**
**(మొదటి సమావేశము : ఐదవ రోజు )**
**మంగళవారము, ఏప్రిల్ 10, 2007**
**సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది**
**( గౌ. ఛైర్మన్ అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

# విషయ సూచిక

1. ప్రకటన

2. గవర్నర్‌గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానముపై చర్చ మరియు ముఖ్యమంత్రి గారి ప్రత్యుత్తరము

3. అనధికార సవరణలు

4. శాసన పరిషత్తు మొదటి సమావేశపు గణాంక వివరముల పట్టిక

## ప్రకటన

MR. CHAIRMAN: I am to announce to the House that under Rule 256 of the Adhoc A.P. Legislative Council Rules, the following Members are nominated as Members to serve in the Rules Committee:

1) Dr. Y.S. Rajasekhara Reddy, Hon'ble Chief Minister

2) Sri K. Rosaiah, Hon'ble Minister for Finance & Legislative Affairs

3) Sri K. Ramakrishna, Hon'ble Minister for Commercial Taxes & Law

4) Sri Singam Basava Punnaiah

5) Sri Palle Ragunath Reddy

6) Sri K. Dilip Kumar

7) Sri Puvvada Nageshwar Rao

8) Sri Ch. Sitaramulu

9) Sri Chukka Ramaiah

The Chairman of A.P. Legislative Council will be the Chairman of the Committee.

There is one more announcement. I am to announce to the House that Sri K. George Victor was arrested at 8.30 a.m., on 8th April, 2007 under Section 151 of Cr. P.C. by the 3 Town Law and Order Police, Kakinada and he was released on Bail on the same day.

Now, discussion on Motion of Thanks to H.E. Governor's Address.

Yesterday, we have decided to go ahead with the winding up, followed by the reply by Hon'ble Chief Minister. But there were representations from the people to allot few minutes more. So I will give opportunity to one Member from this side and one Member from that side.

# గవర్నర్‌గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానముపై చర్చ మరియు ముఖ్యమంత్రి గారి ప్రత్యుత్తరము

శ్రీ పాలడుగు వెంకట్రావు: గవర్నర్‌గారి ప్రసంగానికి సంబంధించి కొన్ని విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ముందుగా జలయజ్ఞానికి సంబంధించి మాట్లాడతాను. జలయజ్ఞం చిన్న విషయం కాదు. చాలామంది దీనిని ప్రశంసిస్తూ ఉన్నారు. అనేకమంది మిత్రులు, ఇతర పార్టీలవారు ప్రశంసిస్తున్నారు. కొన్నింటికి ముందే ఫౌండేషన్ వేశారు, ముందే డబ్బులు ఇచ్చారు, ముందే కాంట్రాక్టులు పిలిచారని చెప్పటం జరిగింది. ఈ విషయంలో రికార్డులలోకి వెళ్లవలసిన అవసరం ఉందని నేను మనవిచేస్తున్నాను. కృష్ణా బ్యారేజ్‌వద్ద ప్రకాశంగారు వచ్చి ఫౌండేషన్ స్టోన్ వేసినప్పుడు అప్పటికి ఏ రకమైన రికార్డ్‌గాని, ఏ రకమైన టెక్నికల్ రిపోర్ట్‌గాని ఏమీలేకుండా, పి.డబ్ల్యు.డి. మినిస్టర్‌గారికి కూడా తెలియకుండా ఆయన సరాసరి అక్కడకు వచ్చి ఆ రోజు ఫౌండేషన్ స్టోన్ వేశారు. దానివల్ల సుమారు 10 లక్షల ఎకరాలు ఈరోజు సాగవుతున్నాయి. ప్రతిదీ వేరే దృష్టితో చూడలేము. నాగార్జునసాగర్ కట్టేప్పుడు కూడా అన్ని టెక్నికల్ రిపోర్ట్స్ లేవు. జవహర్ కెనాల్, లాల్‌బహదూర్‌శాస్త్రి కెనాల్స్ త్రవ్వేప్పుడు ఆ కెనాల్స్‌గురించిన రిపోర్ట్స్ లేవు. అయినప్పటికీ నెహ్రూగారు వచ్చి వాటికి ఫౌండేషన్ వేశారు. 30 సంవత్సరాలు అయినప్పటికీ ఇప్పటికీ అది పూర్తికాలేదు. డబ్బులు ఇవ్వమని ప్లానింగ్ కమిషన్‌వారివద్దకు వెళితే అది ఎప్పుడో పూర్తయినది, ఒక్క రూపాయి కూడా మేము ఇవ్వమని చెబుతున్నారు. నీరు లేకుండా భూమి ఉన్నప్పటికీ ఉపయోగం లేదు. ఈరోజు ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయంద్వారా ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి లక్షలాది ఎకరాల భూమిని సాగులోకి తీసుకురాగలిగితే తప్ప పేదరికాన్ని తొలగించే అవకాశం లేదు. క్రొత్తగా పంజాబ్‌లో ట్రాక్టర్స్ వచ్చినప్పుడు విమర్శలు వచ్చాయి. ఈ ట్రాక్టర్స్‌వల్ల కూలీలు అన్ఎంప్లాయీస్ అవుతారని ఆనాడు అన్నారు. ఈ ట్రాక్టర్స్ ఏరకంగానూ ఈ దేశానికి మంచిది కాదని చెప్పారు. కాని ట్రాక్టర్స్ వచ్చినందువల్ల బీహార్‌నుండి, ఉత్తరప్రదేశ్‌నుండి, అనేక ఇతర రాష్ట్రాలనుండి వలసలు వెళ్లే కార్యక్రమం ఆగిపోయింది. చివరకు ప్రొఫెసర్స్ అందరూ మేము తప్పు చెప్పామని ఒప్పుకున్న దృష్టాంతాలు ఉన్నాయి.

ఇప్పుడు తీసుకున్న జలయజ్ఞం కార్యక్రమంద్వారా భూములకు నీరు తీసుకురావటంలో చిన్న చిన్న ఇబ్బందులు రావచ్చు. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌నుండి ఈరోజు కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. పోలవరానికి ఈరోజు ఇతర రాష్ట్రాలనుండి కొన్ని అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. వాటన్నింటినీ అధిగమించాలి. అందుకోసం మొత్తం రాష్ట్రం ఒక మాట మీద ఉండాలి. అట్లాకాకుండా వాటిమీద విమర్శలు గుప్పిస్తూపోతే కోట్ల ఎకరాలు ఏవిధంగా సాగులోకి వస్తాయో ఒక్కసారి ఆలోచించాలి. ఒక హెక్టార్ భూమిని సాగుచేయటానికి ఇద్దరు వ్యక్తులు కావాలి. సుమారు 70 లక్షల ఎకరాలను తీసుకుంటే సుమారు కోటిమంది జనాభావరకు కావలసిన అవసరం ఉన్నది. పేదవాడికి ఒక ఎకరం భూమి ఉంటే, ఆ భూమికి నీటి సౌకర్యం ఉంటే వారి పిల్లలు చదువుకోవటానికి అవకాశం ఉన్నది. వారు ఇళ్లు కట్టుకోవటానికి, ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవటానికి అవకాశాలు ఉన్నాయి. గ్రామాల్లో ఉన్న పేదరికం హైదరాబాద్‌లో ఉండే ఒక సెక్రటరీగారు తన సీటులో కూర్చుని చేస్తే అయ్యే పని కాదు. గ్రామాలను మనం బ్రతికించుకోవాలంటే ఖచ్చితంగా భూమి బ్రతికేట్లు చేయాలి. భూమి బ్రతకటం అంటే భూమి ఒట్టి ఎడారిగా ఉండకుండా ఉండాలని. రాజీవ్‌గాంధీగారి హయాంలో వేస్ట్ ల్యాండ్ డెవలప్‌మెంట్ బోర్డ్ అని పెట్టారు. శాస్త్రవేత్తలు అందరూ కలసి వాటిని వేస్ట్‌ల్యాండ్ అనటం భావ్యం కాదని చెప్పి ఆ పదం స్థానంలో అన్‌యూజ్డ్ ల్యాండ్స్ అని పెట్టటం జరిగింది. భూమి ఉపయోగించలేని పరిస్థితిలో ఉన్నది కాబట్టి ఆ మాట

అన్నారు. గట్లు, పోరంబోకు ల్యాండ్స్ ఉన్నప్పటికీ ప్రతి గట్టు ఈరోజు ఉపయోగంలోకి తీసుకురావలసిన అవసరం ఉన్నది.

మిర్యాలగూడ, కోదాడల వైపునుండి నేను పూర్వం వచ్చేప్పుడు ఒక హోటల్ కూడా అక్కడ ఆరోజు ఉండేది కాదు. టీ కూడా దొరికేది కాదు. ఈరోజు నాగార్జునసాగర్‌నుండి నీరు వచ్చిన తరువాత మొత్తం ఆ రోడ్డు స్వరూపమే మారిపోయింది. బజార్లలో కారు వెళ్లటానికి కూడా వీలులేకుండా ఉన్నది. ఇదంతా భూమి వలన వచ్చిన మార్పు తప్ప ఫ్యాక్టరీలవల్ల వచ్చిన మార్పు కాదు. అలాగే పి. రామచంద్రారెడ్డిగారు, నేను కలిసి మెదక్ వెళ్లినప్పుడు రెండు వర్గాలవారు కనపడ్డారు. అందులో ఒక వర్గంవారు స్కూటర్‌మీద వెళ్లేవారుకాగా రెండవ వర్గంవారు కటిక పేదరికంలో కొట్టుమిట్టాడుతున్నవారు. రామచంద్రారెడ్డిగారిని అడిగాను, ఏమిటండీ ఇట్లా ఉందని అడిగాను. ఇందిరాగాంధీగారు వచ్చిన తరువాత చాలా ఫ్యాక్టరీలు వచ్చాయని, చాలామంది యువకులు స్కూటర్లు కొనుక్కున్నారని చెప్పారు. ఫ్యాక్టరీలు వచ్చినప్పటికీ మెదక్‌లో పెద్ద మార్పులేదు. మెదక్‌లో స్కూటర్లు నడిపే యువకులు వచ్చారే తప్ప పేదవర్గం మాత్రం మారలేదు. కనుక నేను మనవిచేసేదేమంటే భూమి ఎప్పుడైతే పండుతుందో, రెండు ఎకరాలు లేక మూడు ఎకరాలు ఉన్నవాడు కూడా మన సపోర్ట్ లేకుండా బయటకువచ్చి తన ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచుకోవటానికి అవకాశం ఉంటుంది. జలయజ్ఞాన్ని ఎవరూ తప్పుపట్టటం న్యాయం కాదు. మనందరం భూమి పుత్రులమే. చదువుకుని ఇక్కడకు వచ్చిన తరువాత పెద్దవారం అయితే కావచ్చు. చాలామటుకు అందరం గ్రామాలనుండి వచ్చిన వారమే. భూమి బేస్ లేకుండా రాలేదు, నేనైతే రాలేదు. కనుక జలయజ్ఞాన్ని మనం తీసుకోవలసిన అవసరం ఉన్నది. దీనికి ఒక ఎగ్జాంపుల్‌ను నేను మనవిచేయదలచాను. బాబ్లీ ప్రాజెక్ట్‌కు సంబంధించి చాలా విషయాలు వస్తున్నాయి. మనం అక్కడకు వెళ్లి చూసి రావచ్చు, ఫోటోలు కూడా తీసుకుని రావచ్చు, తప్పులేదు. అక్కడకు వెళ్లి ఆ ప్రాజెక్ట్‌ను మీరు ఆపటం అనేది సాధ్యం కాదు. ఈ విషయాన్ని నేనుగా ఫీల్ అవుతున్నాను. రోశయ్యగారు అక్కడకు ఒక వందమంది గన్‌మెన్లను తీసుకెళ్లినంత మాత్రన వచ్చే ప్రయోజనం ఏమీలేదు. ఇంటర్‌స్టేట్ వాటర్ ప్రాబ్లమ్స్ ప్రతి రాష్ట్రానికి ఉన్నాయి. మనకు మాత్రమే రాలేదు. గోదావరి, కృష్ణా, కావేరి, గంగ, జీలంవంటి అనేక నదుల విషయంలో ఇటువంటి సమస్యలు వచ్చాయి. ఆ తగాదాను పరిష్కారం చేసుకోవటానికే ముఖ్యమంత్రిగారు ఢిల్లీకి వెళ్లినప్పుడు మాట్లాడటం జరిగింది. ఆల్‌పార్టీ డెలిగేషన్ వెళ్లటం జరిగింది. ఈ విషయంలో మన రాష్ట్రం మొత్తం ఒకే మాట మీద ఉండాలి. ఉద్యమాలు అవసరం లేదు. వేరే పార్టీలు కూడా దానికి కావలసిన పబ్లిక్ ఒపీనియన్‌ను బిల్డప్ చేసుకోవచ్చు, అదేమి తప్పు కాదు. మీ లెవెల్లో చేసే ప్రయత్నం మీరు చేయండి. పువ్వాడ నాగేశ్వరరావుగారు ఉన్నారు. బర్ధన్‌గారిద్వారా వారు చేసే ప్రయత్నాలు వారు చేయవచ్చు. అదేవిధంగా సి.పి.ఐ (ఎమ్) నాయకులు ఢిల్లీ స్థాయిలో వారు చేసే ప్రయత్నాలు వారు చేయవచ్చు. ఎవరి ప్రయత్నాన్ని వారు డిప్లొమేటిక్‌గా, రాజకీయంగా మనం చేసుకోవలసిన అవసరం ఉన్నది. ఆవిధంగా కాకుండా ఇక్కడనుండి అక్కడకు వెళ్లి ఏదో చేస్తామంటే అది సరైన పద్దతి కాదు. అనేక సమస్యలు ఉన్నాయి. ఈ సమస్యలను ఖచ్చితంగా పరిష్కరించుకోవాలి. మన రాష్ట్రానికి అనుకూలంగా జరిగితీరాలి. ఇంటర్ స్టేట్ ప్రాబ్లమ్స్ ఉన్నప్పుడు వాటిని పరిష్కరించుకోవటానికి అనేక పద్ధతులు ఉన్నాయి. ఒరిస్సా, చత్తీస్‌ఘడ్‌లతో మనకు తగాదాలు ఉన్నాయి. ఢిల్లీ స్థాయిలో ఇవన్నీ పరిష్కారం కావలని మనవిచేస్తున్నాను.

ఉ.10.10

చైర్మన్ గారూ నేను ఫస్ట్ టైం మాట్లాడుతున్నాను. త్వరగా పూర్తి చేయమని నన్ను ఇబ్బంది పెట్టకండి.

MR. CHAIRMAN: There are number of speakers, please conclude within two minutes.

పాలడుగు వెంక ట్రావుః నేను ఒక విషయాన్ని మనవి చేస్తున్నాను. రిసోర్సెస్ విషయంలో రోశయ్యగారికి నాకు చిన్న తగాదా వుంది. మన రాష్ట్ర బడ్జెట్ 10 వేల కోట్లో 20 వేల కోట్లో వుంది నేను కాదనను. కాని ఈ రాష్ట్రం యొక్క శక్తికి మించి ఏమీ అడగడం లేదు. ట్యాక్సెస్ ఈ రోజు ఏమీ కొత్తగా వేయడం లేదు. ఇంకా పదివేల కోట్లు రాబట్టుకునే శక్తి ఈ రాష్ట్రానికి వుంది. ధనికవాదం పెరిగిపోయింది. ధనవంతులు పెరిగిపోయారు. వీరందరి దగ్గర నుంచి మన రాష్ట్రానికి రావలసిన వాటా ఇంకా వుందని అనటంలో నాకు ఏ రకమైన అనుమానం లేదు. పూర్వం బ్రహ్మానంద రెడ్డి గారి బడ్జెట్ వస్తుందంటే దేనిమీద ట్యాక్సులు వేస్తారు, దేనిమీద వేయరనే దాని మీద ఎడిటోరియల్స్ రాసేవారు . కాని ఇప్పుడు మనం ఫ్రీగా వదిలేశాం . మనం ఇప్పుడు వరల్డ్ బ్యాంకు నుంచి అప్పులు తీసుకొస్తున్నాం . నేను మీకు ఒక విషయం మనవి చేయదలుచుకున్నాను. ఈ వరల్డ్ బ్యాంకు అప్పుల విషయంలో ముఖ్యంగా సిపిఎం వారు మన మీద నిందలు వేస్తున్నారు. నేను రోశయ్యగారిని అడిగాను, మనం ఈ వరల్డ్ బ్యాంకు అప్పుల విషయంలో కొత్తగా కండీషన్స్‌కు ఒప్పుకుంటున్నామా? ఇంతకుముందు లేని కండీషన్స్ కంటె కూడా వేరే కండీషన్స్ ఉంటున్నాయా? మనం వరల్డ్ బ్యాంకుకు సరెండర్ అయ్యామా? రాష్ట్ర ప్రభుత్వ సార్వభౌమాధికారం తాకట్టు పెట్టబడిందా? రాష్ట్ర ప్రభుత్వం యొక్క వనరులు దెబ్బతింటున్నాయా? అని అడిగాను. కాని ఆయన ఏ కొత్త కండీషన్స్‌కు మనం సంతకం చేయలేదని చెప్పడం జరిగింది. ఇక్కడ సిపిఎం నాయకులు కూడా వున్నారు, వారిని అడుగుతున్నాను, బెంగాలులో మీ ప్రభుత్వం వరల్డ్ బ్యాంకు నుంచి అప్పులు తీసుకుంటున్నది. ఈ అప్పులకు సంబంధించి అక్కడి నుంచి కండీషన్స్‌కు సంబంధించిన డాక్యుమెంట్లు పట్టుకరండి, ఆ కండిషన్స్‌ను మించి కొత్తగా ఈ ప్రభుత్వం ఏ కండిషన్స్‌కు ఒప్పుకున్నదో తెలుస్తుంది.

శ్రీ సిహెచ్. సీతారాములు ః గవర్నమెంటు మీదే కదా, మీరే తీసుకరావచ్చు కదా .

శ్రీ పాలడుగు వెంకట్రావ్ ః వరల్డ్ బ్యాంకు అప్పులకు సంబంధించిన డాక్యుమెంట్లను మేము ఒక గంటలో తీసుకరావడానికి సిద్ధంగా వున్నాం . మీరు సిద్ధంగా వున్నారా? చెప్పండి. నేను మిమ్ములను తప్పు పట్టడం లేదు. మీ ప్రభుత్వం అధికారంలో వున్న రాష్ట్రాలలో ఏవిధమైన కండీషన్స్‌కు ఒప్పుకుంటున్నారో ఇక్కడ కూడా అవే కండీషన్స్‌కు ఒప్పుకుంటున్నారు. ఆ కండిషన్స్ వల్ల ఈ రాష్ట్రాన్ని తాకట్టు పెడితే, రిసోర్సెస్ నాశనం చేస్తే వాటిని మేము రెక్టిఫై చేసుకోవడానికి సిద్ధంగా వున్నాం . కాని మీ నాయకులు గంటకోసారి వరల్డ్ బ్యాంకు అప్పు గురించి మాట్లాడుతూ రకరకాల మాటలు మాట్లాడడం మంచిది కాదు. వరల్డ్ బ్యాంకు నుంచి అప్పులు తీసుకరావలసిన అవసరాన్ని చూడాలి గానీ అప్పుల కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టడమనే పరిస్థితి లేదు. అందుకని మీరు ఖచ్చితంగా ఆ డాక్యుమెంట్లు తీసుకుని రండి. ఒట్టిగా నిందలు వేసే కార్యక్రమం ఏ రకంగానూ ఎవ్వరికీ పనికి రాదు. ఉన్న కాన్ఫిడెన్స్‌ను చంపడానికి అది పనికి వస్తుంది. నేను ముఖ్యంగా ఇతర రాజకీయ పక్షాలను అనాలని మాత్రం కాదు, మన ఇద్దరితోబాటు అందరూ కలిస్తేనే రాష్ట్రం . రాష్ట్రానికి కావలసిన హంగులు సమకూర్చుకోవలసిన అవసరం మన ఇద్దరికే కాదు, మనందరికీ వుంది. మనం వేరుగా పార్టీల కోసం మాట్లాడడం రాష్ట్రానికి గౌరవం కాదని మనవి చేస్తున్నాను. కేరళ ఉంది, బెంగాలు వుంది, వాటి కండీషన్స్ విషయంలో మనం ట్యాలీ చేసుకుందాం . మనం మధ్యవర్తులుగానే ఉందాం . నేను రోశయ్యగారి పర్మిషన్ తీసుకోకుండానే చెబుతున్నాను. మీరు డాక్యుమెంట్స్‌కి రెడీ అవండి, నేను గంటలో డాక్యుమెంట్స్

తీసుకొస్తాను. ఒక దగ్గర పెద్దలను కూర్చోబెట్టి ఆ డాక్యుమెంట్లను ట్యాలీ చేసుకుందాం . అంతేగానీ ప్రతి నిత్యమూ .............

శ్రీ సిహెచ్. సీతారాములు : మేము రెడీ సార్ .

శ్రీ పాలడుగు వెంకట్రావ్ : మీరు రెడీ అంటే కాదండీ, మీ పార్టీ పెద్దలను రెడీ అనమనండి. వీలు దొరికినప్పుడెల్లా మాట్లాడడం మంచిది కాదు. నేను మిమ్ములను అనడం లేదు. మీ పెద్దలను అనమనండి, వాళ్లను రమ్మనమండి.

శ్రీ సిహెచ్. సీతారాములు : కండీషన్స్ విషయంలో రమ్మనండి, దాని మీద చర్చ పెట్టమనండి .........

మిస్టర్ ఛైర్మన్ : సీతారాములుగారూ, don't interrupt him. మీరు ఇంతకు ముందే మాట్లాడారు. Venkat Rao Garu, please try to conclude your debate. There are number of speakers.

శ్రీ పాలడుగు వెంకట్రావ్ : నేను కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా రెండు, మూడు సార్లు చెప్పాను. నేను మిమ్ములను తప్పు పట్టడం లేదు. మీ పార్టీ వారిని ఈ విషయంలో చర్చకు రమ్మని చెప్పాను. వరల్డ్ బ్యాంకు మనల్ని మోసం చేసిందా అన్నది తెలుసుకోవలసిన అవసరం నాకుంది, మీకూ వుంది, పువ్వాడ నాగేశ్వరరావుకూ వుంది, అలాగే తెలుగుదేశం పార్టీ మిత్రులకూ వుంది. రాజస్థాన్ స్టేట్ వాళ్లు కూడా అప్పులు తీసుకున్నారు. కానీ మీరు ఎప్పటికపుడు మీటింగులు పెట్టి దుమ్మెత్తిపోసే కార్యక్రమం మంచిది కాదు. ఈవిధంగా విమర్శించడం మానేయాలని మనవి చేస్తున్నాను. ఎందుకంటే, అవతల అందరూ చూస్తున్నారు . వరల్డ్ బ్యాంకు అప్పు ఇచ్చిందంటే దాని వెనక శక్తులు చాలా వుంటాయి. మనం ఏమనుకుంటున్నామో, ఈ రాష్ట్ర ప్రజలు ఏమనుకుంటున్నారో, ఎవరేమి అనుకుంటున్నారో, ఈ రాష్ట్ర నాయకత్వం ఏమనుకుంటుందో అనే విషయాలపై వారికి ప్రతి నిత్యం రిపోర్టులు వెళ్లే అవకాశం వుంది. అధ్యక్షా, మన రాష్ట్రంలో వున్న అధికార వర్గం గురించి ముఖ్యమంత్రిగారు ఇక్కడే వున్నారు, వారికి ఒక విషయం మనవి చేసుకోవలసిన అవసరం వుంది. 73, 74 అమెండ్‌మెంట్స్ వల్ల ఈ రాష్ట్రంలోని మహిళలు ముఖ్యంగా కటిక పేద మహిళలు , కనీసం సంతకం పెట్టడం కూడా రాని వారు పంచాయతీలకు, మండల పరిషత్‌లకు, సెగ్మెంట్స్‌కు వచ్చారు. మేము ఇంతకు ముందు అబ్జర్వ్ చేశాం . ఈ అ ధికార వర్గం వారిని పట్టించుకునేది కాదు. వార్నింగ్ ఇచ్చిన తర్వాత వారందరినీ అధికార వర్గం గౌరవించడం మొదలు పెట్టారు. దళిత, బిసి, గిరిజన, తదితర క్రింద స్థాయి వర్గాల నుంచి వచ్చిన పేదవారు కుర్చీలో కూర్చుంటే, వారిని రాజకీయంగా చైతన్య పరచి వారు చేయవలసిన పనికి సంబంధించిన జ్ఞానాన్ని వారికి అధికార వర్గం కల్పించవలసిన అవసరం వుంది. ఈ మధ్య పేపర్లలో ఎక్కడో చూశాను, ఎవరో ఆత్మహత్య చేసుకున్నారని . దాని వల్ల నాకు ఇది మాట్లాడవలసిన అవసరం వచ్చింది. దీనికి సంబంధించి ఖచ్చితమైన డైరెక్షన్స్ జీఏడీ దగ్గర నుంచి వెళ్లాలి. చదువుకోని వారు ఎంపిపి, జడ్‌పిపి గానీ, ఇంకొక కుర్చీలో కూర్చున్నపుడు అధికార వర్గం వెళ్లి వారిని గౌరవించి ఏమి చేయాలనే విషయాల గురించి ప్రతి రోజూ వారికి చెప్పి వారిని తీర్చి దిద్దవలసిన అవసరం వుంది. ఇంకా కనీసం రెండు ఎలక్షన్స్ జరిగేవరకైనా ఈ దళితుల, గిరిజనుల, బిసి ల నుంచి క్రీమ్ రావడానికి అవకాశం లేదు. ఒకేసారి పదేళ్లలో వస్తుందని నేను ఆశించడం లేదు. ఇక్కడ వారు కొంతమేరకు న్యాయం చేయడానికి అధికార వర్గం చేత గౌరవింపబడడానికి ఆయా వర్గాలకు సంబంధించిన ప్రజలు తమ వర్గానికి చెందిన వ్యక్తి అధికార కుర్చీలో కూర్చున్నందు వల్ల

అధికార వర్గం చేత గౌరవించబడుతున్నారు కాబట్టి మొత్తం ఆ వర్గం కూడా గౌరవింపబడుతున్నామనే ఫీలింగ్ వారికి వచ్చే ఆస్కారం వారికి వుంటుంది కాబట్టి ఇక్కడి నుంచి డైరెక్షన్స్ ఇవ్వమని కోరుతున్నాను.ముఖ్యమంత్రిగారు ఎందుకో స్లాక్‌గా వున్నారు. ఇంతకు ముందున్న ముఖ్యమంత్రిగారు షుగర్ ఫ్యాక్టరీస్ అమ్మేశారు, స్పిన్నింగ్ మిల్స్ అమ్మేశారు, భూములు అమ్మేశారు, చివరికి ఎక్కడో వున్నటువంటి గోదావరి ఫెర్టిలైజర్స్ ఫ్యాక్టరీ లో రూ. 124 కోట్ల షేర్స్ అమ్మేశారు. అలాగే రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ మూత పడింది . ఈ డబ్బు ఏమి చేశారో నాకు అర్థం కావడం లేదు. ఈ డబ్బులను ప్రజల కోసం ఉపయోగించారా, రైతుల కోసం ఉపయోగించారా లేక రాష్ట్రం యొక్క రిసోర్సెస్ మోబిలైజ్ చేశారా? దేనికమ్మారు మీరు?

శ్రీ కె . రోశయ్య : బాకీలకు సర్దుబాటు చేశారు ఆయన .

శ్రీ పాలడుగు వెంకట్రావ్ : రోశయ్యగారు అంటున్నారు బాకీలకు సర్దారట . పోనీ నన్ను అమ్మితే ఎవరైనా కొంటారేమో అమ్మమనండి నన్ను . ఇది సరైన పద్ధతి కాదు కదా ! ఈ భూములు అమ్మి, షుగర్ ఫ్యాక్టరీలు అమ్మి ఈ రాష్ట్రాన్ని కూడా అమ్మితే ఎలా? నేను ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను .......

డా. కె. నాగేశ్వర్ :(మహబూబ్‌నగర్,ఆర్.ఆర్. అండ్ హైదరాబాద్) అధ్యక్షా, ఏ ప్రభుత్వ రంగ సంస్థను కూడా అమ్మము అని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇవ్వాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ పాలడుగు వెంకట్రావ్ : ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏ ఒక్క దాన్ని కూడా అమ్మలేదు. షుగర్ ఫ్యాక్టరీని రివైవ్ చేసిన ముఖ్యమంత్రిగారు ఇక్కడే వున్నారు. అందువల్ల నేను ముఖ్యమంత్రిగారిని కోరేది గత ప్రభుత్వంలో చేసిన సేల్స్ ఏవైతే ఉన్నాయో వాటి మీద జుడీషియల్ ఎంక్వైరీ వేయాలని అడుగుతున్నాను. దీని మీద తప్పించుకోవడానికి వీలు లేదని మనవి చేస్తున్నాను. నిజాం షుగర్ ఫ్యాక్టరీ, హనుమాన్ షుగర్ ఫ్యాక్టరీ స్థలాలు వంద ఎకరాలుంటే రూ. 11 కోట్లకే అమ్మేశారు. అప్పుడు నేను గొడవ చేస్తే రూ. 11 కోట్లలో రూ. 3.5 కోట్లు రైతులకు కట్టారు. ఇది చివరికి ఎంతకు చేరుకున్నదంటే రూ. 7 కోట్లు అయింది, రూ. 7 కోట్లకు అమ్మేశారు. నేను ఇప్పుడు రూ. 50 కోట్లు ఇవ్వడానికి సిద్ధంగా వున్నాను. ఆ ఫ్యాక్టరీని కొన్నవారిని రూ. 50 కోట్లకు నాకు ఇవ్వమని అడుగుతున్నాను. అక్కడ ఎకరం స్థలం రూ. 50 లక్షల నుంచి రూ. 1.0 కోటి రూపాయల వరకు వున్నాయి. కాబట్టి నేను మనవి చేసేది ఈ జరిగిన సేల్స్ నిధులను వారు రిసోర్సెస్ క్రింద వాడుకున్నారా? అప్పులు తీర్చడానికి వాడుకున్నారా లేకపోతే గోల్డ్ నెక్లెస్ వేసుకోవడానికి వాడుకున్నారా? నాకు అర్థం కావడం లేదు. ఖచ్చితంగా ఈ విషయాలు రాష్ట్రానికి తెలియవలసిన అవసరం వుంది. అందుకే దీనిపై జుడీషియల్ ఎంక్వైరీ వేయవలసిన అవసరం వుంది. మనం ఒక పని చేసి ఇంకేముంది ప్రమాదం వచ్చిందని చెప్పడం కాదు. చంద్రబాబు నాయుడుగారు చేసిన అమ్మకాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేసిన తర్వాత ఈ రాష్ట్రానికి నిజాలు తెలుసుకోవడానికి అవకాశం వుందని నేను ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. నక్సలైట్ల విషయంలో ముఖ్యమంత్రిగారు చర్చలు సాగిస్తే కొన్ని కారణాల వల్ల కుదరలేదు. ఈ విషయం గురించి ముఖ్యమంత్రిగారిని అడిగాను. చంపడం తప్ప వారు ఏకార్యక్రమమైనా చేయడానికి సిద్ధంగా వున్నామని వారికి తెలియజేసినట్లు ముఖ్యమంత్రిగారు చెప్పారు. కాబట్టి వాళ్లు ఇప్పటికైనా వెనుదిరిగి చూసుకుని, చర్చలకు పునాదులు వేసుకుని వెనక్కి వస్తే ఈ రాష్ట్రం బాగుపడే అవకాశం ఉంటుంది. తుపాకుల ద్వారా సాదిద్దామంటే ప్రజాస్వామ్యవాదులుగా ఎవ్వరూ ఒప్పుకోలేరు. కాబట్టి నేను మీద్వారా

నక్సలైట్లకు మనవి చేసేది ఏమంటే మీరు తిరిగి ఆలోచించుకోండి, మీరు తప్పున పడ్డారా, లేక అది తప్పులేదా మీకు – ఈ విషయాలు పునరాలోచించుకుని తిరిగి వెనక్కి రావలసిన అవసరం వుంది. (కం)
ఉ.10.20

రెండోది – భూముల విషయాలు మనవి చేస్తున్నాను. ఫారెస్ట్ ల్యాండ్స్ వున్నాయి, అలాగే ల్యాండ్ సీలింగ్ భూములున్నాయి . ల్యాండ్ సీలింగ్ కు సంబంధించి 30 సంవత్సరాలైన తర్వాత కూడా కోర్టులో ఏ రకమైన అవసరం లేకపోయినా కూడా స్టే ఇచ్చి వారిని బతికిస్తున్నారు. ఈ విషయాలను రెవ్యూ చేయవలసిన అవసరం వుందని రెవెన్యూ మంత్రిగారికి మనవి చేస్తున్నాను. అలాగే ఫారెస్ట్ ల్యాండ్స్ విషయంలో కూడా ఒక స్టాండ్ తీసుకోవలసిన అవసరం వుందని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. సుబ్బారెడ్డి : (కడప, అనంతపురం అండ్ కర్నూల్) అధ్యక్షా, మొట్టమొదటగా ఈ శాసనపరిషత్‌లో నాకు మాట్లాడే అవకాశం కల్పించినటువంటి మీకు, రాష్ట్ర ప్రభుత్వానికి, అలాగే గౌరవ ముఖ్యమంత్రి డా.వై.యస్. రాజశేఖర్‌రెడ్డిగారికి నా ధన్యవాదాలు . మీరు శాసనపరిషత్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా మీకు అభినందనలు తెలిపే అవకాశం కూడా మాకు ఇవ్వలేదు. మీరు ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు నా ప్రత్యేకమైన అభినందనలు, నమస్కారాలు .

అధ్యక్షా, ఈరోజు ఫెడరల్ వ్యవస్థలో శాసనపరిషత్ శాసన నిర్మాణ ప్రక్రియలో ముఖ్యమైన పాత్ర వహిస్తుందని గవర్నర్‌గారు తన ప్రసంగంలో పేర్కొనడం ముదావహమని నేను భావిస్తున్నాను. ఈ సభ సమర్థవంతంగా పని చేయడం వల్ల శాసన నిర్మాణ ప్రక్రియ బలీయమవుతుందన్నది నా విశ్వాసం . నేను స్పీచ్ ఇస్తే ఎక్కువ టైము పడుతుందనే ఉద్దేశ్యంతో వాక్యాలుగా చెప్పదలుచుకున్నాను. ఇది పెద్దల సభగా పేర్కొనబడుతుందని నా అభిప్రాయం . ఇందులోని పెద్దలందరూ కూడా సభ యొక్క స్థాయి, గౌరవాన్ని కాపాడుతారని, ఒకరి మీద ఒకరు నిందలు వేసుకోవడం కాకుండా ఈ శాసనపరిషత్ ప్రక్రియను బలోపేతం చేయాలని నేను అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను.

మనది వ్యవసాయిక రాష్ట్రంగా గుర్తింపబడింది. వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని గవర్నర్‌గారి ప్రసంగంలో చెప్పడం జరిగింది, చాలా సంతోషం . కానీ రైతులు, వ్యవసాయదారులకు గిట్టుబాటు ధరలు అందక, ఈరోజు మార్కెట్ శక్తుల యొక్క చేతుల్లో గిలగిల లాడుతున్నారు. ఆ మార్కెట్ శక్తులపై ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటో దయచేసి ఈ శాసనపరిషత్‌కు తెలియజేయాలని మనవి చేస్తున్నాను.

బాబ్లీ ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం ఇంకా కొంత శ్రద్ధ తీసుకోవలసిన అవసరం వుంది. ఆ ప్రాజెక్టును ఆపడానికి చేసే ప్రయత్నాన్ని తీవ్రతరం చేయాలని నేను రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ రాష్ట్ర విద్యావ్యవస్థలో సంక్షోభం ఏర్పడిందని నిన్న కొంతమంది గౌరవ సభ్యులు ఈ సభలో మీముందుకు తీసుకరావడం జరిగింది. గౌరవ విద్యాశాఖ మంత్రిగారు ఇక్కడే ఉన్నారు, మరి ఆ సంక్షోభం ఏమిటో తె లియజేయాలి. ఈనాడున్నటువంటి పరిస్థితుల్లో గత ప్రభుత్వం చేసిందా, ఈ ప్రభుత్వం చేసిందా అని ఇక్కడ చెప్పడం లేదు గానీ విద్యా వాలంటీర్ల విధానం వల్ల ఈనాడు ఈ రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు అడుగంటిపోయాయన్నది నా అభిప్రాయం . అలాగే అప్రెంటిస్‌షిప్ అన్నది దేశంలో ఎక్కడా లేదు.

ఫ్యాక్టరీస్‌లో మాత్రమే ట్రెయినింగ్ లేని వారికి ట్రెయినింగ్ ఇచ్చే పద్ధతి వుంటుంది, అది అప్రెంటిస్‌షిప్ అంటే. ఈనాడు అప్రెంటిస్‌షిప్ అని చెప్పి టీచర్స్ విషయంలో క్వాలిఫై అయిన వారిని, ఎంఏ.,ఎంఇడి చేసిన వారికి రెండు సంవత్సరాలు సర్వీసులో తక్కువ వేతనాలు ఇవ్వడం జరుగుతోంది, మేధావులను గౌరవించే పద్ధతి ఇదేనా అని సభాముఖంగా ప్రశ్నిస్తున్నాను. విద్యామంత్రిగారు మాలో ఎవ్వరితోనూ చర్చించలేదు. మేధావులతోనూ చర్చించలేదు. పత్రికా ప్రకటనల ద్వారా మేము వినడం జరిగింది . అదేమంటే ఒకటో తరగతి నుంచి ఇంగ్లీష్ మీడియం ను ప్రవేశపెట్టబోతున్నట్లు తెలిసింది. దీనికి మేము సుముఖంగా లేము . మాతృ భాషలోనే ప్రాథమిక విద్యాబోధన ఉండాలన్నది మేము ఇక్కడ స్పష్టంగా చెప్పదలుచుకున్నాం .

ఇకపోతే, మధ్యాహ్న భోజన పథకానికి వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాం . ఇంకా ఇప్పటికీ ఏ పాఠశాలలోనూ సరైన వసతులు కల్పించని పరిస్థితి వుంది. ప్రక్కన వున్న తమిళనాడు రాష్ట్రంలో ఈ పథకాన్ని పకడ్బందీగా అమలుచేస్తుంటే మన రాష్ట్రంలో ఈనాటికీ కూడా అక్కడక్కడ పొరపాట్లు దొర్లుతున్నాయి, ఈ అసంబద్ధాలను తొలగించడానికి ప్రయత్నం చేయవలసిన అవసరం వుంది. ఒక చిన్న ఉదాహరణ – ఒక రెసిడెన్షియల్ పాఠశాలలో వంట చేసే వారు చెట్టు కింద వంట చేయడం వల్ల, ఆహార పదార్థాలలో బల్లి పడిన పరిస్థితుల్లో ఆ ప్రిన్సిపాల్‌ను, ఆ టీచర్స్‌ను సస్పెండ్ చేయడం జరిగింది. వారి మీద క్రిమినల్ కేసులు కూడా నమోదు చేయడం జరిగింది. ఇది ఎంతవరకు సమంజసమో దయచేసి ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి ః బల్లి పడిన ఆహార పదార్థాలను తింటే చనిపోతారా?

శ్రీ పి. సుబ్బారెడ్డి ః బల్లి పడిన ఆహార పదార్థాలను తిన్న పిల్లలకు మోషన్స్ అయ్యాయి. బల్లి పడిన పదార్థాలను తింటే ఏమవుతుందనే విషయం ఒక డాక్టర్‌గా మీకు అన్నీ తెలుసు సార్. ఆ విషయానికి సంబంధించి ఉపాధ్యాయులను, ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేసిన నేపథ్యాన్ని మాత్రమే నేను ఇక్కడ మనవి చేస్తున్నాను. తప్పు చేసిన వారిని శిక్షించడంలో తప్పు లేదు, తప్పు చేయని వారికి శిక్ష వేయడమన్నది కొంచెం బాధాకరమైన విషయం .

Right to Education Bill ను కేంద్ర ప్రభుత్వం నిజానికి పార్లమెంటులో ప్రవేశపెట్టకుండానే రాష్ట్ర ప్రభుత్వాలకు మోడల్ ఎడ్యుకేషన్ బిల్లుగా పంపింది. మేము అసోసియేషన్స్ తరపున గతంలో అనేక సందర్భాలలో సిఫారసులు చేస్తూ, అందులో వున్న లోపాలను సరిదిద్దమని గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి, గౌరవ విద్యాశాఖా మంత్రిగారి దృష్టికి తీసుకరావడం జరిగింది. అందులో వున్న లోపాలను సరిదిద్దుకుంటూ సదరు బిల్లును అతి త్వరలో ప్రవేశపెట్టాలని కోరుతున్నాను. మేము ఇచ్చే సూచనలు, సలహాలు అందులో చొప్పించి ఆ విద్యా బిల్లును ప్రవేశపెట్టాలని కోరుతున్నాను. ప్రైవేటు స్కూల్స్ అక్రమాలను అరికట్టవలసిన అవసరం ఎంతైనా వుంది. కామన్ స్కూల్ సిస్టంను అమలు చేసినపుడు మాత్రమే అది సాధ్యమవుతుందన్నది మా స్పష్టమైన అభిప్రాయం . కాన్‌సెప్ట్ స్కూల్స్ అంటున్నారు, మరి ఆ కాన్‌సెప్ట్ ఎవరి కోసమో దయచేసి ఈ శాసనపరిషత్‌కు తెలియజేయాలని కోరుతున్నాను. చదువు కొనగలిగిన వారికి మాత్రమే ప్రభుత్వం విద్యను అందిస్తుందా? చదువుకోలేని పేద, బడుగ వర్గాల వారికి ప్రభుత్వం విద్యను బలోపేతం చేసి అందిస్తుందా? చెప్పాలని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః సుబ్బారెడ్డిగారూ, దయచేసి ముగించండి, మిగతా సభ్యులు మాట్లాడవలసివుంది.

శ్రీ పి. సుబ్బారెడ్డి ః అధ్యక్షా, నాకు నాలుగు రోజుల నుంచీ అవకాశం ఇవ్వలేదు. ఒక ఐదు నిముషాలలో ముగిస్తాను. సర్వశిక్షా అభియాన్‌కు సంబంధించి ఎవరో సరసాదేవి అనే మహిళ లోపలకు చొరబడి, ఈరోజు చాలా దారుణంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్ఠ పాలు చేసిందని నా అభిప్రాయం . దయచేసి విద్యాశాఖా మంత్రిగారు చెప్పాలి, సర్వశిక్షా అభియాన్‌లో డిపెప్‌కు సంబంధించి ఎకౌంట్ బుక్ ఏమైనా వుందా? పది రూపాయల రాబడి వచ్చినా, పది రూపాయలు ఖర్చు పెట్టినా దానికి సంబంధించి జమా ఖర్చు బుక్ వుంటుందనే విషయాన్ని స్పష్టంగా తెలుసుకోవలసిన అవసరం వుంది. ఈరోజు డిపెప్‌లో గాని, సర్వశిక్షాఅభియాన్‌లో గానీ ఎకౌంట్స్ బుక్స్ మెయిన్‌టెయిన్ చేయడం లేదనే స్పష్టమైన సమాచారం మాకుంది. పూనం మాలకొండయ్యగారు డిపెప్ డైరెక్టర్‌గా వున్నపుడు ఈ సరసాదేవికి సంబంధించిన యాడ్స్ మీద బ్యాన్ పెట్టడం జరిగింది. వారికి ఎలాంటి యాడ్స్ ఇవ్వకూడదని చెప్పడం జరిగింది. ఆ బ్యాన్ లిఫ్ట్ చేయకుండానే దొంగ ఎకౌంట్స్ ద్వారా వారికి కోట్ల రూపాయలు ఎలా కైంకర్యం అయ్యాయో చెప్పాలి. దాని మీద పూర్తి స్థాయిలో సమగ్ర విచారణ జరపవలసిన అవసరం వుంది. దోషులెవరైనా వారిని శిక్షించవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

మనమందరమూ ఏదో మధ్య తరగతి వారికి, పేద వారికి చాలా సహాయం చేయాలనే నేపథ్యంలో వున్నాం . గౌరవ ముఖ్యమంత్రిగారికి ఒక విషయం మనవి చేయదలుచుకున్నాను. పెరుగుతున్న ధరలను అరికట్టవలసిన అవసరం ఎంతైనా వుంది. ఈరోజున్న పరిస్థితి చూస్తే, సామాజికంగా క్రింద స్థాయిలో వున్న వాళ్లు, తక్కువ వేతనాలు పొందే చిన్న చిన్న ఉద్యోగులుగానీ, గ్రామీణ ప్రాంతాలలో వుండే రైతులు గానీ నిత్యావసర వస్తువులను కొనలేని పరిస్థితుల్లో వున్నారు. కనీసం నాలుగేళ్లు లోపలికి పోవడానికి కూడా తగిన ఆదాయ వనరులు లేని వారు ఈ పెరిగిన ధరల మూలంగా అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. కావున ఈ విషయంపై తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, హైదరాబాదు గురించి ఒక మాట చెప్పవలసిన అవసరం వుంది. మీలాంటి వారికి గానీ, మీరు ముసలి వాళ్లనే ఉద్దేశ్యంతో అనడం లేదు, వయసు పైబడిన వారు గానీ చిన్న పిల్లలు గానీ ఈరోజు హైదరాబాదులో రోడ్లు దాటడానికి చాలా ఇబ్బంది పడుతున్న పరిస్థితి వుంది. ఫ్లై ఓవర్స్ కడుతున్నారు గానీ, అవి వాహనాలకు మాత్రమే ఉపయోగపడుతున్నాయి . చిన్నపిల్లలు, వృద్ధులు రోడ్లు దాటాలంటే చాలా ఇబ్బందికరమైన పరిస్థితి వుంది . మలేషియా, సిట్టర్లాండు వంటి దేశాలలో జీబ్రా గ్రాఫిక్స్ అన్నవి బొమ్మల రూపంలో రోడ్ల మీద వేసి చిన్నపిల్లలు, వృద్ధులు రోడ్లు దాటడానికి వీలు కల్పిస్తున్నారు. వాటి వల్ల 70 ఏళ్ల వృద్ధుడెవరైనా రోడ్డు దాటుతుంటే ఆటోమేటిక్‌గా అక్కడి వెహికిల్స్ అక్కడే, ఇక్కడి వెహికిల్స్ ఇక్కడే ఆగిపోతాయి. అటువంటి వ్యవస్థ అక్కడ వుంది. నానాటికి హైదరాబాదు నగరంలో జనాభా పెరుగుతోంది, భవిష్యత్తులో 1.76 కోట్లకు నగర జనాభా పెరుగుతుందని నిన్న ఒక గౌరవ సభ్యుడు చెప్పారు. కావున దాని గురించి ఆలోచించవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.
ఉ.10.30

మా ఇంటికి (రవీంద్రనగర్‌లో) తొమ్మిది రోజుల నుండి నీళ్లు రావడం లేదు. త్రాగునీటి సమస్యల గురించి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుందో చెప్పాలని శాసనమండలి సభ్యుడిగా కోరుతున్నాను. ఆరోగ్య శ్రీ

పథకం చాలా మంచి పథకం . దానిని మిగతా జిల్లాలకు కూడా అమలు చేయాలి. ఇళ్లు లేని వారికి రాజీవ్ గృహ కల్ప క్రింద ఇళ్లు ఇస్తామని అన్నారు. పెద్ద మధ్యతరగతి వారికి రేషన్ కార్డులు లేవని అప్లికేషన్ స్వీకరించడం లేదు. ట్రాన్స్‌ఫర్ మీద వెళ్లిన వారికి కార్డు లేని పరిస్థితి . కాబట్టి వారికి అవకాశం ఇవ్వాలి.

భారతీయ సాంప్రదాయం ప్రకారం స్త్రీలను గౌరవించవలసి ఉంది. కాని ఈనాడు టివిలలో, సినిమా లలో పురుషులకు పూర్తి డ్రెస్‌తో చూపిస్తూ, స్త్రీలకు పేలికల రూపంలో ఉన్న డ్రెస్‌లు వేయడం చాలా బాధాకరం . అటువంటి అశ్లీల చిత్రాల మీద ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. శాసన మండలి సభ్యులుగా చిత్రం చూసిన ప్పుడు, వాల్ పోస్టర్లలో భారతీయ స్త్రీని చూస్తుంటే చాలా బాధగా ఉంది.

ముఖ్యమంత్రిగారు మమ్ములను, విద్యాశాఖా మంత్రిగారిని పిలిపించి స్పాట్ గురించి మాట్లాడడానికి పిలిచారు. కాని ఈ రోజు కూడా స్పాట్ వాల్యుయేషన్‌లో అదే పరిస్థితి కొనసాగుతుంది. అరెస్టులు కొనసాగు తున్నాయి. ఇప్పటికైనా విద్యామంత్రిగారు తక్షణ చర్యలు తీసుకొని ఉద్యోగ సంఘాల నాయకులను పిలిపించి ఈ సమస్య పరిష్కారానికి పూనుకుంటారని కోరుకుంటున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి రెండు విష యాలు తీసుకువస్తాను. కడప జిల్లాలో 1998 డిఎస్‌సి విషయం, వృత్తి విద్యా బోధకులు దాదాపు రు.600 నుండి 20 ఏళ్ల తరువాత రు.3500 వేతనం పొందగలుగుతున్నారు. విద్యా వాలంటీర్సు వ్యవస్థ, అప్రెంటీస్ వ్యవస్థను, కాంట్రాక్టు వ్యవస్థను తప్పించి రెగ్యులర్ పోస్టులలో అర్హత ఉన్న వారిని నియమించాలని ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. చెంగల్ రాయుడుః ఈ సభకు సమర్థులైన మీరు అధ్యక్ష స్థానంలో ఉండడం మా అందరికీ గర్వకారణం . ఈ సభలో మొట్టమొదటిసారిగా మాడపాటి హనుమంతరావుగారు ఆ స్థానాన్ని అలంక రించారు. సమర్థులైన సభ్యుల మధ్యలో సామాన్యుడైన నాకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రిగారికి ధన్యవా దాలు తెలియచేస్తున్నాను. గవర్నర్‌గారి ప్రసంగం గురించి రెండు విషయాలు చెబుతాను. జలయజ్ఞం మొన్న శ్రీకృష్ణదేవరాయల కాలంలో జరిగితే, నిన్న సర్‌ఆర్థర్ కాటన్ హయాంలో, నేడు వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి హయాంలో జరుగుతుంది. కరువును పారద్రోలాలంటే చెరువులు కావాలని శ్రీకృష్ణదేవరాయలు తీసు కున్న నిర్ణయం నేడు వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారి హయాంలో కూడా తీసుకున్నారు. కరువును పారద్రోలాలని , ప్రతి చినుకు నీళ్లు వినియోగించుకున్నప్పుడే ఈ దేశం రాష్ట్రం సస్యశ్యామలమవుతుందని వారు ధృఢ సంకల్పం తీసుకున్నారు. నాగార్జున సాగర్ ఫౌండేషన్‌స్టోన్ వేసిన రోజున నెహ్రూ గారు వీటిని మోడ్రన్ టెంపుల్స్ అని అభివర్ణించారు. అంతేగాక మొట్టమొదటి పంచవర్ష ప్రణాళికలో కూడా వ్యవసాయ రంగానికి ఎక్కువ నిధులు కేటాయించిన విషయం మీకు తెలిసినదే. తరువాత వచ్చిన ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రిగారు దేశాన్ని రక్షించడంలో జై జవాన్, జై కిసాన్ అనే నినాదంతో ముందుకు వచ్చారు. శ్రీమతి ఇందిరాగాంధీ 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాలు ప్రవేశపెట్టి గరీభి హటావోతో ముందుకు వచ్చారు. దానిని గరీభివోం హటావో అని వ్యంగ్యంగా మాట్లాడారు. రాజాభరణాలను రద్దు చేసినప్పుడు, బ్యాంకులు జాతీయం చేసినప్పుడు అదే విధంగా మాట్లాడారు.

రోశయ్యగారు ఇచ్చిన బడ్జెట్ ప్రసంగంలో ప్రతి ఒక మంచి పని అపహాస్యంతో , వ్యతిరేకతతో ఆమో దించబడుతుందని అదే జనబాహుళ్యానికి మంచిదని చెప్పారు. రాజీవ్‌గాంధీగారు భారతదేశానికి మాడ్రన్ టెక్నాలజీని తీసుకువచ్చినప్పుడు చాలామంది పెద్దలు ప్రతిపక్షంలో ఉన్నవారంతా భారతదేశంలో టీ నీళ్లకు గతి

లేనప్పుడు టివిలా, కాఫీకి గతి లేకపోతే కంప్యూటర్స్ అని అన్నారు. ఇప్పుడు ఎవరినైనా ఏమి చేస్తున్నావని అడిగితే ఒక గంట కంప్యూటర్ నేర్చుకోవడానికి వెళుతున్నానని అంటున్నారు. ఈ విధంగా అభివృద్ధి కార్యక్రమాలకు కాంగ్రెస్ నేతృత్వంలో చేపట్టబడ్డాయి. ఈ రాష్ట్రంలో జలయజ్ఞానికి ప్రాధాన్యత కల్పించడంలో అక్కడక్కడ చిన్న చిన్న అవకతవకలు జరిగినప్పటికీ ఆ ఫలాలు పంట పొలాల మీదుగా కదులుతూ రైతులకు ఉన్న కటిక దారిద్ర్యాన్ని తరిమివేస్తున్నారు. దానిని ఇప్పటికి కొందరు విమర్శలు చేస్తూనే ఉన్నారు. వారికి ఇంకో రెండు సంవత్సరాలలో నోర్లు మూతపడతాయి. ఇందిరమ్మ గ్రామాలలో వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు , నేత కార్మికులకు నెలకు రు.200 ఇవ్వడం జరుగుతుంది. అంతకుముందు సంవత్సరానికి ఒక మండలానికి వచ్చి రు.50 ఇచ్చేవారు. కాని ఇందిరమ్మ గ్రామాలలో తెలుగుదేశం గ్రామమని, కాంగ్రెస్ గ్రామమని, బిజెపి గ్రామమని లేదు. అన్ని గ్రామాలకు ఫేజ్‌ల వారీగా నెలకు రు.200లు ఇవ్వడం జరుగుతుంది. నెలకు రు.200లు వస్తుందంటే నా కోడలు బాగా చూసుకుంటుందని వృద్ధులు అంటున్నారు. వై.ఎస్.గారి ప్రభుత్వంలో మేము కూడా లబ్ధి పొందామని ప్రతిపక్షంలోని కార్యకర్తలు కూడా చెబుతున్నారు. కరెంటు ఛార్జీలను మాఫీ చేశారు. మీరు యూజర్స్ మేము గెయినర్స్ అని అంటున్నారు. పార్టీ ప్రమేయం లేకుండా అన్ని మున్సిపాలిటీలు వార్డ్సుకు ఇందిరమ్మ పథకం అప్లై చేయడం జరుగుతుంది. ఎమ్.ఎల్.ఎలకు, ఎమ్.ఎల్.సిలకు, ఉపాధ్యాయులకు, ఉద్యోగస్తులకు రిటైర్ అయిన తరువాత పెన్షన్ వస్తుంది. కాని రైతును, రైతు కార్మికులను గుర్తించి సంవత్సరాలు అయిన తరువాత రు.500లు తక్కువ లేకుండా పెన్షన్ ఇచ్చే పథకం ప్రవేశపెడితే బాగుంటుంది. ఇందిరాగాంధీగారు 20 సూత్రాల పథకంలో లెప్రసీ ఎరాడికేషన్ పెట్టడం వల్ల ఆంధ్రప్రదేశ్‌లో 2 లక్షల మంది ఉంటే ఇప్పుడు 30 వేల మందికి కుదించబడ్డారు. ఇప్పుడు వారికి ఢిల్లీ ప్రభుత్వం రు.850లు పెన్షన్ ఇస్తున్నారు. మహారాష్ట్ర వారు రు.600 ఇస్తున్నారు. మన దగ్గర కాలనీలలో 15 వేల మంది , అదర్‌దాన్ కాలనీలలో 15 వేల మంది ఉంటారని, వారికి నెలకు రు.1000లు ఇస్తే ఈ సంఖ్యతగ్గి పోతుంది. పది, పదిహేను సంవత్సరాల తరువాత ఇది పూర్తిగా లేకుండా పోతుంది.

ఉ.10.40

ఈ అవకాశాన్ని కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః చాలా సంతోషం. నాలుగు నిమిషాలు మాట్లాడినా సంక్షిప్తంగా మాట్లాడారు.

శ్రీ జి. శ్రీనివాసులు నాయుడు ః(శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) అధ్యక్షా, 9.4.2003 న చేవెళ్ల నుండి ప్రారంభించి ఇచ్ఛాపురందాకా మండుటెండలో అన్ని వర్గాల ప్రజలను కలుసుకుంటూ, వారి కష్టసుఖాలు తెలుసుకొని ఎన్నో రకాలైన హామీలు ఇస్తూ, ఒక్కొక్క హామీని నెరవేర్చే దిశగా ప్రభుత్వం ముందుకు తీసుకువెళుతున్నటువంటి డా.వై.యస్. రాజశేఖర్‌రెడ్డి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆ హామీలో భాగంగా ఈ రోజు, ఈ విధాన మండలిని ఏర్పాటుచేసి, అనుభవజ్ఞులైన మిమ్ములను అధ్యక్షులుగా నియమించారు. పిఆర్‌టియు., సంఘపక్షాన మోహనరెడ్డి సుధాకర్‌రెడ్డి గారైన మేము ఉపాధ్యాయుల సమస్యలను మీ దృష్టిలో పెట్టడానికి, ప్రభుత్వం ద్వారా సానుకూలత సాధించడానికి అవకాశం కల్పించినందుకు వారందరి క్యాబినెట్ సహచరులకు మరియు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నటువంటి మిత్రులందరికీ కూడా పేరు,పేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఈ హౌస్‌లో వున్నటువంటి నాతోటి మిత్రులందరూ కూడా ఎన్నో రకాల అనుభవజ్ఞులు, నాకంటే వయస్సులో పెద్దవారు. వారందరి సూచనలతో ఈ హౌస్‌లో వన్నె తెచ్చే విధంగా మీ నాయకత్వంలో నడుస్తామని చెప్పి తెలియజేసుకుంటున్నాను.

రాష్ట్రంలో జరుగుతున్నటువంటి స్పాట్ వ్యాల్యుయేషన్ బహిష్కరణకు జాక్టో సంఘపక్షాన పిలుపునిచ్చారు. ఆ పిలుపు మేరకు గౌరవ మంత్రిగారు రోశయ్య గారు ఇచ్చిన సూచన మేరకు గౌరవ ముఖ్యమంత్రిగారిని నిన్న అసెంబ్లీలో కలిసినప్పుడు, వారు సానుకూలంగా స్పందించి, ఎడ్యుకేషన్ మంత్రివర్యుల ముందే జాక్టో సంఘ నాయకులతో చర్చ ద్వారా సమస్యను సెటిల్ చేయమని చెప్పారు. కాని ఇంతవరకూ ఆ సంఘ నాయకులను పిలిపించి వారితో మాట్లాడడం జరగలేదని చెప్పి మీ ద్వారా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. రాష్ట్రంలో ఈ రోజు అందరూ నిరాహారదీక్షలని, రకరకాల ఆందోళనా కార్యక్రమాలు చేస్తున్నారు. రాష్ట్రములో, కేంద్రములో స్పాట్ వ్యాల్యుయేషన్‌ను డిఫరెంట్, డిఫరెంట్ యాటిట్యూడ్స్‌లో అడ్డుకోడానికి ప్రయత్నించడం ద్వారా ఇబ్బందికర పరిస్థితులు వస్తున్నాయి. దయచేసి దానిని వేగంగా సెటిల్ చేయడానికి కృషి చేయవలసిందిగా మీద్వారా మేము కోరుకుంటున్నాము.

ముఖ్యమంత్రి గారు నిన్న గవర్నరుగారి ప్రసంగములో '' ఆరోగ్య శ్రీ '' పథకాన్ని రాష్ట్రములోని శ్రీకాకుళం, మహబూబ్‌నగర్, అనంతపురం జిల్లాలలో ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. దారిద్ర్యరేఖకు దిగువన వున్న వారికి ఈ పథకం చాలా హెల్ప్‌ఫుల్‌గా వుంటుంది. రాష్ట్రములోని అన్ని జిల్లాలకు ఈ పథకాన్ని విస్తరించి, ప్రజలకు సాయం అందే విధంగా కృషి చేయాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను.

అదే విధంగా 108 సర్వీసులు చాలా యాక్టివ్‌గా పనిచేస్తున్నాయి. స్పాట్‌లో జరిగిన మరుక్షణం వారు రావడం, ఇమ్మెడియట్‌గా హాస్పిటల్‌కు తీసుకువెళ్లడం జరుగుతుంది. ఆ సర్వీసుకు రూపకల్పన చేసి, అంతటి అపూర్వమైన సర్వీసును ప్రజలకు నమ్మకం కలిగే విధంగా ప్రజలకు అందిస్తున్నందుకు ప్రభుత్వానికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

ప్రభుత్వ శాఖలలోని ఉద్యోగ, ఉపాధి కార్మికులు ఎంతోమంది కొన్నేళ్లుగా ప్రభుత్వ సేవ చేసి,పదవీ విరమణ చేస్తున్నారు. పదవీ విరమణ చేసిన నాటికి మనం వారికి పూర్తిగా రావలసినటువంటి పూర్తి బకాయిలు ఫైనాన్షియల్ బెనిఫిట్స్ గాని, పెన్షన్స్‌ను సెటిల్ చేయలేకపోతున్నాము. అదే గనుక వారి రిటైర్‌మెంట్ ముందు తేదీ నాటికి కనుక మనం అన్నీ చేసి, వారిని సాగనంపితే, వారు ఇన్నేళ్లుగా ప్రభుత్వానికి సేవ చేసినందుకు వారికిచ్చే సత్కారంగా భావించే అవకాశం వుంది. వారికివ్వవలసిన అమౌంట్ బడ్జెట్ నుండి ఎప్పుడైనా ఇవ్వక తప్పదు కాబట్టి రిటైర్‌మెంట్ తేదీ నాటికి వారికన్నీ అందే విధంగా మన సభ ద్వారా రూపకల్పన చేస్తే వారందరికీ కూడా ఉపయోగంగా వుంటుంది. ఎందుకంటే ప్రతి నెలా పది వేలు, ఇరవై వేల రూపాయల శాలరీ పుచ్చుకుంటున్న ఒక ఉద్యోగి రిటైర్‌మెంట్ తరువాత పెన్షన్ లేక, ఏమీ లేకపోతే వారికి నిత్యావసరాలు తీరడం చాలా కష్టం కాబట్టి ఆ రకంగా చేయడానికి మన ద్వారా ఆలోచన చేయాలని చెప్పి హృదయపూర్వకంగా మీద్వారా కోరుకుంటున్నాను.

గవర్నరు గారి ప్రసంగములో బిసి., స్కాలర్‌షిప్‌లను ఇరవై అయిదు శాతం పెంచినట్లుగా చెప్పారు. స్కాలర్‌షిప్‌లలో ఇరవై అయిదు శాతం పెరుగుదల అనేది మనం ఇస్తున్న రేటు ప్రకారం కాకుండా ధరవరలను దృష్టిలో పెట్టుకొని, ఆ విద్యార్థికి ఇచ్చే అమౌంట్ సరిపోయే విధంగా చేస్తే చాలామంది బిసి., స్టూడెంట్స్‌కు అది హెల్ప్‌ఫుల్‌గా వుంటుంది. వాళ్లు చదువుకోడానికి ప్రభుత్వం ద్వారా మనం అవకాశం కల్పించిన వాళ్లమవుతామని మీద్వారా తెలియజేసుకుంటున్నాను. పాఠశాలల్లో, కళాశాలల్లో, యూనివర్సిటీలలో

చదువుకుంటున్న బిసి., స్టూడెంట్స్‌కు పూర్తిగా మనం ఇవ్వడం లేదు. అలా కాకుండా బిసి., స్టూడెంట్స్ ఎవరైతే వుంటారో, వారికి నూరు శాతం కోత లేకుండా పూర్తిగా ఇస్తూ, రిమైనింగ్ ఏమైనా వుంటే ప్రయివేటు దానిలో చేస్తున్నటువంటి వారికి స్కాలర్‌షిప్‌లు ఇచ్చినట్లయితే బాగుంటుందని చెప్పి మీ ద్వారా నేను తెలియజేసుకుంటున్నాను. ముఖ్యంగా టైం తక్కువగా వుంది కాబట్టి మీరు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగ పరచుకుంటూ రెండు నిమిషాలలో నేను ముగిస్తాను.

మిస్టర్ ఛైర్మన్ : థ్యాంక్యూ.

శ్రీ జి. శ్రీనివాసులు నాయుడు : ముఖ్యంగా ఒక్క విషయం. హైస్కూల్స్‌లో కంప్యూటర్ ఎడ్యుకేషన్ ద్వారా హెల్త్ ఎడ్యుకేషన్ అనేది సర్వశిక్షా అభియాన్ స్కీం ద్వారా చేసి వున్నారు. కాని బిల్లు కట్టే విషయంలో ప్రధాన ఉపాధ్యాయులందరికీ చాలా ఇబ్బందిగా వుంది. పూర్తి స్థాయిలో విద్యార్థులు దానిని వినియోగించడానికి ఇబ్బందులు పడుతున్నారు. ఉచిత విద్య ఏదైతే మనం అందిస్తున్నామో దానిని ఈ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యను ఇచ్చి, నూతన విద్యా విధానాన్ని అందరికీ అందే విధంగా చేయడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మీద్వారా కోరుకుంటున్నాను.

అదే విధంగా ఐటిడిఏ., పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికీ కామన్ సర్వీసుల విషయంలో పంచాయితీ రాజ్ రూల్స్‌లో కూడా చేర్చి, కామన్ సర్వీసు రూల్స్‌కు సంబంధించి ఢిల్లీ నుండి వేగంగా రాష్ట్రపతి ఉత్తర్వులను తీసుకురావడానికి మా యంయల్‌సి.,ల నుండి అధికారికంగా ఒక కమిటీని వేసి, ఢిల్లీలో వుండే ముఖ్యమంత్రి గారి సారధ్యంలో అవి వేగంగా జరిగి, ఉపాధ్యాయుల వెతలు తొలిగే విధంగా కృషి చేయాలని కోరుకుంటూ, మీరు ఇచ్చిన అవకాశానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. మాణిక్‌రావు : అధ్యక్షా, ముఖ్యంగా మా నాయకులు, మా ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు మొదట తాండూరు నుండి యాత్ర ప్రారంభింపజేశారు. దానిలో మా చెల్లెమ్మ సబితారెడ్డి గారు లేరు. తాండూరు కాదు, మొదట చేవెళ్ల నుండి కార్యక్రమానికి ప్రారంభం చేశారు. ఈరోజున నేను ఈ హౌస్‌లో కొత్తకాదు, 1964 నుండి వున్నాను. కాని ఆ రోజులలో మా పండితులు, పూజ్యులు, పెద్దలు, ఎడ్యుకేషన్ ఎక్స్‌పర్ట్స్ ఆరోజుకు, ఈ రోజుకు ఏమీ తేడా లేదు. వాళ్ల తొందరకన్నా వీళ్ల తొందర ఎక్కువగా వుంది. నేను చెప్పేది ఏమిటంటే ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వంలో జలయజ్ఞంను ముఖ్యమంత్రి గారు తీసుకొని ప్రారంభం చేశారు. ఆ జలయాత్రలో ముఖ్యంగా ఒకటి మనవి చేస్తున్నాను. సభలో చాలామంది పెద్దలు మాట్లాడారు. ఇంకా మాట్లాడేవారు చాలామంది వున్నారు. ముఖ్యంగా జలయాత్ర అన్ని ప్రాంతాలలో బాగానే వుంటుంది. మా తెలంగాణాలో ప్రత్యేకంగా హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలో ఒకటి ప్రాణహిత కార్యక్రమం ప్రారంభం అయింది. మొత్తం నాలుగు జిల్లాలకు అవకాశం వచ్చింది. ఒక మంచిపని ప్రారంభం అయ్యింది. తొందరగా కావాలని మనవి చేస్తూ, ఆ ప్రాణహిత స్కీములో మన సబిత గారి వల్ల చేవెళ్ల, శంకరపల్లి, వికారాబాద్‌లకు నీళ్లు వస్తాయి. ఆంధ్రప్రదేశ్‌కి చివర తాండూరు. తాండూరు అయిన తరువాత కర్నాటక. మొత్తం మా తెలంగాణాలో వున్న పెద్ద కార్యక్రమాలలో ప్రాణహిత పెద్ద కార్యక్రమం. ఇది గవర్నమెంట్‌దే కాదు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా స్కీం. మొత్తంలో 75నుండి 80 శాతం వరకూ వాళ్లు ఇస్తున్నారు, పది శాతం మన గవర్నమెంట్ ఇస్తుంది. దానిలో రోశయ్య గారికి మనవి చేసేది ఏమిటంటే ఈ స్కీంలో ముఖ్యంగా శంకరపల్లికి,

వికారాబాద్ స్కీంకి 47 కోట్ల రూపాయలు ఇప్పుడు అవసర పడుతుంది. ఆ 47 కోట్ల రూపాయలలో పది శాతం మన స్టేట్ గవర్నమెంట్ ఇస్తుంది, మిగతాది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు ఇస్తారు. దానిని తొందరగా మీరు ఆ స్కీంలో పెట్టించమని మా జిల్లా మంత్రిగారైన సబిత గారికి మనవి చేస్తున్నాను.

సబ్జెక్ట్-వైజ్ చాలా విషయాలు మాట్లాడాలి. ఇప్పుడు సమయం చూస్తే తక్కువగా వుంది. నేను పదమూడు సంవత్సరములు మంత్రిగా వున్నాను. ఇరవై నాలుగు సంవత్సరములు లెజిస్లేచర్‌గా వున్నాను. ఇప్పుడు అవకాశం వచ్చింది, తెలుగుదేశం పార్టీ కాలంలో ఏమైందని కాదు కాని, ఇప్పుడు మన గవర్నమెంట్, మన ప్రభుత్వం వచ్చినప్పుడు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలలో ఎన్నో పనులు అభివృద్ధి అవుతున్నాయి. హైదరాబాద్ సిటీని ఆ రోజు చంద్రబాబు నాయుడు గారు చాలా బాగా చేశారు కాని విలేజస్ బాగా కావాలి, గ్రామాలు బాగా కావాలి. అప్పుడే మన ప్రాంతం బాగా వుంటుందని మనవి చేస్తున్నాను.

నేను గౌరవ ముఖ్యమంత్రిగారికి మనవి చేసేది ఏమిటంటే ఈ స్కీంలో నేను మనవి చేసినట్లు ప్రాణహిత ఎంత తొందరగా మీరు శాంక్షన్ చేస్తారు? ఆ స్కీం కంపల్సరీ సర్వే చేసిన రిపోర్టు మొత్తం నాదగ్గర వుంది. ఈ గవర్నమెంట్ రాకముందే ఈ స్కీం గురించి డిపార్టుమెంట్ వాళ్ల నుంచే నేను సర్వే చేయించుకున్నాను. ముఖ్యంగా రోశయ్య గారు, వారే ముఖ్యం ఏది రావాలన్నా. మేమందరమూ ముందుకు పోయినా, రోశయ్య గారు వుంటేనే పనులు ముందుకు జరుగుతాయి. కుబేరుడు వెనక వుంటే దరిద్రం అంత దూరంగా పోతుంది అందరికీ. ముఖ్యంగా మా పాత స్నేహితులు వారు. నేను యంయల్ఏ.,గా వున్నప్పుడు, నేను మినిష్టరుగా వున్నప్పుడు వారు అపోజిషన్ లీడర్స్. ఆ కాలం నుండి పనిచేస్తే, అయ్యా, ఇప్పుడు ఇద్దరం ఒకే గవర్నమెంట్‌లో వున్నాము. మీరు కుబేరులు. రంగారెడ్డి జిల్లాలో బలహీనవర్గాల వారు వున్నారు. ముఖ్యంగా బిసి., యస్., యస్‌టి.,లకు అన్నీ బాగా అవుతున్నాయి. డబ్బు వుంది. మధ్యలో వున్నవారు అడ్డంకులు వేసి, చెయ్యడానికి లేదని చెప్పి, why there are lapses? అది కావాలని కోరుతున్నాను. నేను మనవి చేసేది ఏమిటంటే పార్లమెంట్‌లో సబ్జెక్ట్-వైజ్ స్టాండింగ్ కమిటీలు వున్నాయి. మీ ఆఫీసర్స్ ఏమి చేస్తారు? మీకు తెలుసు, ముఖ్యమంత్రి గారికి తెలుసు, కాని సాధారణంగా వున్న వారికి ఎవరికీ తెలియదు. ఏ కలెక్టరు గాని ఏమి చేస్తున్నాడు? ఆయన ఆయనకు చెబుతాడు, కాని actually what is happening in the District and how to coordinate and how to improve, is important. ఇది బాగా ముఖ్యం, అడిగిన వాళ్లకే రాజ్యం, లేకపోతే ఎవరికీ లేదన్న పద్ధతి కాకుండా మన ప్రభుత్వం ఇన్ని స్కీములు పెట్టి చేస్తున్నదే కాని ఆ డబ్బు క్రిందికి పోవడం లేదు, మధ్యలో వున్న వారు ఎవరు? ఏజెంట్స్, దళారులు పొలిటికల్ గాని, నాన్-పొలిటికల్ గాని. మనం కరప్షన్ ఆపాలి. మండల లెవల్‌లో గాని, జిల్లా లెవల్‌లో గాని అన్ని చోట్లా కరప్షన్ జరుగుతుంది, ఈవెన్ కలెక్టర్ ఆఫీసులో అయినా కాని. ఎందుకు ఇట్లా అవుతుంది? కావాలని ఇది ముఖ్యమంత్రి గారికి నేను చెబుతున్నాను. నా ప్రక్కనే పున్నయ్యగారు వున్నారు. వారు మాట్లాడాలి. మొదటే తక్కువ సమయం అని చెప్పారు. అందుకే మాకు అవకాశం ఇచ్చినందుకు మీ అందరికీ నమస్కారం. ఛైర్మన్ గారికి నేను ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ రోజున మీరు ఆ ఛైర్ మీద వున్నారు. బలహీనవర్గాలకు సంబంధం వున్న మీరు, మీ నడతలో, మీ ప్రాంతములో, మీ దృష్టిలో ఇవన్నీ బాగా కావాలని చెబుతున్నాను. ముఖ్యమంత్రి గారికి చెప్పేదేమిటంటే స్పెషల్‌గా నెలకు ఒకసారి ఆఫీసర్స్, డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్‌తో మీటింగ్ పెట్టి రివ్యూ చేయిస్తే అందరికీ మాట్లాడే అవకాశం దొరుకుతుంది. జిల్లాలో పనులు అవుతున్నాయో, లేదో తెలుస్తుందని చెప్పి మనవి చేస్తున్నాను. ఇన్ని కార్యక్రమాలు గవర్నమెంట్‌లో చేసినప్పుడు అవి ప్రజలకు

తెలియాలి. ఇవన్నీ ముఖ్యమంత్రిగారు చేస్తారని నమ్ముతూ, మీకు ధన్యవాదాలు చెబుతున్నాను. థ్యాంక్యూ వెరీమచ్.

ఉ.10.50

శ్రీ సి.హెచ్. వరప్రసాద్ : (కృష్ణా అండ్ గుంటూరు) అధ్యక్షా, కొత్తగా ఉపాధ్యాయ శాసన మండలిలో ప్రమాణ స్వీకారం చేశాను. మొట్టమొదటిసారిగా మాట్లాడడానికి మీరు అవకాశం ఇచ్చినందుకు, మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గవర్నరు గారి ప్రసంగములో ప్రభుత్వం చేపడుతున్న అనేక మంచి కార్యక్రమాలకు కూడా నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రప్రథమంగా గ్రాడ్యుయేట్స్ కాన్‌స్టిట్యూయెన్సీ తరపున కృష్ణా, గుంటూరు జిల్లాలో లక్ష మందికి పైగా ఓటర్లు ఓటు వేసి, పాత తరానికి స్వస్తి చెప్పి, ఎలక్షన్‌లు అంటే లారీలు, ర్యాలీలు, మందు అనేక అంశాలు వుంటాయని పత్రికల ద్వారా అనేక రాష్ట్రాలలో ఇలాంటి పద్ధతులు వున్నాయని భావిస్తున్న రోజులలో వాటన్నింటికీ దూరంగా లక్షమందికి పైగా ఓటర్లు ఓటు వేసి పట్టభద్రుల తరపున ఎలక్ట్ అయిన సందర్భముగా ఆ సంతృప్తిని ఈ శాసనమండలిలోని అందరితో నేను షేర్ చేసుకుంటున్నాను. ఇది భావితరానికి, ఎన్నో ఎలక్షన్‌లకు ఆదర్శం కావాలని కూడా నేను కోరుకుంటున్నాను.

అధ్యక్షా, మీ ద్వారా ప్రభుత్వానికి రెండు, మూడు విషయాలలో సూచనలు చేయాలని నా ఉద్దేశ్యము. ప్రపంచములో ఎక్కువ మంది యువకులు వున్న దేశం భారతదేశం. ప్రపంచములో ఎక్కువ మంది నిరుద్యోగులు వున్నది భారతదేశం. ప్రపంచములో నిరుద్యోగ సమస్య వల్ల, ఎక్కువ జనాభా వల్ల సమస్యలు ఎదుర్కొంటున్న దేశం భారతదేశం. అలాంటి స్థితిలో ప్రజాప్రతినిధులందరూ కూడా, గత యాభై సంవత్సరముల నుండి, స్వాతంత్ర్యము వచ్చినప్పటి నుండి అనేక పార్టీలు ప్రభుత్వంలో వున్నా ఎవరు చేయగలిగిన మంచి పనులు వారు చేశారు. ఇది మేధావుల సభగా భావించి వనరులు ఎన్ని వున్నాయి మనకు? సమస్యలు ఎన్ని వున్నాయి మనకు? ప్రత్యేకించి నిరుద్యోగులకు మనం చేయగలిగింది ఏమిటి? ప్రభుత్వం చేయగలిగింది ఏమిటి? జిల్లాల వారీగా సర్వే చేసి ఎంతమంది యువకులు చదువులేక ఖాళీగా వున్నారు? తక్కువ చదువుతో బాధపడుతున్నారు. ఎంతమంది చదువుకొని కూడా బాధపడుతున్నారు? సంఖ్యాపరంగా, వివరాల పరంగా ఒక నివేదిక తయారుచేయాలని కోరుతున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ఒక టైం-బౌండ్ ప్రోగ్రాం పెట్టుకొని ఇన్ని సంవత్సరాలలో ఇంతమంది నిరుద్యోగులు అయితే వారికి ప్రభుత్వ రంగం చేయగలిగింది ఏమిటి? ప్రభుత్వం కాకుండా, ఇందాకే చెప్పారు మన సహచరులు కొంతమంది. ధనికులు విపరీతంగా పెరిగారు ఈ భారతదేశంలో. పేదలు ఎలా పెరిగిపోతున్నారో, ధనికులు కూడా విపరీతంగా పెరిగిపోయారు. గత ఇరవై సంవత్సరాలతో పోలిస్తే మనం ఊహించనంత డబ్బు కొంతమంది దగ్గరకు చేరింది. వారందరినీ ఈ పేదలకు ఉపయోగపడేటట్లుగా వారి యొక్క ధనాన్ని, వారి యొక్క వనరులను, వారి యొక్క నాలెడ్జ్‌ను కార్పోరేట్ సంస్థలు అయితేనేమి, స్వచ్ఛంధ సంస్థలు అయితేనేమి ఆ వనరులన్నింటినీ సమీకరించి నిరుద్యోగ సమస్యకు కృషి చేయవలసిన బాధ్యత వారి మీద వుందని చెప్పి ఈ మేధావుల సభ ద్వారా నేను విన్నవించుకుంటున్నాను. సుమారు పదిలక్షల మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదు అయ్యారు. ఈ రాష్ట్రములో సుమారు ముప్ఫయి లక్షల మందికి పైగా పట్టభద్రులు వున్నారు. మనం అనుకుంటాము వీళ్లంతా పట్టభద్రులు అయితే మంచి ఉద్యోగం చేస్తున్నారని, కాని వారిలో ఎక్కువ మంది నిరుద్యోగులుగా కాని, తక్కువ జీతంతో గాని లేక ఉద్యోగమూ, జీతమూ లేక చాలా చాలా ఇబ్బంది పడుతున్న ఓటర్లే ఎక్కువ అన్న సంగతి నేను ఈ సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి, మీ దృష్టికి కూడా తీసుకువస్తున్నాను. వారందరికీ సరైన పని కల్పించడానికి అనేక రకాలుగా చేస్తున్నాము. మీటింగ్స్‌లో అప్పుడప్పుడు చెప్పడం మనం చూస్తున్నాము. స్వాతంత్ర్యం వచ్చిన

తరువాత మన పోలీసు వ్యవస్థ ఇతర దేశాలలో, లేదా మన మిలిటరీ వ్యవస్థ ఇతర దేశాలతో వచ్చిన సమస్యల వల్ల గాయపడినవారి సంఖ్య కన్నా, చనిపోయిన వారి సంఖ్య కన్నా, మన పోలీసులు గాని, మిలటరీలో గాని మన దేశంలో వున్న సమస్యలను పరిష్కరించడానికి వెళ్లి గాయపడిన వారు, చనిపోయిన వారి సంఖ్య ఎన్నో రెట్లు ఎక్కువగా వుందని చెప్పి మనకు గణాంక వివరాలతో సహా అనేకమంది ఆఫీసర్స్ చెప్పడం విన్నాం. ఆ రకమైన సమస్యలకు కారణం ఈ నిరుద్యోగం. ఆ రకమైన సమస్యలకు కారణం ఈ పెరుగుతున్న యువత. ఆ రకమైన సమస్యలకు కారణం ఈ యువతకు మనం పని కల్పించలేని పరిస్థితులు. ఈ విషయాన్ని చాలా శ్రద్ధగా మేధావులందరూ భావించి, మన యొక్క శక్తియుక్తులన్నిటినీ కూడా చదువుకుంటున్న, ఇందాకే ఉపాధ్యాయ ప్రతినిధులు చెప్పారు. అధ్యక్షా, నేను రెండు నిమిషాలలో ముగిస్తాను. ఈ రాష్ట్రంలో కోటి ముప్ఫయి లక్షల మంది పిల్లలు చదువుకొంటున్నారు. ఈ కోటి ముప్ఫయి లక్షల మంది చదువు పూర్తి కావడానికి పది, పదిహేను సంవత్సరముల పైన అవుతుంది. ఈ పదిహేను సంవత్సరాలలో ఈ కోటి ముప్ఫయి లక్షల మందికి, చదువుకున్న వారి బిడ్డ అయినా, ఏమీ లేని వారి బిడ్డ అయినా, కూలిపని చేసుకుంటున్న వారి బిడ్డ అయినా వారికి కావలసినవి ప్రభుత్వం, స్వచ్ఛంధ సంస్థలు, ఇతర వనరులు వున్న సంస్థలు ప్రతి ఒక్కరూ కూడా ఎడాప్ట్ చేసుకోవలసిన బాధ్యత కూడా మనం పరిశీలించవలసిన అవసరం వుందని కూడా మీ అందరికీ కూడా తెలియజేస్తూ, చదువు పూర్తయిన యువత సంగతి, చదువుకొంటున్న యువత సంగతి గనుక పట్టించుకుంటే రాబోయే ఇరవై సంవత్సరములలో మంచి రాష్ట్రముగా మనం తీర్చిదిద్దుకోడానికి మనకు అవకాశం వుంటుందని చెప్పి, దానిపైన అందరూ కాన్‌సెన్‌ట్రేట్ చేయాలని, ఈ మేధావులందరి యొక్క మేధస్సు, మన యొక్క నాలెడ్జ్, మన యొక్క ఎనర్జీస్‌ని కూడా ఉపయోగించి యువతను బాగుచేసుకొని, రాబోయే ఇరవై సంవత్సరములలో బ్రహ్మాండమైన ఆంధ్ర రాష్ట్రాన్ని తద్వారా బ్రహ్మాండమైన భారతదేశాన్ని నిర్మించుకోడానికి ఇలాంటి శాసన మండలి, ఇలాంటి మేధావుల సదస్సు ద్వారా ఉపయోగపడాలని నేను భావిస్తూ మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : ప్రప్రధమంగా గవర్నరు గారి ప్రసంగం మీద అవకాశం ఇచ్చినందుకు గౌరవ అధ్యక్షుల వారికి నా హృదయపూర్వకమైనటువంటి నమస్కృతులు తెలియజేస్తూ, ఈనాడు రాష్ట్రములో వున్నటువంటి ప్రగతిని గురించిగాని, మన రాష్ట్రం చేపట్టవలసిన కార్యక్రమాల గురించి గాని ఒకసారి మనమంతా కూడా సింహావలోకనం చేసుకోవలసిన అవసరం వుందని తెలియజేస్తున్నాను. ఇప్పుడే నా మిత్రులు చెప్పారు. నాలుగు సంవత్సరముల క్రితం అంటే 9.4.2003వ సంవత్సరములో ఈ రాష్ట్రములో నాడు పరిపాలన చేస్తున్నటువంటి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక కార్యక్రమాలతో, ప్రజా సమస్యల మీద పట్టించుకోనటువంటి తరుణంలో నాడు కాంగ్రెస్ పార్టీలో వున్నటువంటి, ప్రతిపక్ష నేతగా వున్నటువంటి శ్రీ రాజశేఖర రెడ్డి గారి పాదయాత్ర ఇటు రాష్ట్రములో గాని, అటు కేంద్రములో గాని పెనుమార్పులు తీసుకురావడానికి కారణభూతమైనదని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను.

ఉ. 11.00

ఎందు చేతనంటే, నాడు రాజశేఖర రెడ్డి గారు చేవెళ్ల నుండి ప్రారంభించిన తన పాదయాత్రలో 16 వందల కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్రలో ఎన్నో అనుభవాల్ని చూసి ప్రజాసమస్యల మీద కూడిన ఒక అనుభవంతో ఆయన అధికారం చేపట్టినతరువాత ఆయన తీసుకున్నటువంటి కార్యక్రమాలు ఏ విధంగా ఉన్నాయి, ఈనాడు ప్రజానీకానికి ఏ విధంగా ఉపయోగపడుతున్నాయనేది ఆలోచించాలి. ఎన్నికల ముందు ఆయన పాదయాత్రలో ఎన్నో సమస్యలు వచ్చినప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినట్లయితే సమస్యలన్నీ

పరిష్కరించడానికి నా సాయశక్తులా కృషి చేస్తానని చెప్పిన వ్యక్తి డాక్టర్ రాజశేఖర రెడ్డి గారని మనవి చేస్తున్నాను. 1192 కోట్ల రూపాయల విద్యుత్ బకాయిలను మాఫీ చేసి, ఆయన ప్రమాణాన్ని పూర్తి చేసుకున్నారని మనవిచేస్తున్నాను. అదే విధంగా రైతాంగానికి ఉచిత విద్యుత్ ఇస్తానని చెప్పిన వ్యక్తి ఆయన. ఉచిత విద్యుత్ని ఇవ్వడానికి సంకల్పించి, కష్టాలలో ఉన్న రైతాంగానికి ఊరట కలిగించిన వ్యక్తి డాక్టర్ రాజశేఖర రెడ్డి గారని మనవిచేస్తున్నాను. నాడు రైతాంగం అంతా కూడా ఆత్మహత్యలు చేసుకున్నటువంటి తరుణంలో జీవనోపాధి లేనటువంటి తరుణంలో, అన్నమో రామచంద్ర అని అలమటిస్తున్న తరుణంలో విద్యుత్ బకాయిల మాఫీతో అదే విధంగా ఉచిత విద్యుత్తో రైతాంగానికి ఊరట కలిగించారు. తద్వారా ఈనాడు రాష్ట్రంలో ఉన్నటువంటి రైతాంగం సుభిక్షంగా ఉండడానికి కారణం అవుతుందని మనవి చేస్తున్నాను. ఆ అనుభవంతో రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకున్నారు. కేంద్రంలో యు.పి.ఎ ప్రభుత్వం ఏర్పడడానికి కారణం మన రాష్ట్రం, ఈ పాదయాత్ర అని నేను మనవి చేస్తున్నాను. నేను ఆయనను ప్రశంసించడానికో లేక ఆయన నుండి లబ్ధి పొందడానికో మాట్లాడుతున్న మాటలు కాదు. దేశాన్ని పరిపాలిస్తున్న శ్రీ మన్మోహన్సింగ్ గారు అనేక సార్లు ఈ విషయాలు చెప్పారు. ఆంధ్ర రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన ఈ ఘనత వల్ల యు.పి.ఎ ప్రభుత్వం కేంద్రంలో చక్కని పరిపాలనను ఇస్తుందని ప్రశంసించినందుకు మనందరం ఆనందపడాలి. ఈనాడు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు ఏ రాష్ట్రంలో కూడా జరగడం లేదని మనవిచేస్తున్నాను. ఈనాడు కోటి మూడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే సత్సంకల్పంతో, లక్షల కోట్ల రూపాయలు వెచ్చించి 35 మెగా ప్రాజెక్టులు, 17 మీడియం ప్రాజెక్టులు తీసుకురావడం ద్వారా, వ్యవసాయరంగం ముందుకు వెళ్తుందని మనవిచేస్తున్నాను.

అదే విధంగా మీకు తెలుసు. ఈనాడు ఈవిధంగా ఖర్చు చెయ్యడం ద్వారా 65 లక్షల ఎకరాలకు సాగునీరు అందడానికి అవకాశం కలుగుతుంది. అదే విధంగా 69 లక్షల ఎకరాలకు అదనంగా సాగునీరు చేకూరుతుంది. 21 లక్షల ఎకరాలకు స్థిరీకరణ చేయడం కూడా జరుగుతుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఆంధ్రరాష్ట్రం ఎప్పుడూ అన్నపూర్ణగా ఉంటుంది. కొన్ని కారణాల వల్ల, గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల, వ్యవసాయ రంగానికి, నీటిపారుదల రంగానికి పెట్టుబడులు పెట్టకపోవడం వల్ల ఈ రాష్ట్ర పరిస్థితి అదోగతి పాలయ్యిందని మనవిచేస్తున్నాను. ఈనాడు ఈ విధంగా వ్యవసాయ రంగంపై, సాగునీటి రంగంపైన ఖర్చు పెడుతున్న ప్రతి పైసా వల్ల ఈ రాష్ట్రంలోని ప్రతి అంగుళం భూమికి నీరు అందలదని ఆ విధంగా రాష్ట్రప్రభుత్వం ప్రయత్నిస్తుందని, ప్రతి నీటి బొట్టునూ ఉపయోగించుకోవాలనే ఆలోచనతో ఈ రాష్ట్రప్రభుత్వం ముందుకు వెళ్తుందని మనవిచేస్తున్నాను. కృష్ణా, గోదావరి నదుల నుండి నాలుగు వేల టి.ఎం.సిల నీరు వృధా అవుతున్న తరుణంలో ఈనాడు రాష్ట్రప్రభుత్వం రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో నదుల యొక్క అనుసంధానం ద్వారా వేస్ట్గా పోతున్న ఈనీటిని ఉపయోగించుకోవడం వల్ల అటు పోలవరంకి, ఇటు రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ ఉపయోగించుకోవడం ద్వారా అటు కృష్ణా నది పరీవాహక ప్రాంతం గాని ఇటు తెలంగాణా ప్రాంతం గాని సశ్యశ్యామలం అవడానికి కృషి చేస్తున్న తరుణంలో మనం రాష్ట్రప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరుతున్నాను. రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజానీకానికి బడుగు, బలహీన వర్గాల గృహావసరాలను తీర్చాలనే ఉద్దేశ్యంతో ఇందిరమ్మ ప్రోగ్రాం తోబాటు రాజీవ్ గృహకల్ప అనే కార్యక్రమం తీసుకొచ్చారు. ఈ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ గూడు ఉండాలనే ఉద్దేశ్యంతో ఆయన తీసుకొచ్చిన ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను.

అధ్యక్షా, ఆరోగ్య శ్రీ కార్యక్రమం చాలా చక్కని కార్యక్రమం. దారిద్ర్యరేఖకు దిగువున ఉన్నటువంటి ప్రజానీకాన్ని పై కి తీసుకురావడానికి ముఖ్యంగా మూడు జిల్లాలలో పైలెట్ ప్రాజెక్టుగా ఈ కార్యక్రమం తీసుకురావడం హర్షదాయకం. శ్రీకాకుళం, అనంతపురం, మహబూబ్‌నగర్‌లో ఉన్న సామాన్య ప్రాజానీకం ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని సుమారుగా లక్షా యాభై వేల రూపాయల వరకూ ఏర్పాటు చేయడం అంటే, రాష్ట్రప్రభుత్వం వారికి మేలు చేస్తుందని మనవిచేస్తున్నాను. అదే విధంగా సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా అందరి దృష్టి మన రాష్ట్రం పైన పడింది. భవిష్యత్‌లో ఈ రాష్ట్రాన్ని ప్రగతి పథం వైపు తీసుకెళ్ళడానికి కృషి చేస్తున్నది తెలుపుతున్నాను. అదే విధంగా నిరుద్యోగ సమస్యను రూపుమాపడానికి ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజీని ముందుకు తీసుకెళ్లడం, ఆ విధంగా ఉపాధిని కల్పించడం జరుగుతుంది. ఎన్నో పరిశ్రమలను తీసుకురావడం ద్వారా రాష్ట్రం ముందుకు వెళ్తుందని మనవి చేస్తున్నాము. రాబోయే రోజులలో కూడా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లడానికి అదే విధంగా మంచి పేరు తీసుకురావడానికి మనందరం సహకరించాలని మనవి చేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎం. వెంకట శివారెడ్డి: అధ్యక్షా, (కడప, అనంతపూర్ అండ్ కర్నూల్) రాజ్యాంగంలోని ఫెడరల్ వ్యవస్థకు సూచనగా ఉన్న bi-cameral legislation విధానంతో తిరిగి శాసనమండలి మన ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడడానికి కృషి చేసినటువంటి ప్రభుత్వానికి, నాయకులకి నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. అలాగే, మేధావి, విజ్ఞులు అయినటువంటి మన నూతన ఛైర్మన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకొని ఈ కౌన్సిల్ పరిణామాలను, విలువలను పెంచినటువంటి సభ్యులందరికీ నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. గవర్నర్ ప్రసంగానికి తెలుగుదేశం పార్టీ తరపున ధన్యవాదాలు తెలియజేస్తూ ఆ ప్రసంగంలో ప్రజలకు సంబంధించినటువంటి రెండు విషయాలను విస్మరించినందుకు చింతిస్తూ ఆ విషయాలను ప్రస్తావిస్తాను. ప్రభుత్వ రంగంలో ఉద్యోగాలు అనే అంశం మీద చర్చ జరగవలసిన అవసరం ఎంతైనా ఉంది. రాబోయే కాలంలో ఈ చర్చకు అవకాశం ఇవ్వవలసిందిగా మరొకసారి విజ్ఞప్తి చేసుకుంటున్నాను. ప్రభుత్వం రెండున్న సంవత్సరాల క్రింద అధికారం చేపట్టినప్పుడు రెండున్నర లక్షల ఉద్యోగాలిస్తామని ప్రకటించారు. ఆ రోజు ప్రభుత్వం ఏర్పడినప్పుడు పన్నెండు లక్షల ఆరు వేల మంది ప్రభుత్వోద్యోగులుండేవారు. ఈరోజు పదకొండు లక్షల యాభై అయిదు వేల ఉద్యోగుల సంఖ్య తగ్గింది. అంటే నలభై ఎనిమిది వేల మంది ఉద్యోగులు తగ్గిపోయారనే విషయం అందరికీ తెలిసినదే. ఉద్యోగాలు పెంచవలసింది పోయి తగ్గించడం ఎంతవరకూ సబబని అడుగుతున్నాను. ఉద్యోగాల సంఖ్య తగ్గించడమే కాదు, బడ్జెట్‌లో 700 కోట్లరూపాయల నిధులు కూడా రావడం జరిగింది. జీతాలకు పదకొండు లక్షల నూట యాభై కోట్లరూపాయలు ఇస్తున్నప్పుడు ఈరోజు అది ఏడు వందల కోట్ల రూపాయలకు తగ్గడం అంటే ఎన్ని ఉద్యోగాలకు గండి పడుతుందో ఒకసారి మనం ఆలోచించవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ఎందుకంటే అవుట్‌సోర్సింగ్ విధానం ద్వారా, అప్రంటీస్ విధానం ద్వారా, కాంట్రాక్ట్ లేబర్ ద్వారా, ప్రైవేటైజేషన్ ద్వారా ఉద్యోగాలకు ప్రభుత్వం గండికొడుతుందని విజ్ఞప్తి చేస్తున్నాను. డిగ్రీ కంప్లీట్ చెయ్యడం కోసం తల్లిదండ్రుల కష్టం మీద ఆధారపడి, డిగ్రీ పాస్ అయినా కూడా నిరుద్యోగులుగా మిగిలిపోతున్న వారికి ప్రభుత్వం ఖచ్చితంగా నిరుద్యోగ భృతి కల్పించవలసిన అవసరం ఉంది. జలయజ్ఞం కార్యక్రమంతో ఎంతో శ్రమతో ముందుకు పోతున్న ప్రభుత్వం నిరుద్యోగులకు భృతి కల్పించవలసిన అవసరం ఉందని భావిస్తున్నాను.

ఇక ఉపాధ్యాయుల సమస్య. ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్ ఎంత ఇంపార్టెంటో ప్రతిఒక్కరూ ఆలోచిస్తున్నారు. మన ముఖ్యమంత్రి గారు కౌన్సిల్ ఏర్పాటు చెయ్యడం కోసం ఎంతో కృషి చేసారు. పూర్తిగా 90 మంది లేకపోయినా ముందే ప్రెసిడెన్షియల్ ఆర్డర్ తెచ్చి మనం కౌన్సిల్ ఎర్పాటు చేసుకున్నాము. ఒక నెల లేట్ అయినా అంత ఇబ్బంది ఉండదు. ఉపాధ్యాయల ఏకీకృత సర్వీస్ రూల్స్ కోసం శ్రమతో కష్టించి ప్రెసిడెన్షియల్ ఆర్డర్ తెచ్చి ఆ సమస్యను తొందరగా పరిష్కరించి, ఉపాధ్యాయులకు, ఎగ్జామ్స్ రాసిన విద్యార్థులకు అందరికీ క్షోభ లేకుండా చేస్తారని ఆశిస్తున్నాను.

ఇకపోతే, నిత్యావసర వస్తువుల గురించి కొంచెం తక్కువగా ప్రసంగించారు. పూర్తి స్థాయిలో దానిపై చర్చ జరగవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఉద్యోగాలు, నిధులు లేక ఇబ్బంది పడుతున్న ఈ తరుణంలో నిత్యావసర వస్తువులు ఆకాశాన్ని అంటుతున్నాయంటే సామాన్య మానవుడు ఎంతవరకూ భరించగలడో ఆలోచించాలి.

అలాగే గ్రామసేవకుల సమస్య. 24 గంటలు ఎంతో కష్టించి పనిచేస్తున్నారు. గ్రామానికి ఎంత సేవ చేస్తున్నారనే విషయం వారి పేర్లోనే తెలుస్తుంది. పన్నెండు వందల రూపాయల జీతంతో ఎంతవరకూ మనుగడను సాగించగలరో ఆలోచించాలి. అందునిమిత్తం వారికి కూడా రెవెన్యూ ఉద్యోగులతోబాటు జీతాలు చెల్లించవలసిందిగా మరొక్కసారి తెలియజేసుకుంటూ నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.
ఉ.11-10

రెవిన్యూ ఉద్యోగులకు ఇస్తున్న విధంగానే గ్రామసేవకులకు కూడా జీతాలు ఇవ్వాలని మరొకసారి తెలియజేసుకుంటూ, మొదటగా ఈ సభలో ప్రసంగించే అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

SRI S. INDRASAIN REDDY : Respected Hon'ble Chairman and Respected Beloved Chief Minister, On this occasion, I speak in English only. మన ఆంధ్ర రాష్ట్రం యావత్తూ ప్రపంచంలో పైకి రావాలంటే ఇంగ్లీష్ చాలా అవసరం. చంద్రమండలానికి కూడా మనం వెళదాం. శాసనమండలితో మొదలుపెట్టి అక్కడ ముగిద్దాం. మాతృభూమి అనేది మన ప్రపంచమనే మాట. ఇఅది మీకు తెలియాలి. ప్రపంచంలోనే ఇదొక స్థలం . So I have sent a note to the Chairman.

మిస్టర్ ఛైర్మన్: రెండు నిమిషాలలో ముగించండి.

SRI S. INDRASAIN REDDY : I am thankful to you for having invited me. I have only two or three points to say. The first and foremost point is that I want to compare the nine year period of Sri N. Chandra Babu Naidu with that of the three year period by our Hon'ble Chief Minister, Dr.Y.S. Rajasekhara Reddy. In the nine year regime of Sri N.Chandra Babu Naidu, they have spent money without having any Irrigation Projects and without giving houses to the needy people. But after Dr.Y.S.Rajasekhara Reddy took over as the Chief Minister, he has taken every care to give water and he has become the talk of the country, that he is the only person who is taking care of the Irrigation Projects. It is not done in other States where other Governments are there.

So, the next point is regarding the construction of the houses. The Hon'ble Chief Minister is doing a great job in this regard. Pavala vaddi is the first of its kind in the world. Everybody should know that in a short span of three years' time what we have done and two more years period is there and by that time, under his leadership, the Government will complete all the projects and once again, he will come to power with a thumping majority.

శ్రీ పి.యాదగిరిః అధ్యక్షా, నేను ఈ సభకు రెండవసారి కూడా ఎన్నికై వచ్చాను. ఆనాడు రద్దైన సభలో సభ్యునిగా ఉన్నాను. ఈ రోజు పునరుద్ధరించబడిన ఈ సభలో కూడా సభ్యునిగా ఉన్నాను. అయితే నేను ఆనాడు సభలో ఉండడానికి కారకులైన మా ప్రియతమ నాయకుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ నందమూరి తారక రామారావుగారికి హృదయపూర్వక పాదాభివందనాలు తెలియజేస్తున్నాను. ఈరోజు కూడా ఈ సభను పునరుద్ధరించడానికి కారకులైనవారికి కానివ్వండి, ప్రభుత్వానికి కానివ్వండి అభివందనాలు తెలియజేస్తున్నాను. ఈ సభ పునరుద్ధరించడం మా పార్టీకి ఇష్టం ఉన్నా, లేకపోయినా ప్రస్తుతానికి ఈ సభ ఉన్నంతకాలం ఇందులో ప్రాతినిథ్యం వహించాలి కాబట్టి మా నాయకుడు నాకు మరలా ఈ అవకాశాన్ని కల్పించినందుకు మా నాయకుడైన శ్రీ చంద్రబాబు నాయుడుగారికి హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు తెలియజేసుకుంటున్నాను. ఈ సభకు ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు చక్రపాణిగారికి కూడా హృదయపూర్వక అభివందనములు తెలియజేస్తున్నాను. మా పార్టీ అధిష్టానం ఆదేశం మేరకు నన్ను ఈ సభకు ఎన్నుకున్న శాసనసభ్యులకు కూడా కృతజ్ఞతాపూర్వక అభివందనములు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఇక గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే కార్యక్రమం కాబట్టి మనకు ఇష్టం ఉన్నా, లేకపోయినా, అందులో ప్రస్తావించిన పనులు ఎన్ని జరుగుతున్నాయో, ఎన్ని జరగడంలేదని అవగాహన చేసుకోవడానికి గవర్నర్‌గారి ప్రసంగాన్ని నేను తెలుగులో రెండు సార్లు, ఇంగ్లీషులో రెండు సార్లు చదివాను. ఏది ఏమైనప్పటికీ గవర్నర్‌గారి ప్రసంగం అంటే అధికారంలో ఉన్న పార్టీ వారు ఏ విషయాలను సూచిస్తారో, ఏమి చెబుతారో, ఏమి చేయాలని భావిస్తుంటారో అదే చెబుతారు, గుమస్తాలు ప్రసంగం తయారుచేసి గవర్నర్‌గారి ముందు పెడతారు. నేను దానిని ఒప్పుకుంటాను. అందులో మంచి కూడా ఉంటుంది. కొన్ని దృష్టికి తీసుకరాని విషయాలు కూడా ఉంటాయి. ఏది ఏమైనప్పటికి రాజకీయ పార్టీలు అధికారంలోకి రావడానికి ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి కొత్త కొత్త నినాదాలతో వస్తుంటాయి. చాలా చాలా నినాదాలు చేస్తుంటాయి. కానీ అధికారంలోకి వచ్చినతరువాత ఆ నినాదాలను మరిచిపోతారు లేక చేయలేకపోతుంటారు. కాబట్టి మనం కొన్ని వాగ్ధానాలను చేసినప్పుడు మన ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టుకున్నప్పుడు వాటిని పూర్తి చేయావలసిన బాధ్యత పాలక పక్షంపై ఉంటుందని మనవి చేస్తున్నాను. కానీ అటువంటి పరిస్థితి ఇప్పుడు ఎక్కడా కనిపించడంలేదు. ఇప్పుడే కాదు, నాకు పొలిటికల్ మెచ్యూరిటీ వచ్చినప్పటినుంచి చూస్తున్నాను. ఇంతకు ముందు ప్రసంగించిన మిత్రులు చాలా విషయాలు చెప్పారు. గరీబీ హఠావో అన్నారు, హరిజనోద్ధరణ అన్నారు, గిరిజనోద్ధరణ అన్నారు, మహిళోద్ధరణ అన్నారు, ఇంటింటికీ దీపం అన్నారు, ఇంటింటికీ ఉద్యోగం అన్నారు. అలా చాలా రకాల వాగ్ధానాలు చేశారు. ఇన్ని వాగ్ధానాలు చేసి మనం ఎక్కడున్నాం?

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఇప్పటికి అరవై సంవత్సరాలు పూర్తయింది కానీ పేదవాడు ఇంకా పేదవాడిగానే ఉన్నాడు. పెద్దవారు మాత్రం ఇంకా ఎదిగిపోతున్నారు. దీనికి గల కారణాలేమిటని నేను అడుగుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇప్పుడు సభలో ఉన్నారు కావున నేను కోరుతున్నాను. మనం

చేసిన వాగ్దానాల ఫలాలు కనీస మానవునికి అందుతున్నాయా అని ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. తినడానికి తిండి, ఉండడానికి ఇల్లు, కట్టుకోడానికి బట్ట లాంటి కనీస సౌకర్యాలు ప్రతి మానవునికి అందాలని మనవి చేస్తున్నాను. కానీ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ మూడు సంవత్సరాలలో పరిస్థితులు ఎలా ఉన్నాయంటే మొదటి సంవత్సరమంతా అశాంతిగా ఉంది. ఎన్నో హత్యలు, ఫ్యాక్షన్ హత్యలు జరిగాయి. సుమారు వంద, నూట ఇరవై మంది తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలను పొట్టనపెట్టుకున్నారు. మొదటి సంవత్సరం రాష్ట్రంలో శాంతి భద్రతలు లేకుండా పోయింది. ఇక రెండో సంవత్సరం చూస్తే ప్రాజెక్టులన్నారు, జలయజ్ఞం అన్నారు కానీ అది ధనయజ్ఞంగా మారింది. జలయజ్ఞం పేరు వేల కోట్ల రూపాయలు సేకరించుకున్నారు. అలా సేకరించిన మొత్తాన్ని రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి పెట్టుకున్నారు. ఇక మూడవ సంవత్సరం చూస్తే భూకుంభకోణాలు విచ్చలవిడిగా జరిగాయి. ఎక్కడ భూమి ఉంటే అక్కడ కబ్జా చేయడం జరిగింది. ఈ విధంగా విచ్చలవిడిగా ల్యాండ్ మాఫియాతో ఏకమై భూకుంభకోణాలు చేశారు. నిన్న అసెంబ్లీలో ముఖ్యమంత్రిగారు భూ కుంభకోణాల మీద న్యాయవిచారణ కూడా జరుపుతామని చెప్పారు. డిపెప్‌లో జరిగిన అవినీతి గురించి విచారణ జరుపుతామన్నారు. రఘురాం సిమెంట్స్‌కు కేటాయించిన భూములగురించి విచారణ జరుపుతామన్నారు. ఈ విధంగా ఎన్నో అవినీతి కార్యక్రమాలు, అక్రమాలు జరిగినాయని మీ దృష్టికి తెస్తున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, మీరు సభా సాంప్రదాయలగురించి చెబుతున్నారు. చట్ట సభలో సాంప్రదాయలగురించి చెబుతున్నారు. గత అసెంబ్లీలో అదిలాబాదు జిల్లాలో ఐఐటీ స్థాపించాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. మరి ఆ తీర్మానం ఇప్పుడేమైనది. సంప్రదాయమం ఏమైంది? ఆదిలాబాద్ జిల్లాలో ఐఐటీ ఎందుకు పెట్టకుండా ఇప్పుడు మెదక్ జిల్లాలో ఎందుకు పెడుతున్నారని అడుగుతున్నాను. కేవలం కొద్ది మంది వ్యక్తుల ప్రయోజనాలకోసం, వారి స్వార్థంకోసం, వారికి మేలు చేయాలని చేస్తున్నారు. అసెంబ్లీలో చేసిన తీర్మానానికి విరుద్ధంగా ఐఐటీని మార్చడంలో అంతర్యం ఏమిటి? కావున మనం ఈ విషయాన్ని గమనించాలి. చట్టసభలను గౌరవించాలి, మనం తీసుకున్న నిర్ణయాలను మనం కట్టుబడి ఉండాలి. పేదవాడికి కావలసిన అవసరాలు తీర్చాలి. ప్రజలకిచ్చిన వాగ్దానాలను, హామీలను నెరవేర్చాలని నేను ఈ సందర్భంగా మీకందరికీ మనవిచేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ః యాదగిరిగారూ, తొందరగా ముగించండి.

శ్రీ పి.యాదగిరిః అధ్యక్షా, మరొక రెండు నిమిషాలు కేటాయించమని కోరుతున్నాను. దయచేసి అంతరాయం కలిగించవద్దు. మీరు చూస్తునే ఉన్నారు. ఎవరు మాట్లాడుతున్నప్పుడైనా నేను ఎవరికీ అంతరాయం కలిగించలేదు. ఎవరు మాట్లాడుతున్న సందర్భంలోనైనా నేను మధ్యలోకి రాలేదు.

ఉ 11.20

మా నాయకుడి మీద మీరు ఎన్నో చెప్పారు.

(అంతరాయం)

వారు మాట్లాడుతుంటే మేము మధ్యలో రాలేదు.

CHAIRMAN: You try to complete it.

శ్రీ పి. యాదగిరి:- నిన్న నాగేశ్వర రావు గారు చెప్పారు.  తాగడానికి మంచినీళ్లు లేవు.  వ్యవసాయానికి మంచినీళ్లు లేవు అని చెప్పారు.  ఇది వాస్తవం.

(అంతరాయం)

ప్రాజెక్టులు మేము వద్దు అనడం లేదు. లక్షల కోట్ల రూపాయలు అందులో మిగిల్చుకున్నారు.

CHAIRMAN   Your time is over.  I have given you enough time.  Please try to complete.

(వ్యవసాయం గురించి మీకు మాట్లాడడానికి అర్హత లేదని అంటూ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచీ అంతరాయం)

CHAIRMAN: Please resume your seat.  Mr. Nageswara Rao I am replying. Please take your seat.  Mr. Yadagiri  try to complete.

శ్రీ పి. యాదగిరి:- ఒకసారి జార్జ్ ఫెర్నాండజ్ గారు అన్నారు.

گاؤں گاؤں کے لوگ کہہ رہے ہیں کہ پینے کا پانی نہیں ملتا ۔

అదే విధంగా ఇవ్వాళ తాగడానికి మంచి నీళ్లు లేవు.  వ్యవసాయానికి నీళ్లు లేవు.

డా. కె. నాగేశ్వర రావు:- అధ్యక్షా, ఇది సంప్రదాయం కాదు.

(అంతరాయం)

CHAIRMAN: Please close it.

శ్రీ పి. యాదగిరి:- మాకు పదవులు అవసరం లేదు.  ఈ కౌన్సిల్‌లో ఉన్నంత కాలం ప్రతిపక్షంగా మా బాధ్యతను నిర్వర్తిస్తాము.  అన్యాయాలను, అక్రమాలను అడ్డుకుంటాము. అవినీతిని అడ్డుకుంటాము.  మా పార్టీ తరఫున ఈ కౌన్సిల్ ఉన్నంత కాలం ప్రతిపక్షంగా మా బాధ్యతను నిర్వర్తిస్తాము.

(Interruptions)

CHAIRMAN: No comment.

శ్రీ పి. యాదగిరి:- అధ్యక్షా, ఈనాడు సగటు మానవుడికి, పేదవాడికి కావలసిన కనీస అవసరాలు అందించేలా ఈ ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

శ్రీ పి. గోవర్ధన్ రెడ్డి:– మేము చేస్తూనే ఉన్నాము.

శ్రీ పి. యాదగిరి:– ఏవైతే అక్రమాలు, అవినీతి కార్యక్రమాలు జరుగుతున్నాయి అని తన దృష్టికి రాగానే చర్యలు తీసుకుంటున్నామని ఎంక్వయిరీ వేస్తున్నామని ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు. చాలా సంతోషం.

శ్రీ వి. బాల సుబ్రమణ్యం:– అధ్యక్షా, నేను ఉదయం నుంచీ అడుగుతున్నాను. నాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

శ్రీ పి. యాదగిరి:– ముఖ్యమంత్రి గారిని అభినందిస్తున్నాను. వారి దృష్టికి రాగానే కమిషన్ వేస్తాము న్నారు. నేను దానిని కాదనడం లేదు. కాకపోతే ఆ పరిస్థితి రాకుండా చూసుకోండి అని నేను మనవి చేస్తు న్నాను. ముఖ్యమంత్రి గారు ఈ మూడింటి మీద న్యాయవిచారణ చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తు న్నాను.

శ్రీ ఆర్. గోపీనాథ్:– అధ్యక్షా, నేను మాట్లాడేముందు ఒక చిన్న *విషయం మీకు మనవి చేస్తున్నాను.* ఇది పెద్దల సభ అని చెబుతున్నారు. ఒకరు మాట్లాడిన తరువాత మరొకరు మాట్లాడితే బాగుంటుంది. ఏదైనా మాట్లాడాలనుకుంటే, ఇప్పుడు ఉండే విషయాలు మాట్లాడాలి కానీ 25 సంవత్సరాల క్రితం జరిగిన విషయాలు మాట్లాడడం బాగుండదు.

జలయజ్ఞం గురించి మాట్లాడారు. వారు దాదాపు 17 సంవత్సరాలు పరిపాలించారు. 17 సంవత్సరా లలో ఎన్ని ప్రాజెక్టులు కట్టారు? దేనికి ఎంత ఖర్చు పెట్టారు అని ఒకసారి ఆలోచన చేయాలి. జలయజ్ఞం గురించి మన రాష్ట్రంలో 30 లక్షల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. అధ్యక్షా, మన పక్క రాష్ట్రం గురించి కూడా నాకు బాగా తెలుసు. పక్క రాష్ట్రం అయిన తమిళనాడులో ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టలేదు. అదే విధంగా మధ్యాహ్న భోజన పథకం గురించి మాట్లాడారు. తమళినాడులో కూడా ఏమీ ఖర్చు పెట్టలేదు. నేను అక్కడి న్యూస్ చూస్తుంటాను. ఇక్కడి న్యూస్ చూస్తుంటాను కాబట్టి నాకు బాగా తెలుసు. కాబట్టి చెప్పవ లసిన బాధ్యత మా పైన ఉంది. అదే విధంగా రేషన్ కార్డుల గురించి చెప్పారు. 15 సంవత్సరాలుగా వారు ఏమి చేశారు? ఒక గ్రామంలో కొత్తగా ఒక రేషన్ కార్డు మంజూరు కావాలంటే రేషన్ కార్డు ఉన్నవారు ఎవరైనా చని పోతే వారి స్థానంలో ఇంకో రేషన్ కార్డు ఇచ్చే పరిస్థితి ఉండేది. మేము ఎన్నో గ్రామాలు పోయి చూశాము. ఎవ రైనా చచ్చిపోతేనే ఇంకో కొత్త కార్డు ఇస్తామని చెప్పేవారు. ఈ పరిస్థితి మారిపోయి ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక కోటి 86 లక్షల కార్డులు ఇచ్చారు. ఇది పెద్ద విషయం. అయితే ఈ విధంగా ఏ రాష్ట్రంలో ఇవ్వ లేదు. కోటి 86 లక్షల రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత భారత దేశంలో మన రాష్ట్రానికే దక్కుతుంది. ఇది మీరు ఒకసారి ఆలోచన చేయాలి. ఇందిరమ్మ పథకం క్రింద మూడు సంవత్సరాలుగా 18 లక్షల ఇళ్లు ఇచ్చారు. ఈ సంవత్సరం మటుకు 18 లక్షల ఇళ్లు ఇచ్చినారు. ఇది చిన్న *విషయం కాదు. వారు అప్పుడు 17 సంవత్సరా లలో సాధించిన ప్రగతి ఈ మూడు సంవత్సరాలలో చేశాము. మీరు ముఖ్యంగా ఆలోచన చేయాలి. టైమ్ కూడా* వచ్చింది. ముఖ్యమంత్రి గారి దగ్గర అ కాలంలో జీపు ఉందా? బల్బు లేదు. లైటు లేదు వెంటనే తేవడానికి. ఖచ్చితంగా వారు 17 సంవత్సరాలలో చేసిన దానికంటే ఎక్కువే చేస్తారు. డ్వాక్రా మహిళలు బాధప డుతున్నారని పావలా రుణం అని చెప్పారు. వారు 17 సంవత్సరాలలో ఇచ్చింది 300 కోట్ల రూపాయలైతే ఈ

మూడు సంవత్సరాలలో మీరు ఇచ్చింది మూడు వేల కోట్లు ఇచ్చారు. లా అండ్ ఆర్డర్ సిట్యుయేషన్ గురించి చెప్పారు. మా *తూరు జిల్లాలో ఇంతకు ముందు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నా మీదనే తప్పుడు కేసులు బనాయించారు. దాదాపు 12 కేసులు బనాయించారు. నేను అలాంటివాడిన కాదు. లా అండ్ ఆర్డర్ గురిం* చి మాట్లాడాలంటే మాకు తెలుసు. ఇంకో ముఖ్యమైన విషయం ఉంది. ఈ కౌన్సిల్ రావాలని వారెవరూ కోరుకోలేదు. కౌన్సిల్ ఉండాలా లేదా అని వారు నిర్ణయించేది కాదు. ఎందుకంటే వాళ్ల నాయకులు చెబుతారు కాబట్టి వారు ఆ మాట చెబుతారు. వాళ్లు పదవిలోకి వచ్చేది లేదు. ఈ కౌన్సిల్ పోయేది లేదు. మేము కూడా చెప్పాము 2009 ఎలక్షన్స్‌లో కాంటెస్ట్ చేస్తాము. మేము రావాలా, ఇక్కడ కూర్చోవాలా అనేది ప్రజలు నిర్ణయిస్తారు. వేరే నాయకులు మాట్లాడుతున్నారు. కాబట్టి చెప్పవలసిన బాధ్యత మా పైన ఉంది. ఖచ్చితంగా *తూరు జిల్లాలో 14 స్థానాలు మేము గెలుస్తామని చెప్పాను. మేము వేరే జిల్లా గురించి* మాట్లాడ లేదు. మా జిల్లా గురించి ఖచ్చితంగా తెలుసు కాబట్టి చెబుతున్నాను. నేను ఎప్పుడూ ఒకే పార్టీలో పని చేశాను. మేము మేము కొట్లాడుకుని వేరే పార్టీని గెలిపిస్తాము తప్ప వేరే పార్టీలోకి మారేది లేదని తెలియజేస్తున్నాను.

CHAIRMAN: Please complete.

(Interruptions)

CHAIRMAN: Basava Punnaiah garu, I will also call you. Why are you commenting? Did not I call you yesterday?

SRI V. BALASUBRAHMANYAM:[Prakasam, Nellore and Chittoor] This is the first time I am speaking. అధ్యక్షా, 1973 లో తమిళనాడు శాసన మండలి గురించి సుప్రీంకోర్టు ఒక జడ్జి మెంట్ ఇచ్చింది. The Member of the Legislative Council reflects the plurality. అనేది ఆ జడ్జి మెంట్ సారాంశం. అంటే శాసనమండలి సమగ్రతకు ప్రతిబింబంగా ఉండాలి. శాసన మండలి సభ్యులు ఒక పార్టీకి, ఒక విధానానికి లేదాఅంశానికి ఒక ఏరియాకి పరిమితం కాకుండా అతడు కానీ ఆమె కానీ ఒక సమగ్ర మైన దృక్పథంతో మాట్లాడాలి. ఆ రూపాన ప్రతిబింబించాలి అని ఆ జడ్జిమెంట్ యొక్క సారాంశం. ఈ విధంగానే ఈ శాసనమండలి ఉంటుందనీ, ఉండాలనీ మా బోటి వారం బయట సామాజిక ఉద్యమాల్లో, జన విజ్ఞాన వేదికలలో పనిచేసిన వాళ్లం ఇందులోకి వచ్చాం. రెండు సంవత్సరాలు ఉంటామో, నాలుగు సంవత్సరాలు ఉంటామో, ఆరు సంవత్సరాలు ఉంటామో తెలియదు దారి తప్పకుండా మమ్ములను నడిపించమని మిమ్ము లను కోరుతున్నాము.

ఉ. 11.30

ఇది చాలా కీలకాంశం . పెద్ద పెద్ద రాజకీయ ఉపన్యాసాలు, పండిత చర్చలు , పరదూషణలు, ప్రశంసలు కాకుండా విధానపరమైన అంశాల మీద వైవిధ్యం ప్రతిబింబించడం తప్ప వైరుధ్యం అంగీకరించే విధంగా ఈ శాసనమండలి జరగాలని, ఆవిధంగా జరగడానికి మేము సామాజిక ఉద్యమాలకు బయట ప్రాతినిధ్యం వహించిన దానికి అనుగుణంగా యిక్కడ వ్యవహరిస్తామని మనవి చేస్తున్నాను. ఈ మాటలు మాట్లాడడానికి అవకాశం యిచ్చినందుకు మీకు నా ధన్యవాదాలు. గవర్నర్ గారి ప్రసంగానికి సంబంధించినంతవరకు ఎక్కువ మాట్లాడడానికి మాకు అవకాశం యివ్వలేదు. ఒక్క అంశం మాత్రం ప్రస్తావించదలచాను. ఈ రాష్ట్రంలో పెద్ద ఎత్తున సారా వ్యతిరేకోద్యమం జరిగినప్పుడు దానికి మేము నాయకత్వం వహించాము. ఇటువంటి చట్ట సభలోనే మేము వ్రాసిన పుస్తకాలు సాక్షాత్తు ముఖ్యమంత్రి చేత్తో పట్టుకొని ' ఎవరు ఈ పుస్తకాలు వ్రాశారు?

ఎవరు ఉద్యమాలు తెచ్చారు అని ఆ రకమైన అప్రకటిత నిషేధానికి రచనలు గురియైన సందర్భం మా కళ్లముందు మెదులుతోంది. జలయజ్ఞానికి ప్రభుత్వం రు. 13 వేల కోట్లు పెట్టిందన్న ఆనందం ఒక వైపు, రు. 12 వేల కోట్ల మద్యం ఆంధ్రప్రదేశ్ ప్రజలు త్రాగుతున్నారనేది మరొకవైపు గుర్తుకు వస్తే చాలా బాధగా వుంది అధ్యక్షా. ఈ వైరుధ్యం ఎలా అంగీకరిస్తారు? ఆనాడు సారా వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్న మహిళలను పాజిటివ్ ఛానల్‌కు మళ్లించాలని పొదుపు రూపంలో తెచ్చారు. ఆరోజు మేము కూడా భాగస్వాములం . నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డి పాలెంలో మొట్టమొదటి పొదుపు గ్రూప్ ఏర్పడినప్పుడు నేను హాజరైనాను. ఈరోజు పొదుపు గ్రూప్స్ పరిస్థితి ఏమిటి? అప్పుడు ఉద్యమంలో పాల్గొన్న మహిళలు యిప్పుడు లేరు. ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయడానికో, లే నట్లయితే పావలా వడ్డీ కోసం ప్రాకులాడడానికి మార్చారు. మహిళా సాధికారత అక్కడ వుంటుందని ఆ రోజు ఎక్స్‌పెక్ట్ చేశాము, ఈ రోజు ఆ పరిస్థితి లేదు. ఇవన్నీ క్రమానుగతంగా వస్తున్న పరిణామాలు. అలాగే ఈనాడు విద్యా రంగానికి సంబంధించి సంక్షోభం ఏర్పడింది. మేము క్లోజ్‌గా అసోసియేట్ అయినాము. 1995లో డిపెప్ ప్రారంభమైనప్పుడు రాజస్థాన్‌లోని శిక్షాకార్ ప్రాజెక్ట్ మోడల్ అని చెప్పారు. నేను స్వయంగా రాజస్థాన్ వెళ్లి 14 రోజులు వుండి ఆయొక్క శిక్షాకార్ సంక్షేమ ప్రాజెక్ట్‌ను చూశాను. మొత్తం భారతదేశంలోనే అత్యుత్తమ సామాజిక విధానాలను , విద్యా విధానాలను ఒకచోట చేర్చి అద్భుతమైన ప్రగతిని రాజస్థాన్ ఆనాడు సాధించింది. కానీ యిక్కడికి వచ్చేవరకు డిపెప్, ఆ తరువాత వచ్చిన సర్వ శిక్షా అభియాన్ విద్యా వ్యవస్థకు పార్లల్ వ్యవస్థగా మారి కూర్చున్నాయి. ఈనాడు ప్రతి జిల్లాలో డిఇవోకు పోటీగా ఎపిసి, యంఆర్‌పిలు పార్లల్ వ్యవస్థను నిర్మించి తమ యిష్టారాజ్యంగా వ్యవహరించడానికి డిపెప్ అవకాశం యిచ్చింది. ఎకాడమిక్ వ్యవస్థకు బదులు ఆర్థిక వ్యవహారాలు ముందుకు వచ్చాయి. ప్రభుత్వం స్వంతగా నడపవలసిన కార్యక్రమాలకు బదులు స్వచ్ఛంద సంస్థలకు ధారాదత్తం చేసే కొత్త ప్రక్రియ ఆంధ్ర దేశంలో డిపెప్ తీసుకువచ్చింది. మీరేమి చదువు చెబుతారు, ప్రయోగాలు చేస్తారు అనే దానికంటే ఎంత డబ్బును ఎంత త్వరగా ఖర్చు చేస్తారనే కాడికి వచ్చింది. అఖరికి డిపెప్ అధికారులు విద్యారంగంలో పనిచేసేవారైతే చదువు చెప్పడం వస్తుంది కాని, లెక్కలు చెప్పడం రాదని చెప్పి విద్యారంగం వారిని తగ్గించి ఎపిసిలుగా , యితర అధికారులుగా రకరకాల డిపార్ట్‌మెంట్స్ నుండి తీసుకువచ్చి ' త్వరగా బిల్స్ తెండి. త్వరగా బిల్స్ తెస్తే గొప్ప ' అనే విధానంగా వ్యవహరించడం వల్ల ఈనాడు డిపెప్ ఈ దుస్థితికి పోవడం జరిగింది. ఈ పరిస్థితులు రావడంతోబాటు డిపెప్ సాధించిన మరొక బాధాకరమైన అంశం వుంది. నేను తమిళనాడు, కేరళ, కర్నాటక రాష్ట్రాలకు సంబంధించిన ప్రాథమిక విద్యాసంస్థలను, ఆంధ్రప్రదేశ్ విద్యాసంస్థలను గురించి తులనాత్మకంగా అధ్యయనం చేసిన వ్యక్తిగా చెబుతున్నాను. ఆంధ్రప్రదేశ్‌లోని స్కూల్స్ దాదాపు 20, 15 మంది లోపు విద్యార్థులు వుండే స్కూల్స్ 30, 35 శాతం విద్యార్థులు వుండే స్కూల్స్‌గా మారిపోయాయి. భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఈ పరిస్థితి లేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని స్కూల్ నాన్‌ఫార్మల్ స్కూల్స్‌గా మారి రేపో మాపో మూతపడబోతున్నాయి. ఆ పరిస్థితికి భిన్నంగా తమిళనాడులోని డిపెప్ ఎలా ఖర్చు చేసిందో చూడండి . ప్రతి పాఠశాలలో కనీసం ఫైవ్ రూమ్స్, ఫైవ్ టీచర్స్, ఫైవ్ క్లాసెస్ వుండే విధంగా దానికి మరింత యిన్‌ఫ్రాస్ట్రక్చర్ సమకూరే విధంగా తమిళనాడు ప్రభుత్వం చర్యలు తీసుకుంటే దానికి భిన్నంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముక్కలు ముక్కలు చేసి ఒక్కొక్క పంచాయతీలో ఏర్పాటు చేసింది. ' వుండి' పంచాయతీలో 14 పాఠశాలలు పెడితే హరిజనులకు హరిజన పాఠశాల, గిరిజనులకు గిరిజన పాఠశాల, ఆ పక్క ఒకటి, ఈ పక్క ఒకటి పాఠశాలలు పెట్టింది. సాక్షాత్తు మానవ వనరుల శాఖ, యన్‌సిఇఆర్‌టి దీనిపై వ్యాఖ్యలు చేసింది. ' యాక్సెస్ ' అనే పేరు మీరు టెక్నికల్‌గా ఉపయోగించడం వల్ల ఈ పరిస్థితి వచ్చింది. ఈ స్కూల్స్ బ్రతకటం కష్టం అనే మాట చెప్పవలసిన పరిస్థితికి నెట్టబడ్డాము.

( బెల్ )

కాబట్టి గవర్నర్ ప్రసంగంలో ఈ అంశాలు లేకపోవడం నాకు బాధగా వుంది. ప్రాజెక్టులను గురించి, ప్యాకేజెస్ గురించి , క్యాంపెయిన్స్ గురించి చెప్పడం కాదు. మౌలిక వసతులు ఏమి కల్పిస్తున్నారు? దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో పెట్టుకొని స్ట్రక్చర్స్ ఎంత స్ట్రెంగ్తెన్ చేస్తున్నారు అనేది విద్యా రంగానికి సంబంధించింది లేదు. ఆరోగ్య రంగానికి సంబంధించింది లేదు. సామాజిక అంశాలకు సంబంధించి యిందులో లేదని నేను అభిప్రాయపడుతున్నాను. దీనికి తగినట్లుగా గవర్నర్ గారి ప్రసంగం వుండాలని మేము కోరుతున్నాము. చిట్ట చివరిగా ఒక్క మాట. మేము గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సిలం ఎనిమిది మందిమి వున్నాము. ఒక లక్షా 40 వేలు, 1 లక్షా 60 వేల మంది ఓటర్స్ వుంటే , లక్షా 20 వేల మంది దాకాఓటు వేస్తే యిక్కడకు వచ్చిన వారము మేము. అగ్ని పరీక్షలను అద్భుతంగా ఎదుర్కొని వచ్చిన వారము. టీచర్ ఎంఎల్‌సీలకు వున్న స్థానం, ఇతర రాజకీయ పార్టీలకు చెందిన ఎంఎల్‌సీలకు వున్న స్థానం మాకు యివ్వకుండా ఓటర్ల చేత ఎన్నుకోబడిన మమ్ములను కొంత శీతకన్నుతో చూస్తున్నట్లుగా అనిపిస్తోంది. దయచేసి వివక్ష లేకుండా చూడవలసిందిగా కోరుతున్నాను. ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఆర్. రత్నకుమారి: అధ్యక్షా, ఈ సభలో మాట్లాడడానికి ప్రప్రథమంగా నాకు అవకాశం యిచ్చినందుకు సభాపూర్వకంగా తమకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రాష్ట్ర గవర్నర్ గారు ఉభయ సభలను వుద్దేశించి మాట్లాడుతూ, రెండు సభలు రెండు కళ్ల లాంటివి అని చెప్పారు. అలాగే దిగువ సభలో చట్టాలు, తీర్మానాలు చేసినప్పుడు ఎగువ సభలో కూడా చర్చించి న్యాయం చేకూర్చవలసి వుంటుంది. మేధావులు, నిష్ణాతులు యిక్కడ వున్నారు కాబట్టి యింకా మేలైన చర్చలు జరిగే అవకాశం వుంది. మనం ఏదయినా మాట్లాడినప్పుడు మరొకసారి ఆలోచించి చెప్పండని అంటూ వుంటాము. దిగువ సభలో చట్టాలు, శాసనాలు, తీర్మానాలు అయ్యేముందు ఎగువ సభలో చర్చకు రావడం చాలా అవసరం . అలాగే రాష్ట్ర గవర్నర్ గారి ప్రసంగంలో రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ప్రతిష్టాత్మకమైన జలయజ్ఞం, వ్యవసాయ రంగ పరిరక్షణ చరిత్రలో సువర్ణ అధ్యాయంగా నిలిచిపోతుంది. లక్షల ఎకరాల భూమికి సాగునీరు , కోట్లాది మందికి త్రాగునీరు అందించే ఆధునిక దేవాలయాలుగా సృష్టించిన శిల్పిగా ముఖ్యమంత్రి భవిష్యత్తులో తరతరాలుగా కొనియాడబడతారు. ప్రాజెక్టుల వల్ల ఉత్పన్నం అయ్యే సమస్యలలో ప్రధాన సమస్య నిర్వాసితుల సమస్య. భారీ ప్రాజెక్టులు నిర్మించే ముందు ప్రధానంగా ఎదుర్కునే సమస్య నిర్వాసితుల సమస్య. నిర్వాసితుల కోసం వివిధ ప్యాకేజెస్ రిలీజ్ చేస్తున్నారు. కానీ ఆ ప్యాకేజెస్ నేరుగా ప్రజలకు అందడం లేదు. ఆ ప్యాకేజెస్ వల్ల వారు సంతృప్తిపడుతున్నారు గాని ఆ ప్రయోజనాలు నేరుగా ప్రజలకు అందకపోవడం వల్ల వారిలో అసంతృప్తి వుంది. ప్రభుత్వం నేరుగా పాల్గొనలేదు కాబట్టి ప్రజా ప్రతినిధులు ఆ ప్యాకేజెస్ సక్రమంగా ప్రజలకు అందుతున్నదీ లేనిదీ చూసి ప్రభుత్వానికి తమ వంతు సహకారం అందించవలసి వుంటుంది. అలాగే ' ఆరోగ్యశ్రీ' పథకం ద్వారా ప్రజా ఆరోగ్య పరిరక్షణను చేపట్టి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడంలో మన రాష్ట్రప్రభుత్వం తనయొక్క తిరుగులేని నిబద్ధతను చాటుకుంటోంది.

ఉ.11.40

ఆరోగ్య, వ్యవసాయ రంగాల్లో అమలు చేస్తున్న సంక్షేమాలు లక్ష్యంగా సాగుతున్నాయని ప్రజల ప్రగాఢమైన విశ్వాసం. ప్రభుత్వం బలహీన వర్గాల ఆర్థిక, రాజకీయ పురోగతికి ధ్యేయంగా పనిచేస్తూ, శాసనమండలికి అట్టడుగువర్గాలకు కూడా సముచిత స్థానం ఇస్తున్నది అనడానికి నిదర్శనం అట్టడుగు వర్గం

నుండి, బి.సి. మహిళా రిజర్వేషన్ ద్వారా నాకు కౌన్సిల్‌కు సీటు ఇవ్వడమే. ఆ అవకాశం ఇచ్చినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ చుక్కా రామయ్య :(వరంగల్, ఖమ్మం అండ్ నల్గొండ) అధ్యక్షా, లెజిస్లేటివ్ కౌన్సిల్‌ను రివైవ్ చేసినందుకు అభినందనలు. ఏ విధంగా అయితే మీరు మ్యానిఫెస్టోలోని ఒక్కొక్క అంశాన్ని అమలుచేస్తున్నారో, అదే విధంగా మీ మ్యానిఫెస్టోలో తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన చాలా ఇష్యూస్ ఉన్నాయి. వాటిని కూడా మీరు త్వరలోనే అమలుచేస్తారని ఆశిస్తున్నాను.

రెండవ పాయింట్, అధ్యక్షా, నాకు 80 సంవత్సరాలు. నేను 1946లో ఆంధ్ర మహాసభ ఉద్యమంలో పాల్గొన్నవాడిని. ఆ విధంగా పాల్గొన్న మనిషిగా మీకు చెపుతున్నాను--ఆంధ్రప్రదేశ్ ఏర్పడినపుడే అనుమానాలు వ్యక్తమయ్యాయి. కొన్ని సంవత్సరాల తర్వాత ఆ అనుమానాలు దేనికి దారితీసియో మీరు ఇక్కడ చూస్తూనే ఉన్నారు. క్రమంగా అది అసంతృప్తికి దారి తీసింది. ఆ అసంతృప్తి క్రమంగా తాము నిర్లక్ష్యానికి గురవుతున్నామనే భావన ప్రజల్లో ఏర్పడింది. దీనిని మనం ఇంకా కొనసాగించాలా? దీనిపైన అధ్యయనం చేసి, ఎందుకు ఈ ప్రాంతంలో ఇంత అసంతృప్తి ఉంది, నిర్లక్ష్యానికి గురవుతున్నామనే భావన ప్రజల్లో ఎందుకు ఉన్నది అనే అంశాలపైన అధ్యయనం చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. ప్రభుత్వాలపైన కూడా ఉన్నదని నేను మనవి చేస్తున్నాను. ప్రధానంగా ఇంటిగ్రేషన్ జరగడం లేదని నేను మీతో రిక్వెస్టు చేస్తున్నాను. ఇంటిగ్రేషన్ జరగలేదు కాబట్టే మీరు చేస్తున్న డెవలప్‌మెంట్ ప్రజల్లోకి చొచ్చుకొనిలేకపోతున్నది. నేను నా నియోజకవర్గంలోని ఒక్కొక్క ఊరు తిరుగుతుంటే, ప్రజల్లో ఇంకా ఆ ఆవేదనే కనపడుతున్నది. ప్రభుత్వం ఇప్పటికైనా ఈ ప్రాంతంలో ఉన్న అసంతృప్తిని, నిర్లక్ష్యానికి గురవుతున్నామనే భావనను తొలగించవలసిన అవసరం ఉన్నది. గవర్నర్ అడ్రస్ ఈ అంశం ఎందుకు చూడదలచుకోలేదో కూడా నేను మీ దృష్టికి తీసుకుని రాదలిచాను.

మూడవ పాయింట్. అధ్యక్షా, మీరు ఐ.టి. రంగం గురించి నాలుగు ప్రపోజల్స్ పెట్టారు. అయితే ఐ.టి. రంగాన్ని మనం కేవలం ఒక డైమన్షన్‌లోనే చూస్తున్నాము. ఐ.టి. రంగానికి ఒక్క డైమన్షనే లేదు. ఐ.టి. రంగానికి ప్రొడక్షన్ యొక్క డైమన్షన్స్ కూడా ఉన్నాయని మీతో రిక్వెస్టు చేస్తున్నాను. మన ప్రక్కన ఉన్న తమిళనాడులో అగ్రికల్చర్ సెక్టార్‌లోనూ, ప్రొడక్షన్ సెక్టార్‌లోనూ దాన్ని ఉపయోగిస్తున్నారు. మాస్ స్కేల్‌లో జాబ్స్ వచ్చే అవకాశాలున్నాయి. కేవలం మీరు కమ్యూనికేషన్ రంగంపైనే కాన్‌సన్‌ట్రేషన్ చేస్తున్నారు. చేస్తున్నందుకు నేను అభినందనలు తెలియచేస్తున్నాను. అయితే దాన్ని మనం కేవలం 10 శాతం వరకే తీసుకుని రాగల్గుతున్నాము. ప్రొడక్షన్ సెక్టార్ మీద మనం దృష్టిని కేంద్రీకరిస్తే, సర్వీస్ సెక్టార్ కన్నా రెండింతలు ఉద్యోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

నాల్గవ పాయింట్. మీరు జవహర్ నాలెడ్జ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. కాని కమ్యూనికేషన్ స్కిల్స్ మీరు పెంచుతున్నారా అని అడుగుతున్నాను. వీటితోపాటు మన ప్రాంతంలో ఎన్నో పాలిటెక్నిక్స్ ఉన్నాయి. వాటిలోని ఎక్విప్‌మెంట్ చాలా విలువైనది. కాని వాటిని ఉపయోగించుకోలేక అనవసరంగా మూలపడి ఉంటున్నాయి. అదే పాలిటెక్నిక్స్‌ను మనం ఉపయోగించుకోగల్గితే, ప్రొడక్షన్ సెంటర్స్‌ల్లో కూడా మనం రాణించగల్గుతాము. ప్రభుత్వం ఆ సెంటర్లను ఉపయోగించుకుని, ప్రొడక్షన్ సెక్టార్‌ను ఉపయోగించుకుని, టెక్నాలజీని ఉపయోగించుకుంటే మన గ్రామాల్లో మూతపడిన ఇండస్ట్రీస్ తిరిగి తెరుచుకునే అవకాశం

ఉంటుందని మనవి చేయదలచుకున్నాను. అధ్యక్షా, చాలా దేశాల్లో చదువుల విషయంలో చాలా మార్పులు చోటు చేసుకుంటున్నాయి. అయితే మనం కాలదోషం పట్టిన చదువులు చదువుతున్నాము. క్లాస్‌లో మనం సైన్స్ అంటున్నాము కాని, సైన్స్‌కు టెక్నాలజీకి సంబంధం లేదనే విషయాన్ని మనం గమనించడం లేదు. ఈ రోజుల్లో టెక్నాలజీ అండ్ సైన్స్ అంటున్నారు. కాబట్టి కనీసం వచ్చే సంవత్సరం నుండి అయినా టెక్నాలజీ అండ్ సైన్స్ అనే దానిని హైస్కూల్ స్థాయి నుండి మీరు ఆరంభిస్తే చాలా బాగుంటుదని మీకు మనవి చేయదలచుకున్నాను.

అధ్యక్షా, ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాల్ని అభివృద్ధి చేస్తున్నందుకు ముఖ్యంగా ముఖ్యమంత్రిగారికి అభినందనలు తెలుపుతున్నాను. కాని మా తెలంగాణలో కూడా వెనుకబడిన ప్రాంతాలున్నాయి. మీరు కరీంనగర్‌లో ఇంజనీరింగ్ కాలేజ్ పెడతామని చెప్పారు. కాని కడప జిల్లాలోని పులివెందులో ఇప్పటికే ఇంజనీరింగ్ కాలేజ్ ఆరంభమయింది. ఒక బ్యాచ్ కూడా అయిపోయింది. కాని కరీంనగర్ గురించి ఇప్పటి వరకు మీరు ఆలోచించలేదు. స్థల నిర్ణయం కూడా ఇప్పటి వరకు జరగలేదు. మూడు ప్రాంతాల్లో ఒకే విధమైన డెవలప్‌మెంట్ జరిగితే మేము ఎటువంటి వివక్షతకు గురికావడం లేదనే భావన ప్రజల్లో ఏర్పడుతుంది. కాబట్టి దయచేసి ఏ ప్రాజక్టును చేపట్టినా simultaneous గా అన్ని ప్రాంతాల్ని కూడా ఒకే విధంగా మీరు డెవలప్ చేస్తే బాగుంటుందని మీ ద్వారా ప్రభుత్వాన్ని రిక్వెస్టు చేస్తున్నాను.

(బెల్ )

అధ్యక్షా, మనం ఏదో సాధించామని అనుకుంటున్నాము. కాని అక్షరాస్యతలో చూస్తే, మన తర్వాత అభివృద్ధి చెందిన దేశాలు నూటికి నూరు శాతం అక్షరాస్యతను సాధించాయి. ఇప్పటి వరకు మనం తీసుకుని వచ్చిన ఫండ్స్‌నే దుర్వినియోగం చేసుకుంటున్నాము. ఇప్పటివరకు సర్వ శిక్షా అభియాన్‌కు ఎంత డబ్బు వచ్చింది, దేనికి ఎంత మేరకు ఖర్చు పెట్టారు అనే వివరాలు కౌన్సిల్‌కు తెలియచేయలేదు. ఎవరో గలాభా చేశారు అనే దాని కన్నా , వచ్చిన డబ్బు ఏ విధంగా దేనికెంత ఖర్చు అయిందో చెప్పితే బాగుంటుందని మీ ద్వారా ప్రభుత్వాన్ని రిక్వెస్టు చేస్తున్నాను.

అధ్యక్షా, ఇంకొక పాయింట్. నేను చాలా ఆశ్రమ పాఠశాలలు తిరిగాను. ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులు చాలా మటుకు కిందనే కూర్చొంటున్నారు. అయితే సంపన్న కుంటుంబాల నుండి వచ్చిన పిల్లల్ని కుర్చీల మీద, బెంచీల మీద కూర్చొబెడుతున్నాము. కింద కూర్చొన్న మాత్రన తప్పు లేదు. కాని పిల్లల్లో తేడాలు చూపించకూడదు. మేము లంబాడ కుటుంబాల నుండి వచ్చాము, లేదూ, ట్రైబల్ ఏరియా నుండి వచ్చాము కాబట్టి మమ్మల్ని కింద కూర్చొబెట్టారు, పెద్దల కుటుంబాల నుండి వచ్చిన పిల్లల్ని పైన కూర్చోబెట్టారు అనే భావన పిల్లల్లో ఏర్పడుతున్నది. ఇది fraternity ని తీసుకుని వచ్చే లక్షణం కాదు. Constitution లో fraternity ద్వారా చదువు తీసుకునిరాదలిచాము. చిన్నప్పటి నుండే పిల్లల్లో మేము తక్కువ అనే భావన ఏర్పడితే, అది ఇంటిగ్రేషన్‌కు దోహదపడదని మనవి చేస్తున్నాను. నేను సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్‌తో రిక్వెస్టు చేస్తున్నాను--కనీసం వచ్చే సంవత్సరం నుండి అయినా అందరికీ సమానమైన చదువు చెప్పించండి.

చివరగా అధ్యక్షా, ప్రైమరీ ఎడ్యుకేషన్. ఇది నేషనల్ ప్రాబ్లమ్. అన్నీ పార్టీలు కలిసి ప్రైమరీ ఎడ్యుకేషన్‌ను సాధించవలసి ఉంది. ఇందులో మన యూనివర్సిటీల పాత్ర ఎంతైనా ఉంది. ఈ దేశంలో తొమ్మిది యూనివర్సిటీలు ఉన్నాయి అధ్యక్షా. అయితే ఇంతవరకు అక్షరాస్యత సాధించడంలో యూనివర్సిటీల పాత్రే

కనిపించడం లేదు. పొలిటికల్ పార్టీల యొక్క పాత్ర కనిపించడం లేదు. మీరు కూడా నేషనల్ ప్రోగ్రామ్‌గా తీసుకుని, సి.ఎం. అధ్యక్షతన ఒక కమిటీ వేసి ఈ నిర్దిష్ట ప్రోగ్రామ్‌ను ఇంత సమయం లోపల కార్యక్రమం తీసుకోవాలని నిర్ణయం తీసుకుంటే, ఈ రాష్ట్రంలో అక్షరాస్యత పెంపొందే అవకాశం ఉంటుంది. ఇందుకు ఉపాధ్యాయ సంఘాల్ని వాడుకోండి. విద్యార్థుల సంఘాల్ని ఉపయోగించుకోండి. అందరూ కలిసి సమష్టిగా కృషి చేసి నిరక్షరాస్యతను నిర్మూలించేందుకు చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని రిక్వెస్టు చేస్తున్నాను. వచ్చే సమావేశాలకైనా కనీసం 80 శాతం అక్షరాస్యతను సాధించామనే విషయాన్ని తర్వాతి గవర్నర్ ప్రసంగంలో అయినా చెప్పగల్గుతారని ఆశిస్తున్నాను.

చివరగా మీతో నేను కోరేది -- మనం ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్స్ కల్పించామని సంతోషపడుతున్నాము. కాని, ఈ రిజర్వేషన్స్ ఉపయోగించుకునే స్థోమతు వారికి కల్గిస్తలేము అధ్యక్షా. కాబట్టి వారికి లభించే రిజర్వేషన్స్ ఉపయోగించుకునే స్థోమతుకు బిసి, ఎస్సీ, ఎస్టీలను పైకి తీసుకుని రండి. ఆ స్కూల్స్‌ను స్ట్రెంథన్ చేయండి. నా దగ్గర రిపోర్టు ఉంది. ఎస్సీ స్టూడెంట్స్‌ను, బీద స్టూడెంట్స్‌ను మీరు ఏర్పాటు చేయబోయే పబ్లిక్ స్కూల్స్‌ల్లో చేర్పిస్తామంటున్నారు.

ఉ.11.50

ని పైన ఐఐటి ఒక రిపోర్టు సబ్మిట్ చేసింది ప్రభుత్వానికి. శ్రీమంతుల పిల్లలతో, పేద పిల్లలకు ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్సు వస్తుంది. ఈ కాంప్లెక్సు వల్ల వారికి చదువు మీద నమ్మకం పోతుంది. కాటబ్టి ఏ స్థాయిలో ఈక్విటీ తీసుకురావాలో, ఏ స్థాయిలో ఎక్సలెన్సీ తీసుకురావాలో , వీటి మీద ఎన్నో రిపోర్ట్సు వచ్చాయి. వాటినన్నింటినీ ఒకసారి పరిశీలించి, ఏ స్థాయిలో ఎక్సలెన్సీ, ఈక్విటీ తీసుకురావాలో అధ్యయనం చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ నాకిచ్చిన టైములో నేను నా ప్రయత్నం చేశాననుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ఆఖరుగా రఘునాధరెడ్డి గారు. You try to complete within ten minutes.

( పలువురు సభ్యులు తమకు మాట్లాడే అవకాశం కల్పించాలని కోరేరు. )

మిస్టర్ ఛైర్మన్ : రఘునాధరెడ్డి గారూ, పది నిముషాల్లో క్లోజ్ చేయండి. తర్వాత ముఖ్యమంత్రి గారు మాట్లాడతారు. చాలామంది ఉన్నారు. No please. లక్ష్మణరావు గారూ, I have given time to you. Mr. Wilson, I have given enough time to your group. Please. Palle Raghunatha Reddy ten minutes.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : (అనంతపూర్) అధ్యక్షా, తెలుగుదేశం తరపున వైండ్ అప్ చేయడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. మొట్టమొదటిసారిగా మండలి సమావేశం జరిగినపుడు తెలుగుదేశం పార్టీ సభ్యులందరినీ మండలి నుంచి ఎంతో మంది అభ్యర్థించారు. మాకు శాసన మండలి మీద అపారమైన గౌరవం, మీ మీద అచంచల విశ్వాసం ఉన్నాయి. కాని కోట్లాది మందికి ఓ.బి.సి. రిజర్వేషను అనేది ప్రధానమైన సమస్యగా ఉంది ఆ రోజున. రాష్ట్రం బందు జరుపుతోంది. కోట్లాది మందికి సానుభూతితో ధైర్యం తెలపాలనే ఉద్దేశ్యంతో పోయామే తప్ప మాకు సభను అగౌరవపరిచే ఉద్దేశ్యం లేదని మనవి చేస్తున్నాను.

రెండవది, ఇది ప్రధాన ప్రతిపక్షంగా మైండ్ అప్ చేయాలి. పది నిముషాలంటే, సమస్యలు చాలా ఎక్కువ ఉన్నాయి. పద్ధతి ప్రకారమే ప్రసంగిస్తాను. ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు. వారి దృష్టికి తీసుకురావడానికి అవకాశం ఉంటుంది కాబట్టి, నాకు మరి కొంత సమయం ఇవ్వాలని కోరుతూ, సభ్యులకు నా వినతి. ప్రధాన పక్షం ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల గురించి చెప్పడం, ప్రభుత్వాన్ని పొగడటం. అయితే ప్రధానప్రతిపక్షంగా మేము ప్రభుత్వ విధానాలలో లోటుపాట్లను వారికి తెలియజేయడం. తద్వారా ప్రభుత్వం సరైన మార్గంలో నడిచే విధంగా దోహదపడటం. కాబట్టి నేను చేసే సద్విమర్శలను, సలహాలను ప్రధానపక్ష నాయకులు, ఇతర ప్రతిపక్ష సభ్యులు సహృదయంతో తీసుకోవాలని కోరుతున్నాను.

మొదటగా, కాంగ్రెసు పార్టీ అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీ ఇవ్వకుండా, చెప్పిన మాట చెప్పకుండా అనేక రకాలైన వాగ్దానాలతో ప్రజలను బాగా మభ్య పెట్టి, ప్రజలలో లేనిపోని ఆశలను కల్పించి, అధికారంలోకి వచ్చి, 3 ఏళ్లు పూర్తయింది. ఈ 3 ఏళ్లలో ప్రజలకు బాగా అర్థం అయింది, ఇది మాటల ప్రభుత్వమే గాని చేతల ప్రభుత్వం కాదని స్పష్టం అవుతోంది.

ఇంతకు ముందు నెపోలియన్ చక్రవర్తి ఒక మాట చెబుతాడు. ఎవరైతే పొగడ్తలను స్వీకరిస్తాడో ఆయన వినాయకుడు. ఎవరైతే సద్విమర్శలను సహృదయంతో ఆస్వాదిస్తారో వారు నాయకులు. దయచేసి, మీరు నాయకులు కావాలని కోరుతున్నాను.

( అధికార పార్టీ సభ్యుల నుంచి అభ్యంతరాలు)

మీ డ్యూటీ పొగడటం. మా డ్యూటీ విమర్శించేది. మా డ్యూటీ మమ్మల్ని చేసే అవకాశం కల్పించండి. మీరూ విమర్శించండి. మేము బాగా విమర్శించి, ఈ ప్రభుత్వ ప్రగతిని అడ్డుకోవాలనే ఉద్దేశ్యం మాకు లేదు. పోజిటివ్ అప్రోచ్‌తో పోతాము. కొద్దిగా నిజానిజాలు వినాలని కోరుతున్నాను.

( అంతరాయం)

మీరు పెద్దలు. మాకు అందరకూ చెప్పాల్సిన వారు. ఈ రాష్ట్రంలో తీవ్రంగా ఉన్న సమస్య విద్యుత్ సమస్య. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు మంచి స్లోగన్ ఇచ్చారు. మేము ఉచిత విద్యుత్ ఇస్తామని. విద్యుత్‌రంగాన్ని అతి సమర్థవంతంగా నిర్వహిస్తామని. మేము అధికారంలోకి వస్తే, 7 గంటలు కాదు, 9 గంటలు కాదు 12 గంటలు విద్యుత్‌ను నిరాటంకంగా ఇస్తామని చెప్పారు. ఒకటి గుర్తుంచుకోవాలి. ఏరు దాటే ముందు బోటు మల్లప్ప, ఏరు దాటేక బోడి మల్లప్ప లాగా వ్యవహరించింది ఈ ప్రభుత్వం. తర్వాత, 12 గంటలన్న వాళ్లు, తర్వాత 9 గంటలకు వచ్చారు. తర్వాత 7 గంటలకు వచ్చారు. చివరకు ఈ రోజు ఎక్కడ చూసినా 3-4 గంటల కంటే ఎక్కువ ఇవ్వడం లేదు. నిన్న గవర్నరు ప్రసంగం చదవుతూ వుంటే రాత్రి 8 గంటలకు కరెంటు పోయింది. కరెంటు ఇచ్చినా ఒకే స్కేలులో ఇవ్వడం లేదు. అర్ధరాత్రి,అపరాత్రి అనేది లేకుండా దొంగలు సంచరించే వేళల్లో, దయ్యాలు తిరిగే టైములో ఇస్తున్నారు. అందువల్ల అది తెలియక చాలా మంది రైతులు విద్యుద్ఘాతాలకు బలయ్యారు. పాము కాటుకు చనిపోయారు. దాదాపు 223 మంది రైతులు, అన్నదాతులు ప్రమాదాలకు గురయ్యారు. ఎన్నో పంటలూ ఎండిపోయి, పరీక్షల కాలంలో విద్యార్థులు ఈ కరెంటు సమస్యను ఎదుర్కొంటున్నారు. చాలా తీవ్రమైన సమస్య ఇది. ఒక్కమాటలో చెప్పాలంటే, ఈ ప్రభుత్వం విద్యుత్ సంక్షోభాన్ని నివారించడంలో బాగా విఫలం అయ్యింది. దానికి ఒప్పుకోవాలి. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు భయంకరమైన కరువు ఉన్నపుడు, జలాశయాల్లో నీళ్లు లేనపుడు కూడా 7

గంటలు విద్యుత్ ఇవ్వడమే కాకుండా రూ.1700 కోట్లు నుంచి రూ.1300 కోట్లు సబ్సిడీ ఇచ్చి, ఆంధ్రప్రదేశ్ రైతాంగాన్ని ఆదుకున్నాము. అది వాస్తవం, రికార్డుల్లో ఉంది.

( అంతరాయం)

రన్నింగ్ కామెంటరీ వద్దు. మీరు చెబితే వింటాము. ఆ సహృదయం ఉంది మాకు. కాంగ్రెసు ప్రభుత్వం ఉచిత విద్యుత్‌తో రూ.300 కోట్లు సబ్సిడీ ఇస్తోంది. భారతదేశంలో ఉన్న అన్ని పార్టీల కంటే చాలా తెలివైంది కాంగ్రెసు పార్టీ. అదే సమయంలో ఒక గంట విద్యుత్‌ను కట్ చేస్తే నాకు తెలిసినంత వరకూ రూ.250 కోట్లు ఆదా అవుతుంది. 3 గంటలు కట్ చేస్తే దాదాపు 750 కోట్లు ఆదా అవుతుంది. ఉచిత విద్యుత్ ఇస్తామని అనడంలో ఏమాత్రం ఔచిత్యం ఉందో ఆలోచించాలి.

(అంతరాయం)

వీటన్నిటికీ గొప్పగా ముఖ్యమంత్రి గారు సమాధానాలు ఇస్తారు. మధ్యలో మీరు ఇంటర్‌ఫియర్ కావద్దండి. రోశయ్య గారున్నారు. దేనినైనా తిప్పి కొట్టగలరు. వారికి వదిలిపెట్టెయ్యండి సోదరా.

పంటలు ఎండిపోవడంలో రైతులు స్వచ్ఛందంగా గతంలో ఎన్నడూ ఇలా రోడ్డున పడలేదు అధ్యక్షా. రాలీలు చేశారు. రాస్తా రోకోలు చేశారు. నిరశనలు చేశారు. చివరకు విద్యుత్ సబ్ స్టేషన్నును కూడ ముట్టడి చేశారు. ఒకటి ఆలోచన చేయండి. నాకు తెలిసినంత వరకూ డిసెంబరులో కరెంట్ కట్ ఒక దశాబ్ద కాలంలో లేకపోతే 20 లలో జరిగింది. కాంగ్రెసు పార్టీ ఘనతేమో ఒకసారి ఆలోచించండి.

ఇంకో విచిత్రమైన విషయం. ఉచిత విద్యుత్ హామీ మీద అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం 3 ఏళ్లలో ఒక్క రూపాయి కూడా విద్యుత్ సబ్ స్టేషన్సు మీద ఖర్చు పెట్టలేదు. ఒక్క రూపాయి కూడా.

( అధికార పక్షం నుంచి తీవ్ర అభ్యంతరాలు)

మ . 12 00

అన్నింటికీ మన ముఖ్యమంత్రిగారు ఉన్నారు . విమర్శలు స్వీకరించే శక్తి ఆ భగవంతుడు మీ ఇవ్వాలని కోరుతున్నాను . ఇంకా పైకి పోతే బయట వచ్చే విమర్శను ఎట్లా తట్టుకుంటారో మాకు అర్థం కావడంలేదు . మేము కాదని అనడంలేదు . రెండవది .

ఒక గౌరవసభ్యుడు : అనంతపూర్ జిల్లాలో 50 సబ్‌స్టేషన్లు ఉన్నాయి . రఘునాథరెడ్డి గారు వస్తే చూపిస్తాము .

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : ఒక ఎంవి విద్యుత్ కూడా అదనంగా ఇవ్వనిమాట వాస్తవమా కాదా ? గుండెమీద చేయి వేసుకుని ఆలోచన చేయాలని కోరుతున్నాను . అంతే కాదు . గత ప్రభుత్వంలో 10,635 ఎంవి స్థాపిత సామర్థ్యం ఇచ్చింది . కేంద్ర విద్యుత్‌రంగం నుండి 500 ఎంవి వస్తుంది . మొత్తం 11151ఎంవి స్థాపిత సామర్థ్యం మన రాష్ట్రానికి ఉంది . మన డిమాండ్ వచ్చి 8103 ఎంవి

మాత్రమే . కానీ ఈ ప్రభుత్వం చెబితే బాధపడతారేమో గానీ అసమర్థత వలన 6 000 ఎంవి మాత్రమే చేయగలుగుతున్నారు . సుమారు 5000 ఎంవి చేయలేకపోతున్నారు . మన ముఖ్యమంత్రిగారికిమంచి పేరు ప్రఖ్యాతులు కేంద్రంలో వున్నాయి . ఒకవైపు ప్రధానమంత్రి మరొకవైపు రాష్ట్రపతి చాలా బాగా గౌరవిస్తున్నారు . అది మాకూ గౌరవం . మా ముఖ్యమంత్రిని దేశంలో గౌరవించితే అది మాకు ఆనందం . అటువంటి గొప్ప ముఖ్యమంత్రి కేంద్రం నుండి బొగ్గుగాని, గ్యాస్‌గానీ తీసుకుని వస్తే ఈ దుస్థితి దాపురించేది కాదు . ఇది ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరివలన వచ్చిన పరిస్థితి అని ఈ సభద్వారా మనవిచేస్తున్నాను .

MR. CHAIRMAN : Try to complete.

శ్రీ పి . రఘునాథ రెడ్డి : సార్, నేను సబ్జక్టు మీద మాట్లాడాలి . ఏదన్నా చెబితే సభలో ముఖ్యమంత్రిగారు ఉన్నారు . సమస్యలు పరిష్కరించాలని వచ్చాను . కావాలంటే ఒక గంట , గంటన్నర అందరం ఉంటాము . వర్కింగ్ లంచ్ ఏర్పాటుచేయండి .

MR. CHAIRMAN : Please conclude.

శ్రీ పి . రఘునాథ రెడ్డి : సార్ మినిమం 1 గంట అవకాశం ఇవ్వాలి . మాది ప్రధాన ప్రతిపక్షం సార్ .

SRI MOHD.JANI : There is no winding in the Governor's Address.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : సార్ ఈ సభలో పైనవున్న సత్యమేవ జయతే చూచి మాట్లాడమనండి . మరీ ఇంత ఓపెన్‌గా అబద్ధాలు చెప్పకండి .

శ్రీ పి . రఘునాథ రెడ్డి: అబద్ధాలు చెప్పాల్సిన అవసరం, అగత్యం నాకు లేదు . విద్యుత్‌రంగంలో ముందుచూపు, ప్రణాళిక వ్యవహారాలలో సరైన అవగాహన , చిత్తశుద్ధి లేకపోవడం దీనికి కారణం అని చెబుతున్నాను . అందుకే టిడిపి హయాములో జిడిపి, గౌతమి, కోనసీమ, వేమగిరి కంపెనీల సహాయంతో 11500 ఎంవి విద్యుత్‌కు ప్రణాళిక చేశారు . దానికి కావలసిన గ్యాస్‌ను ఇంతవరకు కేంద్రం నుండి సంపాదించలేదు . అదేవిధంగా రాయలసీమ, థర్మల్ ప్రాజెక్టు ఫేజ్- II, విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్‌కు రాష్ట్రంలో బయోమాస్‌తో ప్రణాళిక చేశారు . అంతర్జాతీయ సమస్య విండ్‌పవర్ యూనిట్ ద్వారా రు 3 20 పైసలకే ఇస్తామని అంటే, 300 ఎంవి వచ్చేదానిని వదులుకున్నారు .

ఛైర్మన్ : రఘునాథ రెడ్డిగారూ, కన్‌క్లూడ్ చేయండి .

శ్రీ పి . రఘునాథ రెడ్డి : సార్, ఒక్కటే సబ్జక్టు కాదు . 4, 5 సబ్జక్టులు ఉన్నాయి . ఎత్తిపోతల పథకానికి ఉచితవిద్యుత్‌కు, 4 జలవిద్యుత్ కేంద్రాలు ఏర్పాటుచేశారు . 2350 ఎంవి పైన ఉత్పత్తి చేస్తామని అన్నారు . ఇంతవరకు పోలవరం, పులిచింతల, దుమ్ముగూడెం, సింగారెడ్డి పల్లె ఏదీ కూడా లేదు . మేము ఈ ప్రభుత్వం నుండి కొన్ని సమధానాలు కోరుతున్నాము . ముఖ్యమంత్రిగారు హామీ

ఇచ్చినవిధంగా మాకు ఆశలేదు. సంబంధం అంతకంటే లేదు. 9 గంటలు నిరాటంకంగా విద్యుత్ సరఫరా చేసే ఆలోచన ఈ ప్రభుత్వానికి ఉందా. కరంటుకోత వలన ఎండిన పంటలకు పరిహారం చెల్లించే ఆలోచన చేస్తున్నారా ? కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్సను 24 గంటలలో రిపేరు చేసి పంపే ప్రయత్నం ఉందా ? కరంటు షాక్, పాముకాటుల వలన 227 మంది రైతులు చనిపోయారు. ఎంతమందికి ఎక్స్‌గ్రేషియా ఇప్పించారు ? వారి కుటుంబాలను ఏ విధంగా ఆదుకున్నారు. ఎస్‌సి, ఎస్‌టిల కాలనీలకు గత ప్రభుత్వం ఉచితకరంటు ఇచ్చింది. ఎస్‌సి, ఎస్‌టిల వలన మీరు అధికారంలోకి వచ్చారు. సంతోషం. వారిని విస్మరించకుండా కనీసం ఎస్‌సి, ఎస్‌టిలకు ఉచిత విద్యుత్, బిల్ వసూలుచేయకుండా చేసే ఆలోచన చేస్తున్నారా ?

( అంతరాయం )

సార్ ఇంతకుముందే చెప్పాను. విమర్శలను స్వీకరించే ధైర్యం, శక్తి భగవంతుడు మీకు ఇవ్వాలి. అన్ని విమర్శలను ఖండించితే సంతోషం. ప్రతి ఏటా గృహ అవసరాలకు గానీ, బావులకు గానీ కరంటు ఇవ్వడానికి 15 శాతం లైన్ పెరుగుతున్నది. దానికి 1000 ఎంవి అవసరం వస్తుంది. దానికి ప్రభుత్వం నిర్దిష్టమైన ప్రణాళిక చేసే ఆలోచన చేస్తుందా ? ఇంకా చాలా వున్నాయి. అన్నీ చెప్పడానికి అవకాశం లేదు. తెలంగాణా, మహారాష్ట్రలలో విద్యుత్ కంపెనీలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయి. వారికి హైడల్ ఉంది, థర్మల్ ఉంది. న్యూట్రన్ ప్రాజెక్టులు ఉన్నాయని అంటున్నారు. మన ముఖ్యమంత్రిగారు కూడా కేంద్రాన్ని ఒప్పించి ఇక్కడ న్యూట్రల్ ప్రాజెక్టులు ఏర్పాటుచేస్తే విద్యుత్ సంక్షోభం తగ్గుతుందేమో ఆలోచన చేయాలి. 7800 మంది హెల్పర్స్, లైన్‌మెన్ పోస్టులు ఖాళీగా వున్నాయి. విద్యుత్‌రంగ నిర్వహణా సామర్థ్యం పూర్తిగా పడిపోతుంది. దీనిమీద ఈ ప్రభుత్వం ఆలోచిస్తుందా ? చివరగా, వైండింగప్, సార్ ప్రతిపక్షంవారు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

లా అండ ఆర్డర్ ఈ రాష్ట్రాన్ని రాష్ట్రప్రజలను బాగా కలచివేస్తున్న, కలవర పెడుతున్న, అతి తీవ్రంగా బాధ పెడుతున్న సమస్యగా వుంది. శాంతి భద్రతల రక్షణ ఎక్కడ వుంటుందో ఆ సమాజం ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందనేది నగ్నసత్యం. ఈ రోజు ఏ పేపర్ చూచినా, ఏ మీడియా చూచినా అరాచకాలు, అక్రమాలు, అన్యాయాలు, దౌర్జన్యాలు దోపిడీలు, మానభంగాలు, ముఠాకక్షలు, మాఫియాల అసాంఘిక శక్తులు వీరవిహారం చేస్తున్నారు. రాష్ట్ర వీటితో అతలాకుతలం అవుతున్నది. రాత్రి పొలానికి వెళ్లిన రైతు మా అనంతపూర్ జిల్లాలో తెల్లవారి శవమై వస్తున్నాడు. కళాశాలకు వెళ్లిన విద్యార్థి తిరిగి వచ్చే అవకాశం లేదు. గుమ్మంలో ఆడుకుంటున్న పిల్లవాడు అర్థాంతరంగా కిడ్నాప్ అవుతున్నాడు. రాష్ట్రంలో డిజిపి సైన్స్ ఆఫ్ ఇండియాలో మాట్లాడుతూ 10 వేలమంది కిడ్నాప్ అయ్యారనీ, 5 వేల మంది జాడ అసలే లేదని చెబుతున్నారంటే శాంతిభద్రతల పరిస్థితి ఎంత క్షీణించిపోరిందో అర్థం చేసుకోవాలి. ఈ హైటెక్ నగరంలో ఇన్ని లక్షల జనాభా ఉంటే భిన్న సంస్కృతులకు, సంప్రదాయాలకు నిలయమైన ఈ హైదరాబాద్ నగరంలో మాఫియా ముఠాలు, మానవ బాంబులకు అడ్డాగా మారింది. ఒక్కమాటలో చెప్పాలంటే Hyderabad has become a paradise to hard core criminals. ఇంకొకటి బాలికలను అమ్మడంలో గానీ, ప్రాస్టిట్యూషన్, ఎయిడ్స్‌లో రికార్డు బద్దలు చేసింది. వీటికి ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉండడం జరిగింది.

మ.12.10

జాతీయ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో ప్రకారంగా నేరాలలో మన హైదరాబాదు అగ్రస్థానంలో వుంది. అదే విధంగా భారత నేర సమాచార కేంద్రం ప్రకారం దేశం మొత్తంలో 69,850 ఆర్థిక నేరాలు జరిగితే, సాక్షాత్తు హైదరాబాదులో 3029 నేరాలు నమోదయ్యాయి. ఎక్కడ ఏమి జరుగుతుందో, ఏ పూట ఏ వార్త వినాల్సి వస్తుందోననే భయాందోళనలతో, అభద్రతాభావంలో ఈ రాష్ట్ర ప్రజలు అరచేతిలో ప్రాణాలను పెట్టుకుని జీవిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 39 నెలలకే, మా మంత్రి గారు రఘువీరా రెడ్డి గారికి తెలుసు, పరిటాల రవిగారితో సహా దాదాపు 112 మంది తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ ప్రాణాలను పోగొట్టుకున్నారు. వేలాది మంది మీద అక్రమ కేసులను బనాయించారు. ఎంతోమంది జెయిలుకు వెళ్లారు. ఈ కక్షసాధింపు చర్యలు ....

( కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం )

MR. CHAIRMAN : Please resume your seats. Please carry on Raghunatha Reddy Garu.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : సర్, నేను అబద్ధాలు, అభూత కల్పనలూ చెప్పడం లేదు. వాస్తవాలు చెబుతున్నాను. దోపిడీలు, దొంగతనాలు, 2005 లో 1.43 లక్షలు జరిగితే, 2006లో 1.60 లక్షలకు పెరిగింది. హత్యలు 2005లో 2547, 2006లో 2085 జరిగాయి.

శ్రీ కె.రోశయ్య : మీరు మెయిడ్ ఇన్ స్పీచ్ చేస్తున్నారు. మొన్న మాట్లాడినా, ప్రధానమైన ఉపన్యాసం ఈ రోజు చేస్తున్నారు. చైర్మన్ గారు మీకు టైమ్ ఇచ్చారు, దయచేసి టైమ్‌ను దృష్టిలో పెట్టుకుని మాట్లాడండి. మరల ముఖ్యమంత్రి గారి నుండి జవాబు రావాలి కదా. కాబట్టి టైమ్‌ను కన్‌సిడరేషన్‌లోకి తీసుకోమని కోరుతున్నాను. మనకు ఇంకా చాలా కాలం ముందర వున్నది కదా, చాలా విషయాలు మాట్లాడాలి. మీ దృష్టిలో ప్రధానమైన విషయాలను స్పష్టంగా చెప్పండి. ప్రతి మాటకూ ముఖ్యమంత్రి గారి నుంచి మీరు ఊహించిన దానికంటే వివరణాత్మకమైన జవాబు వస్తుంది.

పవర్ సెక్టార్ గురించి చెప్పారు. ఎ టు జడ్ పుట్టు పూర్వోత్తరాల నుంచీ చెబుతారు. ఎక్కడ ఫెయిల్యూర్ వుంది, ఎక్కడ బాగుంది అనేది చెబుతారు. నా రిక్వస్ట్ ఏమిటంటే, అందరమూ కూడా, మంత్రులు కూడా చైర్మన్ గారు నీకు ఇంత టైమ్ ఇచ్చానని అంటే ఆ టైమ్‌కు లోబడి మాట్లాడాలి.

MR. CHAIRMAN : No more speech. If you are not closing, then I have to close. Please close that.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : ఆర్థిక మంత్రి గారు బాగా చెప్పారు, అందులో డీవియేషన్ లేదు. కొన్ని వాస్తవాలు ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లవలసిన బాధ్యత నా మీద వుంది. దగ్గరలో క్యాబినెట్ ఎక్స్‌పాన్షన్ వుంది కాబట్టి ఆయనకు ప్రక్కన కూర్చున్న వారు ముఖ్యమంత్రి గారికి అప్రియమైన మాటలు చెప్పరు, ప్రియమైన మాటలు మాత్రమే చెబుతారు. ఇంకా 2 సంవత్సరాల సమయం వుంది, అంతే కాక ముఖ్యమంత్రి గారికి శక్తి వుంది, సామర్థ్యం వుంది, కాబట్టి కనీసం ఈ రెండు సంవత్సరాల కాలంలోనైనా తప్పులను సరిదిద్ది

మన రాష్ట్రానికి మేలు చేస్తారని చెబుతున్నాను. కేవలం పొగుడుకుంటూ పోతే ఈ రెండేళ్లలో నిండా మునిగిపోతారు. అందువల్ల వారి ప్రక్కనున్న వారు చెప్పే మాటల కంటే నేను చెప్పే మాటలు వింటే మేలు జరుగుతుంది. నేను ప్రతిపక్ష సభ్యునిగా మాట్లాడుతున్నాను, ఇవి విని తీరాలి. ముఖ్యమంత్రి గారికి శక్తి, సామర్థ్యం వుందని నేను ఇంతకు ముందే చెప్పాను, నేను చెప్పినవన్నీ విని ఇవి తప్పులని చెబితే, నేను చాలా సంతోషిస్తాను.

నేను మొదలు పెట్టిన వెంటనే మీరు కూర్చోమని చెబుతున్నారు అధ్యక్షా. నేను 9 సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన పార్టీ నుంచి వచ్చాను. శాసన సభ్యుడిగా పని చేసాను, ప్రభుత్వ విప్‌గా పని చేసాను. మీరు ప్రతిపక్షాలను గౌరవిస్తామని చెప్పారు. కాని నేను లేవగానే కూర్చోమంటున్నారు.

MR. CHAIRMAN : You have been given more time. I have already given you 25 minutes, besides the other Members who gave names from your party. Every Member who gave names from your party was called to speak and I have given you 25 minutes. Not that I am asking you to sit down every minute. In one minute, you have to conclude.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : శాంతిభద్రతల పరిస్థితి చాలా దారుణంగా వుంది ...

MR. CHAIRMAN : Again, you are repeating.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : కాబట్టి నేను ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేస్తాను. మంచిని సమర్థించాలి, చెడును ఖండించాలి. మనం ఇంత మందిమి వున్నాము, మనం పార్టీలకు అతీతంగా సమసమాజాన్ని స్థాపించడం కోసం పని చేయాలి.. పోలీసు వ్యవస్థలో రాజకీయ జోక్యం వుండకుండా చూడాలి. వారు స్వతంత్రంగా వ్యవహరిస్తే, బాగా పని చేస్తారు. ముఠా నాయకుల మీద, దోపిడీదారుల మీద, ఐ.ఎస్.ఐ. ఏజంట్ల మీద పి.డి. యాక్ట్‌ను ఉపయోగించి, కఠిన చర్యలను తీసుకుంటే పరిస్థితి మెరుగయ్యే అవకాశం వుంటుంది, లేనట్లయితే శాంతిభద్రతలు మరింతగా దిగజారే అవకాశం వుంది. మనకు జనాభా పెరిగింది, నేర ప్రవృతి పెరిగింది, నేరాల సంఖ్య పెరుగుతోంది, పోలీసుల సంఖ్య మాత్రం అదే, పోలీసులు కూడా వారే వున్నారు. పోలీసుల సంఖ్యను పెంచేందుకు ఈ ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను. అదే విధంగా లొంగిపోయిన నక్సలైట్లకు పునరావాస కార్యక్రమాలు బాగా చేపడితే మళ్లీ వారు వెనక్కి వెళ్లే అవకాశం వుండదు.

ఈ మధ్య కాలంలో నేను పేపర్లలో చూసాను, ముఖ్యమంత్రి గారు కౌన్సిలింగ్ చేసి, ముఠా కక్షదారుల మధ్య రాజీ కుదిర్చారని. అదే విధంగా ముఠా కక్షలలో వుండే నాయకులను, వారి కుటుంబ సభ్యులను కూర్చోబెట్టి కౌన్సిలింగ్ చేస్తే, మంచి ఫలితాలు వుంటాయి. మదర్ థెరెసా చెప్పిన ఒక మాట చెబుతాను. " నేను ఈ ప్రపంచాన్నే జయిస్తాను, కరుణతో, దయతో, ఆదరణతో, ప్రేమతో, అభిమానంతో కాని బాంబులతో కాదు, అణు బాంబులతో కాదని " గత దశాబ్దంలోనే మదర్ థెరెసా చెప్పిన మాటలను స్పూర్తిగా తీసుకుని మనం ముందుకు వెళ్లాలని, శాంతిభద్రతలను కాపాడే విషయానికి సంబంధించి కాన్‌సెన్సస్‌గా ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

ఇప్పుడు మెడికల్ అండ్ హెల్త్ గురించి మాట్లాడతాను.

MR. CHAIRMAN : No more. You are taking more time. No please. Now, I request the Hon'ble Chief Minister to reply.

శ్రీ చెరుపల్లి సీతారాములు ః సర్, మేము ఇచ్చిన అమెండ్‌మెంట్ సంగతి ఏమైంది ? I have sent papers.

MR. CHAIRMAN : After the reply. Let the reply come. Please take your seat. Now, reply by the Chief Minister. The Chief Minister is on his legs. Please resume your seats.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి ః అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ చరిత్రలో 22 సంవత్సరాల సుదీర్ఘ విరామం తరువాత మళ్లీ శాసన పరిషత్తు రావడం ఎంతో సంతోషించదగ్గ పరిణామం. ప్రజాస్వామ్యంలో, ప్రజాస్వామ్యానికి అత్యంత అవసరమైన చర్చ మరింత సాగడానికి, ఏ ఒకసారయినా, ఏ కారణాల వల్లనైనా దిగువ సభలో చర్చ సక్రమంగా జరగకపోతే అదే అంశం, అదే సమస్య ఇక్కడ కూడా చర్చించబడడానికి అవకాశం వస్తుంది. మరీ ముఖ్యంగా ఈ సభలో మేధావులు ఎక్కువ మంది వుంటారు. దీని పేరే పెద్దల సభ. వివిధ రంగాలలో తల పండిన వారే వున్నారు. ఇటువంటి సభ నుంచి ఎవరైనా చాలా ఎక్స్‌పెక్ట్ చేస్తారు.

అధ్యక్షా, ఈ సభలో చాలా మంది వారి వారి రంగాలలో అనుభవజ్ఞులైన వారు వున్నారు, విశ్లేషకులు వున్నారు, టీచర్స్ కమ్యూనిటీ నుంచి వచ్చిన వారున్నారు, గ్రాడ్యుయేట్స్ నియోజక వర్గం నుంచి వచ్చిన వారున్నారు, స్థానిక సంస్థల నుంచి వచ్చిన వారున్నారు, ఇంకా రావలసిన వారు కూడా వున్నారు. గవర్నరు గారు నామినేట్ చేసిన వారిలో మీతోసహా బాగా అనుభవం వున్న, చాలా విషయాలలో పరిజ్ఞానం వున్న వారున్నారు.
మ.12.20

శాసనసభ్యులు కూడా వారి ఆలోచనాపరిధిలో శాసన మండలి ద్వారా మంచి చర్చల ద్వారా మంచి ఫలితాలు ఇవ్వగలుగుతారని, మంచి వారందరినీ మేధావులను పంపించడం జరిగింది. ఇంత మంది మేధావులు ఒక చోట చేరిన తరువాత తప్పకుండా ఈ సభ వల్ల రాష్ట్రానికి మంచి ప్రయోజనం జరుగుతుందని మనందరం తెలుసకోవలసిన అవసరం ఉంది. ఈ పెద్దల సభ రావలంసిన అవసరం ఉందా, లేదా అనుకున్న విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నిక ముందు ఎన్నికల ప్రణాళికలు పెట్టిన తరువాత కూడా ఈ మధ్య కాలంలో మేము అధికారంలోకి వచ్చిన తరువాతఈ సభను చట్ట బద్ధంగా తీసుకురావడానికి మేము చేసిన ప్రయత్నం ఒకవైపు జరుగుతూ ఉంటే, మరొకవైపు కొన్ని రాజకీయ పార్టీలుకానీ, మరికొంత విభిన్న అభిప్రాయాలున్న వారు ఈ సభ అవసరం లేదనే పద్ధతిలో మాట్లాడిన విషయం ఇక్కడ గుర్తు చేస్తున్నాను. ప్రజాస్వామ్యంలో ఎవరికి సంబంధించిన అభిప్రాయం వారికి ఉండవచ్చు. తప్పు లేదు. కానీ ఈ రోజు ఈ సభ అవసరం లేదని అనుకొన్నవారు కూడా ఈ సభ జరిగే పద్ధతిలో మనకు అన్ని రకాలుగా మెరుగైన ఫలితాలు చూసిస్తే, ఈ సభ వల్ల రాష్ట్రానికి రాష్ట్ర ప్రజలకు రాష్ట్రంలో ఉన్న విభిన్న తరగతులవారికి విభిన్న అంశాలలో జరిగే చర్చ ఒక స్థాయిని మించిపోతే, ఒక స్థాయి గల చర్చ ఇక్కడ జరగాలని సంపూర్ణమయిన నమ్మకం, విశ్వాసం ఉంది. ఈ సభ అటువంటి కార్యక్రమాన్ని చేయగలుగుతుంది. పెద్దల సభలో చాలా మంది వ్యక్తులకు కావలసినంత సమయం ఉంటుంది. విషయ పరిజ్ఞానం వారికి ఉంటుంది. వారు మరింత ఎక్కువగా పరిజ్ఞానాన్ని సంపాదించుకోవడానికి రెఫరల్ లైబ్రరీస్ మరో విధంగా వారికి అవకాశాలు బాగా ఉంటాయి. వారికి ఉన్న మంచి మంచి అభిప్రాయాలన్నీ ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజలందరికీ తీసుకువచ్చే ప్రయత్నం చేయగలుగుతారు.

ప్రతీ బిల్లు మీద, ప్రతీ అంశం మీద రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా ప్రతీ విషయం మీదా, మంచి చర్చ ఈ సభ ద్వారా తీసుకువస్తే, ఈ రోజు ఈ సభ అవసరం లేదనుకున్న రాజకీయ పార్టీలుకానీ, విభిన్న ఆలోచనలున్న మిగిలిన వారు ఈ సభ అవసరాన్ని వారు అనుభవ పూర్వకంగా తెలుసుకుంటారని విశ్వసిస్తున్నాను. ఈ సభ ఏర్పడి మూడు రోజులు అయినా, ఈమూడు రోజులు ఈ సభ వ్యవహరించిన తీరు అభినందించతగ్గది. ఈరోజు అడ్జర్న్మెంట్ మోషన్ లేకుండా ఈ సభ మొదలయింది. నిజంగా, అడ్జర్న్మెంట్ మోషన్ ఎటువంటి సందర్భంలో ఇవ్వాలనేది చెబుతాను. నేను దిగువ సభను ఏ కొంచెమూ కించపరచాలనే ఉద్ధేశ్యంతో చెప్పడం లేదు. ఈ రోజు ప్రతిపక్షాల గురించి తప్పు పట్టడం లేదు. మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇటువంటి కార్యక్రమాలు కొంత చేయలేదని చెప్పడానికి సిద్ధంగా లేను. సాధారణంగా దిగువ సభలో తప్పకుండా చేస్తూ ఉంటాము. అటువంటి ఆలోచనలు ఎగువ సభలో వీలున్నంత తక్కువ చేసి ఈసభలో జరిగే ప్రతీ చర్చ కొంత మంచి స్థాయిలో జరిగితే చాలా బాగా ఉంటుందనే నమ్మకం విశ్వాసం ఉంది. పెద్దలు రోశయ్యగారు మాట్లాడుతూ, ఈ సభ రావాలి, రావాలిఅని బాగా గట్టిగా కోరిన వారిలో వారొకరు. చాలా సార్లు, అసెంబ్లీ సమావేశం జరిగేటప్పుడు, లేకపోతే మా పార్టీ సభలలో వారు చెప్పేవారు. ఎప్పుడూ కూడా పొరపాటున కూడా కౌన్సిల్లో వెల్కి మెంబర్ వచ్చిన పరిస్థితులు చాలా చాలా అరుదు. ఒక మెంబర్ వెల్కి వచ్చారంటే, అది మామూలుగా జరిగే సమస్య కాదు. సభలో అలా రారు. ఏదైనా ఒక సమస్య వచ్చినప్పుడు ప్రతి సభ్యుడూ కూడా వారు లేవనెత్తే సమస్య మీద ప్రభుత్వం తప్పకుండా స్పందించాలనే ఉద్ధేశ్యం ఉంటుంది. వారి మనసులో ఒకవేళ అంతర్లీనమయిన భావన మరొకటి ఉంటుంది. ప్రభుత్వం స్పందించనప్పుడు తమకు అనుకూలమయిన విధంగా తాము కావాలని అనుకున్న విధంగా ప్రభుత్వం స్పందిస్తె బాగుంటుందని అనుకుంటారు. ప్రభుత్వానికి వారికి సంబంధించిన లిమిటేషన్స్ ఉంటాయి. సమస్య మీద ఏ మేరకు స్పందించగలుగుతుందో, అల్టిమేట్గా వారియొక్క ఆలోచనలు ప్రతిపక్షంలో ఉన్నవారుకానీ, మిత్రపక్షంలో ఉన్నవారు అధికార పార్టీకి సంబంధించిన వారు ప్రతి ఒక్కరూ వారు లేవనెత్తే సమస్యలు ప్రభుత్వం జవాబు చెప్పేవి ప్రజలకు సంబంధించిన ప్రధానమయిన సమస్యలుగా కనబడతాయి. ఏ మాత్రమూ తేడా లేదు. సభలో లేవనెత్తిన సమస్య వారు అనుకున్న రీతిలో స్పందిస్తే బాగుంటుంది. ప్రభుత్వానికి లిమిట్స్ ఉంటాయి. ప్రభుత్వం చేయగలుగుతుంది, చేయలేదు, కొన్ని విషయాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తాము. అందులో ఏ మాత్రమూ తప్పు మరొక విధంగా అనుకోవడానికి వీలు లేదు. కానీ, ఒకసారి రెండు సార్లు చర్చ ద్వారా సమస్యను ప్రస్తావించాము. సమస్యను సభ దృష్టికి, ప్రపంచం దృష్టికి, మీడియా దృష్టికి తీసుకురావడం ముఖ్యవసరం. అల్టిమేట్గా ప్రభుత్వం మీరనుకున్న రీతిలో స్పందిస్తుందా? లేదా వదిలిపెట్టవలసిందే. ప్రజల తీర్పుకు ప్రభుత్వం బాగా స్పందిస్తుందనుకుంటే ప్రజల విశ్వాసానికి ప్రభుత్వం గురవుతుంది, లేదు, ప్రభుత్వం సరిగ్గా స్పందించడంలేదు, ప్రతిపక్ష పార్టీలు, ఫలానా, ఫలానా సమస్యలపట్ల గట్టిగా మాట్లాడిన సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేసినా, ఏ ప్రభుత్వం స్పందించలేదనుకుంటే ప్రభుత్వం దానికి మూల్యం చెల్లిస్తుంది. ప్రజాస్వామ్యంలో అల్టిమెట్గా ప్రజలకు జవాబు చెప్పాలి. ప్రజాస్వామ్యంలో తప్పకుండా మేము ప్రజలకు జవాబుదారీ. మా జవాబుదారీతనాన్ని విశ్లేషణకు గురి చేయవలసిన అవసరం ప్రతిపక్షాలదీ, సభ్యులదీ. మేము ఏ మేరకు చేయగలుగుతామో, తప్పకుండా ప్రజల మేలు గురించి ఆలోచన చేసి ఏ మేరకు స్పందిస్తామో, ఆ మేరకు స్పందిస్తాము. అల్టిమెట్గా తీర్పు ప్రజలకు వ దులుతాము. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి, ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు మూడు సంవత్సరాలు కావొస్తుంది. మరొక నెల రోజులలో మూడు సంవత్సరాలు పూర్తవుతుంది. ఏ ప్రభుత్వమయినా, ఇంతకుముందు పెద్దలు యాదగిరి రెడ్డిగారు, రఘునాథరెడ్డిగారు చాలా విషయాలు చెప్పారు. ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రతిపక్ష పార్టీలు, అధికార పక్షం ప్రతీ ఎన్నికల ముందు వాగ్దానాలు చేస్తాయి. ఎన్నికలు అయిన తరువాత

అధికారంలోకి వచ్చిన తరువాత ఆ వాగ్దానాలు నిలబెట్టుకుంటున్నామో, లేదో అనే విషయం తప్పకుండా ప్రభుత్వంలో ఉన్న అధినేతలు, మంత్రులు చూడవలసిన అవసరం ఉంటుంది. 1994వ సంవత్సరం వరకూ ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. 1994వ సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్‌ని తీసివేసి తెలుగుదేం పార్టీ అధికారంలోకి రావడానికి ఆ రోజు ప్రతిపక్ష నేతగా ఎన్.టి. రామారావుగారు మూడు ప్రధానమైన వాగ్దానాలు చేశారు. 1. రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తామన్నారు. 2. సంపూర్ణ మధ్యపాన నిషేధం అమలుచేస్తామన్నారు. 3. రు.50కి హెచ్.పికి రైతాంగానికి కరెంట్ ఇచ్చే కార్యక్రమం.
మ. 12.30

మూడవది, 50 రూపాయలకు హార్స్ పవర్ విద్యుత్ రైతాంగానికి ఇచ్చే కార్యక్రమం చేయాలని అన్నారు. ఈ ప్రధానమైన వాగ్దానాలను నమ్మి, ఆ రోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే, కాంగ్రెస్ పార్టీని కాదని తెలుగుదేశం పార్టీని ప్రజలు గెలిపించారు. ప్రజలు ఇచ్చిన తీర్పుతో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం, దురదృష్టవశాత్తు సంవత్సరం కూడా తిరగకముందే, ఎన్.టి. రామారావు గార్ని ముఖ్యమంత్రి పదవి నుండి, వారి పార్టీ వారే పదవీచ్యుతుని చేశారు. వారి స్థానంలో ముఖ్యమంత్రిగా, శాసనసభా పక్షం నాయకుడిగా చంద్రబాబుగారు ఎన్నికయ్యారు. వారి పార్టీకి సంబంధించిన అంతర్గత సమస్యల జోలికి నేను వెళ్లడం లేదు. రామారావు గార్ని ఎందుకు తీసివేశారు, శాసనసభా పక్షం ఎందుకు వారిపై తిరగబడిందనే విషయాల జోలికి నేను వెళ్లదలచుకోలేదు. కానీ, తెలుగుదేశం పార్టీ తరపున, తెలుగుదేశం పార్టీ నాయకుడుగా, రామారావు గారు రాష్ట్ర ప్రజల దగ్గరకు వెళ్లి చేసిన మూడు ప్రధానమైన వాగ్దానాలు అధికారంలోకి వచ్చిన తరువాత మర్చేపోయారు. పోనీ, వారు కాకపోయినా వారి తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంది కదా. 1995వ సంవత్సరం ఆగస్టు నెలలో తెలుగుదేశం పార్టీలో తిరుగుబాటు జరిగింది. ఆ తరువాత చంద్రబాబునాయుడు గారు, పార్టీ అధ్యక్షునిగా, శాసనసభా పక్ష నాయకుడిగా ఎన్నికైన తరువాత కూడా, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు మార్చడానికి, ప్రజలు వీరికి అవకాశం ఇవ్వలేదే. ప్రజలు తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా రామారావు గారు, తప్పనిసరిగా వచ్చే 5 సంవత్సరాల్లో ఈ కార్యక్రమాలు కొనసాగిస్తామని చెప్పిన తరువాత ఆ విధంగా చేయడం సబబేనా. ఇది రామారావు గారి సొంత మ్యానిఫెస్టో కాదే. ఆ మ్యానిఫెస్టో తెలుగుదేశం పార్టీది.

(అంతరాయం)

అది తెలుగుదేశం పార్టీకి సంబంధించిన మ్యానిఫెస్టో. రామారావు గారి మ్యానిఫెస్టో కాదే.. రామారావు గారు అధికారంలోకి వచ్చిన తరువాత, తాను చెప్పిన మూడు ప్రధాన వాగ్దానాలు ఆయన యింప్లిమెంట్ చేశారు. 1994వ సంవత్సరంలో యింప్లిమెంట్ అయ్యాయి. కానీ 1995వ సంవత్సరం ఆగస్టు నెలలో పదవీచ్యుతుని చేసిన తరువాత, చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత, ఎంత కాలం ఈ మూడు ప్రధాన వాగ్దానాలను యింప్లిమెంట్ చేశారో ఒకసారి ఆలోచన చేయమనండి.

( తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ఒక గౌరవ సభ్యుడు ' ఆ రోజు ఉన్న పరిస్థితులు వేరు' అని అన్నారు.)

ఎస్. ఆ రోజు ఉన్న పరిస్థితులు వేరు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా, సంపూర్ణ మద్యపాన నిషేధం కావాలని, అమలు చేయాలని, పనికట్టుకొని ఒక పత్రిక, ప్రతి రోజు పూర్తి పేజీ, దానికి కేటాయించి, సంపూర్ణ

మద్య నిషేధంపై అదే పనిగా ప్రతి రోజూ వ్రాసిన పత్రిక, పుంఖాను పుంఖాలుగా వార్తలు, కథలు, కథనాలు వ్రాసిన పత్రిక, చంద్రబాబునాయుడు గారు తాను అధికారంలోకి వచ్చిన తరువాత కూడా , వారి మామ కంటే ఎక్కువగా చదివానని, వారి మామ సంపూర్ణ మద్యపాన నిషేధం విధిస్తే తాను పరిపూర్ణ మద్యపాన నిషేధం విధిస్తానని చెప్పి, ఆఖరుకి హెల్త్ పర్మిట్స్‌ని కూడా రద్దు చేశారు. చంద్రబాబునాయుడు గారు ముచ్చటగా మూడు మాసాలు తిరగకుండానే సంపూర్ణ మద్య నిషేధానికి గండి కొడితే, ఇదే పత్రిక ఏమి వ్రాసిందంటే, చంద్రబాబునాయుడు గార్ని ప్రస్తుతిస్తూ, సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకొన్నారని అన్నారు. శభాష్ అంది. అటువంటి పత్రికల మద్దతుతో అధికారంలోకి వచ్చిన వారు .......

('ప్రజల మద్దతుతో' అని తెలుగుదేశం పార్టీకి సంబంధించిన సభ్యులు అన్నారు)

ప్రజల మద్దతు ఇచ్చారా. అధ్యక్షా, సంపూర్ణ మద్యపాన నిషేదమే కాదు, రెండు రూపాయలకు కిలో బియ్యం పథకానికీ గండి కొట్టారు. రె ండు రూపాయలకు కిలో బియ్యం అడ్రస్ లేకుం డా పోయింది. రెండు రూపాయలకు కిలో బియ్యం ఇచ్చే పరిమాణాన్ని కూడా ఆరోజు తగ్గించడం జరిగింది. రూ.50లకు హార్స్ పవర్ కరెంటు ఇస్తామని చెప్పి, రూ. 150 నుండి 300లకు రేటు పెంచుకొంటూ పోయారు. ఎన్నికల్లో తాను ఇచ్చిన మాట నిలబెట్టుకోడానికి రామారావు గారు అమలు పరిచిన మూడు ప్రధాన వాగ్దానాలు, రెండు రూపాయల కిలో బియ్యం 5 రూపాయలు అయింది. 50రూపాయల హార్స్‌పవర్ రూ.350 అయింది. ఈ మూడు ప్రధానమైన వాగ్దానాలకు గండి కొట్టక ముందు, భంగం చేయక ముందు, ఈ కార్యక్రమాలు యింప్లిమెంట్ చేయాలి కాబట్టి అని చెప్పి అదనంగా పన్నులు విధించారు. చంద్రబాబునాయుడు గారు ఈ మూడు వాగ్దానాలను రద్దు చేసి కనీసం పెంచిన ట్యాక్సులనైనా తగ్గించారా అని అడుగుతున్నాను. తగ్గించ లేదు.

శ్రీ సిహెచ్. సీతారాములు:- మీరు చేసిన వాగ్దానాలను భంగం చేస్తారేమో అని భయం వేస్తోంది.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- వస్తాను. మా ప్రధానమైన వాగ్దానాల గురించి మాట్లాడతాను. మా ప్రధానమైన వాగ్దానాల గురించి మాట్లాడడానికి ప్రియాంబుల్‌గా ఇవి మాట్లాడుతున్నాను. ఈ విధంగా తెలుగుదేశం పార్టీ ప్రతి సారి ఎన్నికలు వచ్చినప్పుడు, 1996వ సంవత్సరంలో ఎన్నికలు వచ్చినప్పుడు, ప్రాజెక్టులన్నీ కడతామని పునాది రాళ్లను వేస్తారు. హంద్రీ - నీవా, సుజల స్రవంతి, తెలుగు గంగ, గాలేరు-నగరి, ఎస్.ఆర్.ఎస్.పి. రెండవ దశ, ఎస్.ఆర్.ఎస్.పి. ఫ్లడ్ ఫ్లో , రకరకాల ప్రాజెక్టులకు 1996, 1998 ఎన్నికల ముందు గానీ, తాను తిరిగే చాపడి వెనక మరో చాపడిని తీసుకువెళ్లి, పునాది రాళ్లు వేయడానికి ఆ చాపళ్లు వాడతారు. ఎన్నికలైపోయిన తరువాత పునాది రాళ్లు సమాధి రాళ్లు అయిపోయాయి. ఎన్నికలు వచ్చినప్పుడు పునాది రాళ్లు పెడతాము, ఎన్నికలు అయిపోయిన తరువాత, వాటికి ఏమాత్రం విలువ లేకుండా పోతుంది. అటువంటి పరిస్థితుల్లో దాదాపు 9 సంవత్సరాలు...1996వ సంవత్సరంలో పార్లమెంట్ ఎన్నికలు వచ్చాయి, 1998వ సంవత్సరంలో పార్లమెంట్ ఎన్నికలు వచ్చాయి, 1996-98వ సంవత్సరంలో పార్లమెంట్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మంచి ఫలితాలు రాకపోయినా, 1999వ సంవత్సరంలో వాజ్‌పేయి గారి కొంత హవా తో, పాకిస్థాన్‌తో వచ్చిన కార్గిల్ యుద్ధం వల్ల కానీయండి, వీటి వల్ల కొంత అనుకూలత వచ్చింది. అధికారంలోకి ఎన్నికల్లో వచ్చినప్పుడు ఎటువంటి కాంబినేషన్స్ నాకు ఉపయోగపడతాయని బాగా ఆలోచన చేయగల్గిన దిట్ట చంద్రబాబునాయుడు గారు. పాలసీ, సిద్ధాంతాను పెద్దగా పట్టించుకోరు. 1996లో 1998లో మసీదులను పడగొడుతున్న పార్టీ భారతీయ జనతాపార్టీ అని అన్నారు. 1998-99 ఎన్నికలకు వచ్చే సరికి , తాను గెలవడానికి, ఆ మసీదులు పడగొట్టిన పార్టీనే అవసరమని, అటువంటి పార్టీలతో జత కట్టడానికి ఏమాత్రం

వెనుకడుగు వేయని వారు, అప్పటికి కామ్రేడ్స్‌తో ఉపయోగం లేదనుకొన్నారు వారు. వారితో వచ్చే ఉపయోగం కంటే, వాజ్‌పేయి గారి పార్టీతో వచ్చే ఉపయోగమే ఎక్కువ అనుకొన్నారు. ఏదో విధంగా అధికారం కొనసాగించుకొన్నారు. వారు అధికారంలో ఉన్న 9 సంవత్సరాలు మంచి మంచి అవకాశాలు వచ్చాయి. నాకు బాగా గుర్తు.

మ. 12.40

ఇదే జూబ్లీ హాలులో 1996 వ సంవత్సరం ప్రాంతాల్లో అనుకుంటా, ఆ రోజున కొన్ని ఆనవాయితీలు ఉండేవి. పార్లమెంటు సమావేశాలకు ముందు ప్రభుత్వం పార్లమెంటు సభ్యులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి, రాష్ట్రానికి సంబంధించిన పెండింగులో ఉన్న సమస్యలను గురించి ఢిల్లీలో పార్లమెంటు సభ్యులకు చెప్పి , దాని గురించి ఢిల్లీలో పార్లమెంటు సభ్యులతోనూ, మంత్రులతోనూ, కేంద్ర ప్రభుత్వం తోనూ మాట్లాడి ప్రయత్నం చేయమనడం ఒక ఆనవాయితీ. 1996 వ సంవత్సరంలో నేను పార్లమెంటు సభ్యుడిగా ఉన్నాను. ఆ సమయంలో నేను మాట్లాడుతూ, ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి మాట్లాడి, ముఖ్యంగా 2000 సంవత్సరం తర్వాత కృష్ణా నదీ జలాలకు సంబంధించిన, అంతకు ముందున్న అగ్రిమెంట్సు అన్నీ పూర్తి అవుతాయి, మళ్లీ కొత్తగా ట్రిబ్యునల్ రావలసిన అవసరం ఉంది. అదనపు జలాలు ఇవ్వడం గురించి కొత్తగా వచ్చిన ట్రిబ్యునల్ కొన్ని నిర్ణయాలు చేయవలసి ఉంటుంది. అంతవరకూ కూడా మనం అదనపు జలాలను సంపూర్ణంగా వాడుకోవడానికి మనకు సంపూర్ణమైన స్వేచ్ఛ వుంది. 2000 వేల సంవత్సరం వరకూ ముఖ్యమంత్రి గా ఉండటానికి భగవంతుడు మీకు ఒక మంచి అవకాశాన్ని ఇచ్చాడు చంద్రబాబు నాయుడు గారు. మీరు కృష్ణకు సంబంధించిన ఇరిగేషన్ ప్రాజెక్టులు – మహబూబ్ నగర్ జిల్లా, నల్గొండ, రాయలసీమలకు సంబంధించి, ప్రకాశం, నెల్లూరు ప్రాంతంలో కొంత ఇది టచ్ అయ్యే కార్యక్రమాలన్నీ కూడా , ఈ 8 జిల్లాలలో కూడా , అక్కడ మేలు కలిగించే ప్రతి కార్యక్రమాన్నీ , అదనపు జలాల ద్వారా కృష్ణా నదీ జలాలను వాడుకునే ప్రతి కార్యక్రమాన్నీ కూడా మీరు పూర్తి చేయండి. ఆ విధంగా చేయడం ద్వారా ఈ ట్రిబ్యునల్ ద్వారా ఆంధ్ర ప్రదేశ్‌కు మరింత ఎక్కువగా నీరు తెచ్చుకోవడానికి అవకాశం ఉంటుంది అన్నాను. అందుకు ఇది మంచి అవకాశం . ఇంత మంచి అవకాశం ఇప్పుడు మీకు వచ్చింది. ఇంకా 4 సంవత్సరాల సమయం కూడా ఉంది మీకు. ఈ నాలుగు సంవత్సరాలలో దానిని చేయమని ఆ నాటి ముఖ్యమంత్రి గారికి అంటే చంద్రబాబు నాయుడు గారికి నేను 1996 వ సంవత్సరంలో చెప్పడం జరిగింది. ఆ రోజు ఆ ముఖ్యమంత్రి గారిని నేను అడిగితే, ఆ రోజు ఆయన పార్టీకి చెందిన ఒక రాజ్య సభ సభ్యురాలు, నేను ఆయనను ఏదో కువిమర్శ చేశానని భావించారు. అప్పుడు నేను మాట్లాడటంలో నా మాటలలో ఒక చిన్న పరుషమైన మాట దొర్లింది. అది ఏమంటే , చంద్ర బాబు నాయుడు గారూ, మీరు ఈ విధంగా చేస్తే చరిత్రలో శాశ్వతంగా నిలచిపోతారు, లేకపోతే చరిత్ర హీనులుగా మిగిలి పోతారని. చరిత్రలో శాశ్వతంగా నిలచి పోతారనడం అంతవరకూ అని ఆగి ఉంటే అది బాగానే ఉంది, కానీ నేను ఆ తర్వాత అన్న ఒకే ఒక్క పరుషమైన మాట, అది ' అలా చేయకపోతే చరిత్రహీనులుగా అవుతారని ' అనడం . ఆ మాట నేను అనకుండా ఉండాల్సింది. అలా అనడం అనవసరమైన విషయాలకు దారి తీసింది. ఆ విధంగా వారిని నేను ఆనాడు మీరు శాశ్వతంగా మిగిలిపోయేలా కార్యక్రమాలను చేయండి అని చెప్పి ఆగి ఉంటే బాగుండేది. అలా కాకుండా మరొక మాటను మాట్లాడటంతో ఆవిడకు నా మీద ఆగ్రహం కలిగింది. అది ఉగ్ర రూపం దాల్చింది. ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే, అవకాశం అన్నది ఒక మనిషికి గానీ, ఒక పార్టీకి గానీ ఎప్పుడూ రాదు. అలా అవకాశం వచ్చినప్పుడు మటుకు మనం దానిని ఉపయోగించుకోవాలి, దానిని వాడుకోగలగాలి. అప్పుడే మనం చరిత్రలో మనకంటూ ఒక స్థానాన్ని ఏర్పాటు చేసుకోగలుగుతాం అధ్యక్షా.

చంద్రబాబు నాయుడు గారు అధికారంలో ఉన్న 9 సంవత్సరాల కాలంలో 7 సంవత్సరాలు రాష్ట్రంలో కరువు వచ్చింది. అప్పుడైనా , రాష్ట్రంలో పెండింగులో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణాలను చేయాలి, రాష్ట్రంలో రైతాంగానికి మేళ్లు చేయాలి, రైతాంగాన్ని ఆదుకోవడానికి ప్రత్యేకమైన చర్యలు చేపట్టాలనే ఆలోచన వారు చేయలేదు. వారి ఆలోచనలు ఎందుకో వాటికి భిన్నంగా ఉన్నాయి. వారు వ్యవసాయం దండుగ అనుకున్నారు. ఆ మాటే అన్నారు కూడా.

వారి పార్టీకి సంబంధించిన కొంతమంది మంత్రులు ' రైతులకు పిచ్చిపట్టి ఆత్మహత్యలు చేసుకున్నారు ' అని అన్నారు. రైతుల ఆత్మహత్యలు ప్రతి రోజూ దినదినం వృత్తాంతం అయిపోతే, ఆత్మహత్యలు జరగడం లేదని బుకాయించడానికి వారు ప్రయత్నం చేశారు. ఉన్న నిజాలను చూడటానికి వారు ఒప్పుకోలేదు. వారు ఆత్మహత్యల గురించి మాట్లాడిన పద్ధతి ఎలా ఉందంటే, అవి అసలు ఎక్కడ జరుగుతున్నాయి ? ఆత్మహత్యలు జరిగినా అవి వారి సొంత గ్రామాలలోనో, సొంత కారణాల వల్లనో జరుగుతున్నాయి తప్ప మరొకటి కాదనేలా ఉన్నాయి.

బిజెపి పార్టీకి చెందిన దత్తాత్రేయ అనే ఆయన ' తిన్నది అరగక రైతులు ఆత్మ హత్యలు చేసుకున్నారని ' అన్నారు. అధ్యక్షా, ఎన్‌డిఏ ప్రభుత్వానికి గానీ, తెలుగు దేశం పార్టీ ప్రభుత్వానికి గానీ, ఇటు రాష్ట్రంలో గాని, అటు కేంద్రంలో గానీ , ఏ కొంచెం కూడా రైతులకు సంబంధించిన ఇబ్బందులను తీర్చాలన్న ఆలోచన లేనే లేదు. ఆ ఆలోచనా వారు చేయలేదు. అందువల్ల ఎన్‌డిఏ ప్రభుత్వం అక్కడ, తెలుగు దేశం ప్రభుత్వం ఇక్కడా ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టకుండా , గ్రామీణ వ్యవస్థ చిన్నాభిన్నం అయ్యేలా చేశాయి.

తర్వాత 2004 సంవత్సరంలో ఎన్నికలు వచ్చిన సమయంలో దేశంలో జి.డి.పి పెరిగిందని, కొన్ని చోట్ల ఆర్థికమైన మేళ్లు కొన్ని పట్టణాలలో వచ్చాయని షైనింగ్ అన్నారు. భారత దేశం వెలిగిపోతోంది అన్నారు. ఎనీ వే భారత దేశం వెలుగు వెలిగి పోతున్నది. కొంతమందికి మాత్రమే వెలిగిపోతున్నది. పట్టణాలలో, గ్రామాలలో ఉన్న సామాన్య మానవుడికి వెలగడం లేదు భారత దేశంలో. వారికి కావలసిందల్లా వాటా. అదే ఎన్నికల్లో ప్రస్ఫుటంగా కనిపించింది. ఆంధ్ర ప్రదేశ్ లో ఎన్నికల్లో కాంగ్రెసు పార్టీ కొన్ని మిత్ర పక్షాలతో కలసి, అదే కమ్యూనిస్టు, టిఆర్ఎస్‌లతో కలసి పోటీ చేసింది. మంచి మెజారిటీతో అధికారంలోకి కాంగ్రెసు పార్టీ రావడం జరిగింది. ఎన్నికల్లో కాంగ్రెసు పార్టీ గెలిచిన తర్వాత, కాంగ్రెసు పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల ముందు ఆ పార్టీ చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలని, ఆ విధంగా ఒక ఖచ్చితమైన ఆలోచనతో మేము పని చేశాము. మా గవర్నమెంట్ పని చేస్తున్నది.

మేము ఇక్కడ రాష్ట్రంలో అధికారంలోకి రాక ముందు ఎన్నికల మ్యానిఫెస్టోలో చేసిన వాగ్దానాలను గురించి మా పార్టీ నాయకురాలు సోనియా గాంధీ గారు మీరు చేసే వాగ్దానాలు అధికారం లోకి వచ్చిన తర్వాత పూర్తి చేయాలి. చేయలేనటువంటి , క్లిష్టమైన వాగ్దానాలు చేయకండి. ఆ విధంగా మీరు వాగ్దానాలు ఇచ్చేప్పుడు తప్పక అవి చేయగలమా లేదా అన్న ఆలోచన చేయవలసిందిగా , చేసిన వాగ్దానాలు నిలబెట్టుకునేలా ఉండేవే చేయండని చెప్పడం జరిగింది.

ఉచిత కరెంటుకు సంబంధించిన వాగ్దానం చేస్తున్నప్పుడు కూడా ఆమె ఆ విధంగానే మాకు ఆలోచన చేయండని చెప్పడం జరిగింది. మేము ఏదో ఉచిత కరెంటు ఇస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పినా కాంగ్రెసు పార్టీ అంత సులభంగా ఒప్పుకునే పరిస్థితి లేదు. ఆమె ముందుగానే, అంటే ఎన్నికల ముందే కాంగ్రెసు పార్టీ వారు చేసే వాగ్దానాలు అన్నీ నిలబెట్టుకునేలా ఉండేలా ఉన్నవాటినే ఆలోచించి చేయమని చెప్పడం జరిగింది. ఆ విధంగా మేము ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన వాగ్దానాలన్నీ నిలబెట్టుకునే విధంగా ఒక ఖచ్చితమైన ఆలోచనతో చేసి, పని చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. మేము అధికారం లోకి రాక ముందే మా పార్టీ అధ్యక్షురాలు, చాలా స్పష్టమైన ఖచ్చితంగా అమలు చేయగలిగే వాగ్దానాలనే చేయవలసిందిగా మాకు చెప్పారు. మేము ఆ విధంగానే చేశాము. ప్రణాళిక రచించింది మీరు, ఎన్నికల మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్‌గా వ్యవహరించింది మీరు. కాంగ్రెసు పార్టీకి సంబంధించిన వారు. ఉచిత విద్యుత్‌కు సంబంధించి ఆ రోజు కాంగ్రెసు పార్టీ మేనిఫెస్టోలో పెడితే కేంద్రలో కాంగ్రెసు పార్టీ అంత సులభంగా ఒప్పుకోనే ఒప్పుకోలేదు. సోనియా గాంధీ గారు నన్నూ , ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునీ అక్కడకు పిలిపించి , ఇవి చేయలేమని ఇక్కడ ఆర్థిక శాస్త్రవేత్తలు అంటున్నారు. ఉచిత విద్యుత్ ఇవ్వగలుగుతామా లేదాన్న విషయాన్ని ఒకసారి పరిశీలన చేయండని , మీరు ముందు మాట చెప్పి తర్వాత చేయలేకపోతే, మీ ఒక్కరికే కాదు మొత్తం భారత దేశంలో కాంగ్రెసు పార్టీకే నష్టం వస్తుంది. కాబట్టి దయచేసి ఒకటికి రెండు సార్లు ఆలోచన చేయమని మాకు చెప్పడం జరిగింది. మోహన్ సింగ్ గారికి కూడా ఆ రోజు ఈ విషయంలో తీవ్రమైన అభ్యంతరాలున్నాయని చెప్పడం జరిగింది. అప్పుడున్న పరిస్థితులను బట్టి మళ్లీ ఒకసారి ఆలోచన చేయమని వారు చెప్పడం జరిగింది. ప్రణబ్ ముఖర్జీ గారూ చెప్పారు. మా అధ్యక్షురాలు సోనియా గాంధీ గారు కూడా చాలా గట్టిగా మళ్లీ ఒకసారి ఆలోచన చేసుకోమని చెప్పడం జరిగింది. చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోలేకపోతే మేము ఒప్పుకోమని వారు చాలా ఖచ్చితంగా మాకు చెప్పడం జరిగింది.

మ.12.50

అది కాంగ్రెస్‌పార్టీకి ఉన్న నిబద్దత అని మనవిచేస్తున్నాను. మహాత్మాగాంధీగారి వారసులు, నెహ్రూగారి వారసులు, ఇందిరాగాంధీగారి వారసులు, రాజీవ్‌గాంధీగారి వారసులు కాంగ్రెస్‌లో ఉన్నారు. ఈరోజు సోనియాగాంధీగారు మాపార్టీకి అధ్యక్షురాలిగా ఉండి అటువంటి నిబద్ధతతో వ్యవహరిస్తున్నారు కాబట్టి, మాకు ఇంత గట్టిగా ఆదేశాలు ఇచ్చారు కాబట్టి ఎన్ని రకాల ఇబ్బందులు వచ్చినా అమలుచేస్తున్నాము. మేము ఆరోజు ఒకటి, రెండుసార్లు ఆలోచన చేసుకున్న మాట వాస్తవం. ఇది కేవలం రాజకీయపరమైన వాగ్దానం కాదు. రైతాంగానికి సంబంధించి, మరీ ముఖ్యంగా తెలంగాణా రైతాంగానికి సంబంధించిన సంక్షోభం తీరాలంటే ఇది అవసరమని గట్టిగా నమ్మాము. రాష్ట్రంలో 23 లక్షల పంపుసెట్లు ఉన్నాయి. ఇందులో దాదాపు 60% పంపుసెట్లు ఒక్క తెలంగాణాలోనే ఉన్నాయి. తెలంగాణా ప్రాంతం మరింత తీవ్రమైన ఇబ్బందుల్లో ఉంది. వారికి ఉన్న ఒకే ఒక్క ఆధారం గ్రౌండ్ వాటర్. భూగర్భ జలాలను బయటకు తీయటం చేయాలి. ప్రక్కన ఉన్న ప్రాజెక్ట్ రైతులు ప్రభుత్వానికి వంద రూపాయలో లేక యాభై రూపాయలో వాటర్ సెస్ రూపంలో కడితే ఆ రైతులు వేసుకున్న పంటలకు నీరిచ్చే కార్యక్రమం చేస్తోంది. వారు, వీరు పండించే పైరు ఒకటే అయినప్పుడు, దిగుబడి ఒకటే అయినప్పుడు, ఆదాయం ఒకటే అయినప్పుడు ఖర్చులో తేడాను తప్పనిసరిగా తీసివేయాల్సిన అవసరం ఉందనే గట్టి నిర్ణయంతో రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ ఆరోజు ఆలోచనచేసి కేంద్రాన్ని ఒప్పించి, కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని ఒప్పించి అత్యంత ప్రధానమైన వాగ్దానంగా ఉన్న ఉచిత విద్యుత్‌ను అమలుచేశామని మనవిచేస్తున్నాను. దీనితోపాటు ఆరోజు రైతులకు సంబంధించి పేరుకుపోయిన విద్యుత్ బకాయిలను రద్దుచేస్తామని అన్నాము. రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లను కాలపరిమితిలో పూర్తిచేస్తామని అన్నాము. డ్వాక్రా

మహిళలకు పావలా వడ్డీకే ఋణాలు ఇప్పిస్తామని చెప్పాము. వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు రూ.225 పెన్షన్ ఇస్తామని చెప్పాము. ప్రతినెల ఒకటో తారీఖున వారివారి ఇళ్లకే ఆ పెన్షన్స్ చేర్పించే ఏర్పాటుచేస్తామని చెప్పాము. అర్హత ఉన్న ప్రతిఒక్కరికి రేషన్ కార్డ్స్ ఇప్పించే ఏర్పాటుచేస్తామని చెప్పాము. రైతాంగానికి సంబంధించిన పంట ఋణాలను పెంచుతామని అన్నాము. పంట ఋణాలకు సంబంధించిన వడ్డీని బాగా తగ్గిస్తామని చెప్పాము. రాష్ట్రంలో ఇళ్లులేని ప్రతి నిరుపేదకు ఇళ్లు కట్టించే ఏర్పాటుచేస్తామని చెప్పాము.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: ఇందిరాక్రాంతి భూపంపిణి పథకం ఉన్నది సర్.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి: మా రఘువీరారెడ్డి ప్రక్కన ఉంటే ప్రాప్టింగ్ ఎక్కువ అవుతుంది, నాకు ఇబ్బంది అవుతుంది. రఘు, నేను ఒకటి రెండు మరచిపోయినా ఇబ్బంది లేదు, అన్నీ చెప్పవలసిన పనిలేదు. ప్రధానమైనవి చెప్పాను. భూపంపిణి, ఆరోగ్యశ్రీ ఇటువంటివి కూడా ఉన్నాయి. ఇప్పటికే నేను చెప్పినవి పది అయినవి. అక్కడతో ఆపుదాము. ఇంకా చెప్పనివి కూడా చాలా చేశాము. మూడు సంవత్సరాల మా ప్రభుత్వ హయాంలో మేము చెప్పి చేయనివి ఏవి ఉన్నాయో చెప్పగలుగుతారా అని అడుగుతున్నాను.

శ్రీ వై. వెంకట బాబూ రాజేంద్రప్రసాద్: స్థానికసంస్థలకు అధికారాలు ఇస్తామని చెప్పారు సర్. దానిని కూడా మీరు చెప్పాలి. 19-03-2004 నాడు చెప్పారు. ముఖ్యమంత్రిగారే అడిగారు సర్. వారు చెబుతుంటే కాంగ్రెస్‌వారు గాంధీభవన్‌లో ప్రసంగం విన్నట్లు విన్నాము సర్. ఎక్కడా అబ్జక్ట్ చేయలేదు.

MR. CHAIRMAN: Let the reply be completed.

శ్రీ వై. వెంకట బాబూ రాజేంద్రప్రసాద్: ముఖ్యమంత్రిగారు అడిగారు సర్.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి: నేను చెప్పగలుగుతారా అని అడిగింది ఇప్పుడు చెప్పమని కాదు, మీరు నోట్ చేసుకోండి, క్లారిఫికేషన్స్ టైమ్‌లో అడగమని అర్థం. అది పద్ధతి.

శ్రీ వై. బాబూ రాజేంద్రప్రసాద్: మీరు ఎంత తాపీగా చెప్పినా విన్నాము.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి: నో,నో, అది పద్ధతి కాదమ్మా!

MR. CHAIRMAN: Rajendra Prasad is giving compliments.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి: ఈ స్పీచ్ తరువాత మీకు క్లారిఫికేషన్స్‌కు అవకాశం ఉంటుంది. మీరు నోట్ చేసుకోండి. తప్పకుండా I will again respond. అన్నీ చెప్పటానికి నాకు సమయం లేదు, వీలు లేదు కాబట్టి నేను కొన్నింటికే కన్‌ఫైన్ అవుతున్నాను. అధ్యక్షా, మొదటి ప్రధానమైన అంశం ఉచిత విద్యుత్ ఇచ్చే కార్యక్రమం. ఇంతకుముందు తెలుగుదేశంపార్టీ సభ్యులు మాట్లాడుతూ మేము 12 గంటలు కరెంట్ ఇస్తామని అన్నామన్నారు. మా ఎన్నికల మేనిఫెస్టో మీరు చూశారా? చూడకుంటే దయచేసి చూడండి. మేము ఉచిత విద్యుత్ ఇస్తామన్నాము. It implies that ఆ రోజు ఏ మేరకు కరెంట్ ఇస్తున్నారో ఆ కరెంట్ ఇస్తామని,

అంతకంటే నాణ్యత తక్కువలేని కరెంట్ ఇస్తామని చెప్పాము. వారు ఆ కరెంట్‌ను డబ్బు తీసుకుని ఇచ్చారు, మేము డబ్బు తీసుకోకుండా ఇస్తామని అన్నాము. పల్లె రఘునాథరెడ్డిగారూ, యాదగిరిగారూ, నేను అంటున్నాను, మీరు అధికారంలో ఉండగా 2003 జనవరినుండి రైతాంగానికి 7 గంటలు మాత్రమే కరెంట్ ఇచ్చిన విషయం వాస్తవం అవునా, కాదా? అది కూడా రెండు విడతలుగా, రాత్రిళ్లు కూడా, పగలు మాత్రమే కాదు రాత్రిళ్లు కూడా కలుపుకుని రెండు విడతలలో ఇచ్చారు. మీరు ఈ విషయం క్లారిఫికేషన్స్‌లో అడగండి. మీరు వాస్తవం కాదంటే ఎటువంటి ఎంక్వైరీ అయినా, మీరు చెప్పిన ఎంక్వైరీ వేయించటానికి నేను సిద్ధంగా ఉన్నాను. 2003 సంవత్సరం జనవరినుండి, తెలుగుదేశంపార్టీ ప్రభుత్వం అధికారంలో ఉండగా, మీరు అధికారంలో ఉన్న చివరలో, ఆల్‌మోస్ట్ 16, 17 నెలలపాటు 7 గంటల కరెంట్ మాత్రమే ఇచ్చారు. రెండు విడతలుగా ఇచ్చారు. రాత్రిళ్లు కరెంట్ ఇచ్చే కార్యక్రమం మీరు వచ్చిన తరువాత జరిగిందని నేను అనటంలేదు. రాత్రిళ్లు కరెంట్ ఇచ్చే కార్యక్రమం గత 30, 40 సంవత్సరాలుగా, నేను చిన్నప్పటినుండే చూస్తున్నాను. ఇది క్రొత్తగా జరిగిన కార్యక్రమం కాదు. రెండు విడతలుగా కరెంట్ ఇచ్చే కార్యక్రమం జరుగుతోంది. అంతేకాకుండా మీరు అధికారంలో ఉన్న చివరి 16 మాసాలు 7 గంటలు కరెంట్ ఇచ్చే కార్యక్రమం జరిగింది. ఈరోజు కూడా అదే కరెంట్ ఇస్తున్నాము. మీరు ఛార్జెస్ తీసుకుని ఆ కరెంట్ ఇచ్చారు, మేము ఛార్జెస్ తీసుకోకుండా అదే కరెంట్ ఇస్తున్నాము.

ఎక్కడైనా, ఎప్పుడైనా అవసరం ఎక్కువైతే విద్యుత్ కొనుగోలు చేస్తున్నాము. మీరు ఉన్న చివరి సంవత్సరంలో 2003-04లో వ్యవసాయానికి 11,350 మిలియన్ యూనిట్ల కరెంట్ ఇస్తే మేము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 11,450 మిలియన్ యూనిట్ల కరెంట్ ఇచ్చాము. రెండవ సంవత్సరంలో 12,647 మిలియన్ యూనిట్లు, మూడవ సంవత్సరంలో 13,398 యూనిట్లు ఇచ్చాము. ఒక్కొక్క వెయ్యి యూనిట్ల ఖరీదు కనీసం రూ.200 కోట్లు పైన ఉంటుంది. రఘునాథరెడ్డిగారు లెక్కలువేసి మరీ చెప్పారు. వారేదో 9 గంటల కరెంట్ ఇచ్చినట్లు, మేము 2 గంటలు తగ్గించి ఇస్తున్నట్లు, దానివలన మాకు ఇంత మిగిలిందని, మొత్తం మీద ఉచితంగా కరెంట్ ఇస్తున్నప్పటికీ మాకు అదనంగా ఆదాయం వస్తోందని లెక్కలు చూపించే ప్రయత్నం చేస్తున్నారు. తప్పు నాయనా.

ప్రతి విషయంలోనూ, ఇళ్లు కట్టే విషయంలోనూ ఆవిధంగానే చేస్తున్నాము. మేము అధికారంలోకి రాకముందు చేసిన వాగ్దానం ఏమంటే ఈ 5 సంవత్సరాలలో అందరికీ ఇళ్లు కడతామని చెప్పాము. మేము అధికారంలోకి వచ్చిన మొదటి 2 సంవత్సరాలలో 12 లక్షల ఇళ్లు పూర్తిచేశాము. ఇంకా ఇళ్లు లేనివారు ఎంతమంది ఉన్నారనేది రఫ్‌గా ఎస్టిమేట్ చేయిస్తే ఇంకా దాదాపు 55 లక్షలనుండి 60 లక్షలవరకు ఇళ్లు లేని కుటుంబాలు రాష్ట్రంలో ఉన్నాయనేది లెక్కల్లో తేలింది. మేము అధికారంలోకి వచ్చేముందు తయారుచేసిన ఎన్నికల మేనిఫెస్టోలో 30, 35 లక్షల కుటుంబాలకు ఇళ్లు లేవని అన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి రెండు సంవత్సరాల తరువాత, 12 లక్షల ఇళ్లు కట్టినతరువాత చూస్తే మరో 50 లక్షల కుటుంబాలవారికి ఇళ్లు లేవని తెలిసినప్పుడు ఎప్పటికి ఈ సమస్య పరిష్కారం కావాలని మమ్మల్ని మేము ప్రశ్నించుకున్నాము. ఎన్నికలప్పుడు మాటలు చెప్పి అధికారంలోకి రావటం కాదు. మేము ఈ 5 సంవత్సరాలలో ఇళ్లులేని ప్రతి ఒక్కరికి ఇళ్లు ఇచ్చే కార్యక్రమం చేస్తామని చెప్పాము. 5 సంవత్సరాల్లో, ఎన్నికలకంటే ముందు ఏ ఒక్క గ్రామానికి వెళ్లినా, ఇళ్లులేనివారు ఏ ఒక్కరైనా ఉన్నారా అని గ్రామసభపెట్టి అడిగితే ఒక్క చెయ్యి కూడా లెగవకుండా చేసే కార్యక్రమం చేద్దామని అనుకున్నాము. ఆవిధంగా చేయకపోతే చెప్పిన మాటను తప్పినవారము అవుతాము. ఎంత కష్టమైనా ఇందిరమ్మ అనే ఒక కొత్త కాన్‌సెప్ట్‌ను తీసుకువచ్చాము. నాకు తెలిసి భారతదేశంలో ఎక్కడా కూడా ఇలా జరగలేదు. రాష్ట్రం మొత్తంలో మండలం ఒక యూనిట్‌గా లేక మునిసిపాలిటి ఒక యూనిట్‌గా

తీసుకుని, మూడు భాగాలుగా విభజించి ఒక్కొక్క మండలంలో మూడవ భాగం గ్రామాలను మొదటి సంవత్సరం, మరో మూడవ భాగం రెండవ సంవత్సరం, మరో మూడవ భాగం గ్రామాలను మూడవ సంవత్సరం చొప్పున రాబోయే మూడు సంవత్సరాలలో కనీస మౌలిక వసతులైన మంచినీరు, గ్రామానికి ఒక రోడ్డు, ఎ.ఎన్.ఎమ్. సెంటర్, అంగన్‌వాడి సెంటర్, స్కూల్ బిల్డింగ్‌వంటి కనీస మౌలిక వసతులు ఏర్పాటుచేయగలిగితే ఈ మూడు సంవత్సరాలలో కనీసం ప్రతి గ్రామాన్ని ఫోకస్డ్‌గా తీర్చిదిద్దగలుగుతామనే ఆలోచనతో మేము ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టాము. సంవత్సరం పూర్తి అయినది. పోయిన సంవత్సరం ఇందిరమ్మలో మూడవ భాగం గ్రామాల్లో 17 లక్షల 67 వేల ఇల్లు చేపట్టటం జరిగింది. అవి ఈ మార్చికల్లా పూర్తికావాలి. క్రొత్త కార్యక్రమం, ఇంత పెద్దస్థాయిలో చేపట్టిన కార్యక్రమంలో సిమెంట్ అవసరాలు ఎక్కువ అయ్యాయి, స్టీల్ అవసరాలు ఎక్కువ అయ్యాయి, ఇసుక అవసరాలు ఎక్కువ అయ్యాయి, ఆఖరకు మెటల్ అవసరాలు కూడా ఎక్కువ అయ్యాయి. మేసన్స్ అంటే టాపీ పనివారు కూడా కావలసినంతమంది లేరు. I should congratulate all the officers of my government. చాలా బాగా కష్టపడి పనిచేస్తున్నారు. చాలామంది మా శ్రేయోభిలాషులు అన్నారు, ఇన్ని ఇళ్లు తీసుకుంటే ఏవిధంగా పూర్తిచేయగలుగుతారని అన్నారు. మధ్యలో సిమెంట్ ధరలు పెరిగాయి. రకరకాల సమస్యలు మధ్యలో వచ్చాయి.

తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు హౌస్ కన్‌స్ట్రక్షన్‌కు ఇచ్చింది, వీకర్ సెక్షన్స్ హౌసింగ్‌కు ఇచ్చింది రూ.20,000 అయితే మేము దానిని రూ.25,000 చేశాము. అది కూడా సరిపోలేదు. ఇంతలో నేషనల్ రూరల్ ఎంప్లాయ్‌మెంట్ ప్రోగ్రామ్ వచ్చింది. దానిద్వారా ఇంటికి సంబంధించి, ఇంటి పరిసర ప్రాంతాలలో లెవలింగ్‌కుగాని లేక ఫౌండేషన్ తీసుకునే విషయంలో లబ్దిదారుడు ఎంతో కొంత కష్టపడతాడు కాబట్టి తన శ్రమను కూడా అందులో లెక్కించి మరో రూ.3,200 ఇప్పించే కార్యక్రమం చేశాము. ప్రతి ఇంటికి బాత్రూమ్, లెట్రిన్ మంజూరుచేయించి దానికి మరో రూ.3,200 ఇప్పించే కార్యక్రమం చేశాము. ఇది కూడా చాలకపోతే ఇందిరాక్రాంతి పథకంద్వారా రూ.5,000 నుండి రూ.10,000 అదనంగా ఋణం ఇప్పించే కార్యక్రమం చేశాము. ఇన్ని రకాలుగా చేశాము. స్టాఫ్ ప్రాబ్లమ్ చాలా ఉన్నది. స్టాఫ్‌ను అవసరమైన మేరకు పెంచగలిగాము. రకరకాలైన కష్టాలు ఉన్నాయి. ఇప్పుడు ఆల్‌మోస్ట్ ప్రతి 15 రోజులకు లేదా ప్రతి నెల రోజులకు ఒకసారి నా లెవెల్లో మీటింగ్‌పెట్టి ఎన్నెన్ని కష్టాలు ఉన్నా ప్రతి ఇబ్బందిని అధిగమించే కార్యక్రమంచేస్తున్నాము. పోయిన సంవత్సరం మొదలుపెట్టిన 17 లక్షల ఇళ్లు మే నెల చివరి లోపల కనీసర 90% తప్పనిసరిగా పూర్తవుతాయి. We are trying to do our best. We know that there are lot of problems. We have to overcome these problems.

అధ్యక్షా, అదేవిధంగా పెన్షన్స్ విషయానికి వస్తే ఈ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చివరి రోజు వరకు కూడా రాష్ట్రంలో పెన్షన్స్ దాదాపు 18 లక్షలవరకు ఇచ్చారు. మేము అధికారంలోకి రాగానే మరో 2 లక్షలు పెంచి దాదాపు 20 లక్షల పెన్షన్స్ ఇచ్చాము. కరెక్ట్ ఫిగర్ నావద్ద లేదు, దాదాపుగా 21 లక్షల పెన్షన్స్ ఇచ్చాము. పెన్షన్స్ విషయంలో నాకు కొన్ని ఖచ్చితమైన అభిప్రాయాలు ఉన్నాయి. నేను పాదయాత్ర చేసే సమయంలో చాలా చోట్ల గ్రామాల్లో నాకు ముందు కనపడినవారు పెన్షన్స్ కావాలని అడిగేవారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఆరోజు యాభై రూపాయలో, డెబ్బై అయిదు రూపాయలో పెన్షన్‌గా ఇచ్చేవారు. వారిని చాలామందిని అడిగాను. ఏమ్మా, మీకు చూసుకోవటానికి పిల్లలు లేరా, కొడుకులు లేరా, కూతుళ్లు లేరా, ఏమిటి మీ పరిస్థితి అని అడిగితే వారు అన్నారు, నాయనా, ఉన్నారు, కాని వారు వారిని చూసుకోవటానికే కష్టమౌతున్నది, మమ్మల్ని ఏమి చూసుకుంటారని అన్నారు.

ను. 1.00

వాళ్లను వాళ్లు చూసుకోవడమే కష్టంగా ఉంది, ఇంక మమ్మల్ని ఏమి చూస్తారు అని అన్నారు. వారి పిల్లలు వారిని చూసుకోలేకపోయినా వారి పిల్లల మీద కోపం లేదు వారికి. వారి పిల్లలు పడుతున్న ఆర్థిక స్థితిగతులను చూసి వారిని వారుచూసుకోవడమే కష్టంగా, వారి పిల్లలను చూసుకోవడమే కష్టంగా ఉంది ఇంక మమ్మల్ని ఏమి చూస్తారు అని అన్నారు. అంత తీవ్రమైన ఇబ్బందులలో ఉన్నారు. ముప్పై సంవత్సరాలు గవర్నమెంట్ సర్వీస్ చేసి, పది వేల రూపాయలు, ఇరవై వేల రూపాయలు పెన్షన్ తీసుకొని, ఐ.ఎ.ఎస్ ఆఫీసర్స్ అయితే రిటైర్డ్ అయిన తరువాత కూడా నలభై వేల రూపాయలు తీసుకుంటున్నారు. రిటైర్డ్ అయిన తరువాత వారికి పెన్షన్స్ వస్తాయి. ధనవంతులకైతే ఏ విధమైన ఇబ్బంది ఉండదు. మంచి కోడలుంటే నా అత్తను బాగా చూసుకోవాలని అనుకుంటుంది. అదే ఆమె తిడుతుంటే, ఇంకా పోలేదని అనిపిస్తుంది. కాని ఆ ముసలి వాళ్లకు ఎంతో కొంత నెల నెలా డబ్బు వస్తుంటే, అంత ఇబ్బంది అనిపించదు. మనకు కొన్ని సార్లు తెలియకుండానే ఆలోచనలు వస్తుంటాయి. అటువంటి ఆలోచనలు గుర్తుకు తెచ్చుకొని, వారికున్న ఇబ్బందులను గుర్తుకు తెచ్చుకొని నేను పాదయాత్ర చేస్తున్నప్పుడు చెప్పాను. ప్రతి వాడికి పెన్షన్స్ ఇచ్చే కార్యక్రమం చేస్తామని చెప్పాను, అర్హుడైన ప్రతి ఒక్కరికీ ఇస్తామని చెప్పాను. ఈ విధమైన అనాలసిస్ ఆరోజు చెయ్యడం జరిగింది. డెస్టిట్యూట్స్‌కి మట్టుకే కాదు అందరికీ ఇవ్వాలని మా ఉద్దేశ్యం. అంతకు ముందు నేను చెప్పిన 21 లక్షల మందికి కాక మరో 9 లక్షలతో కలిపి మరో ముప్పై లక్షల మందికి పెన్షన్స్ ఇందిరమ్మ పెన్షన్స్ ద్వారా ఇస్తున్నాము. ఈ సంవత్సరం మరో ఇరవై లక్షల మందికి, రెండవ ఫేజ్‌లో, మూడవ ఫేజ్‌లో ఇస్తాము. దాదాపు యాభై లక్షల మందికి ఇస్తాము. రాష్ట్ర జనాభా ఎనిమిది కోట్లయితే, యాభై లక్షల మందికి ఇస్తాము. భారతదేశంలో ఏ ఒక్క రాష్ట్రంలో ఈ విధంగా లేదని మనవిచేస్తున్నాను. వారికి పిల్లలున్నారా లేదా అని చూడడం లేదు. ఆ పిల్లలకి ఉన్న ఇబ్బందులను గమనించి ఈ కార్యక్రమాలు చేస్తున్నాము.

అధ్యక్షా, ప్రభుత్వం సంక్షేమ రంగం గురించి ఎక్కువ ఆలోచించాలి. The Government should absolutely act as a Compassionate Government. The Government has to take care of welfare of the common man - poor man. అది అన్నింటికంటే అత్యంత ప్రధానం. ఇల్లు కట్టే కార్యక్రమం, పెన్షన్స్ ఇచ్చే కార్యక్రమం, రేషన్ కార్డ్స్ ఇచ్చే కార్యక్రమాలు చేస్తున్నాము. వారి యొక్క స్థితిగతులు మారాలనే ఉద్దేశ్యంతో పావలా వడ్డీకి రుణాలిస్తున్నాము. ఇది సాధారణ కాన్సెప్ట్ కాదు. It is a very novel concept. ఇందిరా గాంధి గారు బ్యాంకులు జాతీయకరణ చేసిన రోజున, బ్యాంకులున్నవి పట్టణాలకో, భూస్వాములకో, వ్యాపారస్తులకో మేలు చెయ్యడం కోసం కాదు, బ్యాంకులు సామాన్య మానవుడి, బీదవాడి తలుపు తట్టాలి అని చెప్పి బ్యాంకులను జాతీయకరణ చేశారు. ఆ రోజున she brought a differential rate of interest. తక్కువ ధరకు, తక్కువ ఇంట్రస్ట్‌కు ఇచ్చే ఏర్పాటు చేసారు. అంటే నాలుగు శాతానికి డిఫరెన్షియల్ ఇంట్రస్ట్ రేట్ అన్నారు. డి.ఐ.ఆర్ అన్నారు. ఇందిరమ్మ పోయిన తరువాత డి.ఐ.ఆర్ గురించి దాదాపు పూర్తిగా మరచిపోయిన పరిస్థితి ఉంది. మెర్సిడాస్ బెంజ్ కార్ కొనాలంటే ఆరు శాతానికి, ఏడు శాతం వడ్డీకి వచ్చే పరిస్థితి ఉంది. పేద వాడికి సెల్ఫ్ ఎంప్లాయిమెంట్, డ్వాక్రా మహిళలు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ద్వారా డబ్బు తీసుకోవాలనుకుంటే రూపాయి పావలా వడ్డీ బ్యాంక్స్ ఛార్జ్ చేసే పరిస్థితి వస్తుంది. ఇది తప్పు అని

అనిపించింది. అందుకే ఎన్నికల ప్రణాళికలో చాలా గట్టిగా వాగ్ధానం చేసాము. ఏ ఇబ్బందులు వచ్చినా మూడు శాతం ఇంట్రస్ట్‌కు బీద వాళ్లకు డ్వాక్రా మహిళా గ్రూప్స్ ద్వారా రుణాలు ఇప్పించే కార్యక్రమం చేస్తామని చెప్పాము. ఇవ్వాళ గర్వంగా చెప్పుకుంటున్నాము. మేము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో 11 వందల కోట్ల రూపాయలు బ్యాంకుల ద్వారా డ్వాక్రా మహిళలకు రుణాలిప్పించ్చాము. తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్న చివరి సంవత్సరంలో ఏడు వందల కోట్ల రూపాయలు డ్వాక్రా మహిళలకు రుణాలిచ్చింది. ఆ ఏడు వందల కోట్లరూపాయలు 15 శాతం వడ్డీతో ఇచ్చారు. మేము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో పావాల వడ్డీ కార్యక్రమాన్ని మొదలు పెట్టాము. మేము చేసిన కార్యక్రమం ఏమిటంటే, This is differential interest rate. This is straightaway linked up to their prompt payment. ఎప్పుడైతే అప్పు చేసుకున్న వారు క్రమశిక్షణతో వాళ్లు తీసుకున్న అప్పును సక్రమంగా చెల్లించే కార్యక్రమం చెయ్యగలుగుతారో అప్పుడే ఇది వర్తిస్తుంది అనే కండిషన్ పెట్టి ...
మ. 1.10

నేను చాలా చోట్ల బ్యాంకర్లను అడిగాను. దీని వల్ల మీకు మేలుందా, ప్రయోజనం ఉందా అని అడిగాను. What is your impression about this అని అడిగాను. మేము ఇంతకు ముందు అప్పులిచ్చిన వారి దగ్గరకు వెళ్లి వసూలు చేసే ప్రయత్నం చేసే వాళ్లము, ఇప్పుడేమో గడువు తీరక ముందు వాళ్లంతట వాళ్లు వచ్చి కట్టిపోతున్నారని బ్యాంకర్లు చెబుతున్నారు. ఈ విధంగా కట్టకపోతే 3 పర్సెంట్ వడ్డీ వర్తించదు, కడితేనే మూడు శాతం వడ్డీ వర్తిస్తుంది. మేము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో పదకొండు వందల కోట్ల రూపాయలు మట్టుకే బ్యాంకులు ఇందిర క్రాంతి పథకం ద్వారా ఇచ్చాయి. పేరు కూడా ఇందిర క్రాంతి అని పెట్టాము. మాకు కమిట్ మెంట్ ఉంది. ఇందిరమ్మ గురించి, ఇందిరమ్మ ఆలోచనల గురించి ఈ కార్యక్రమాలు చేస్తున్నాము కాబట్టి ఆ పేరు పెట్టాము. మొదటి సంవత్సరం పదకొండు వందల కోట్ల రూపాయలైతే, రెండవ సంవత్సరం 2100 కోట్ల రూపాయలు, మూడవ సంవత్సరం3500 కోట్ల రూపాయలు, ఈ సంవత్సరం 5500 కోట్ల రుపాయలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని బ్యాంకర్స్ చెబుతున్నారు. మరొక్క అయిదు సంవత్సరాలలో ఈ 5500 కోట్ల రూపాయలు 55 వేల కోట్ల రూపాయలు అవుతాయి. ఈ విధంగా లక్ష కోట్ల రూపాయల రుణం నా అక్కలకు, చెల్లెళ్లకు, బీద వర్గాల వారికి, బలహీన వర్గాల వారికి బ్యాంకుల ద్వారా ఈ రాష్ట్రంలోని మహిళలకు వస్తుందని మనవిచేస్తున్నాము.

అధ్యక్షా, ఈ కార్యక్రమాన్ని ముందు గ్రామాలలో ఎక్కువగా కాన్సన్‌ట్రేట్ చేసాము. పట్టణాలలో ఈ కార్యక్రమాన్ని చెయ్యాలని మొదలు పెట్టాము. వచ్చే రెండు సంవత్సరాలలో పట్టణాలలో అడిషనల్‌గా గ్రూప్స్ ఏర్పాటు చేస్తాము. 25, 30 లక్షల మందిని పట్టణాలలో ఐ.కె.బి ద్వారా తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాము. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న చివరి రోజు వరకూ నాలుగు లక్షల నలభై అయిదు వేల గ్రూపులున్నాయి. మేము అధికారంలోకి వచ్చిన తరువాత రెండు లక్షల గ్రూపులు పెరిగాయి. గ్రూపులు పెరగడమే కాదు రెండు లక్షల గ్రూపులలో the amount of money they handled through Banks is unimaginable. That is more important. అంత పెద్దఎత్తున ఈ కార్యక్రమం జరుగుతుంది. సమయం చాలా తక్కువ ఉంది. ఎక్కువ సవయం తీసుకోకూడదని అనుకుంటున్నాను. I will try as brief as possible.

మన రఘునాథరెడ్డి గారు చెప్పిన విషయాలపై చెప్పాలంటే ఎక్కువ సమయం పట్టేటట్లు ఉంది. ఇవన్నీ ఏవిధంగా చెయ్యగలుగుతున్నాము? ఇరిగేషన్ విషయానికొస్తే, రాష్ట్రానికి సంబంధించి ప్రతి పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పాము. అంతకు ముందు, అంటే, మేము అధికారంలోకి వచ్చే నాలుగు సంవత్సరాల ముందు అనుకుంట, చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అసెంబ్లీలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చెయ్యమని మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అడిగితే ఎక్కడ నుండి తెస్తాము, నలభై యాభై కోట్ల రూపాయలు అవుతాయి అని అన్నారు. మేము అధికారంలోకి వచ్చినతరువాత ఎంత వ్యయప్రయాసకైనా ఓర్చి, ఏదో విధంగా చెయ్యాలి అని అనుకున్నాము. రాష్ట్రానికి సంబంధించిన శాశ్వతమైన, సమగ్రమైన అభివృద్ధి మరీ ముఖ్యమంగా గ్రామాలలో ఆర్థిక పరిపుష్టి రావాలంటే పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టవలసినఅవసరం పూర్తిగా ఉంది. రాష్ట్రంలో మొత్తం దాదాపు మూడు కోట్ల అరవై లక్షల ఎకరాల భూమి సాగులో ఉంది. ఇప్పటికీ కేవలం ముప్పై, ముప్పై అయిదు శాతం సేద్యపు నీటి అవసరాలు తీరుతున్నాయి. మరో డెబ్బై శాతం సేద్యపు నీటి అవసరాలు తీరడానికి అవకాశం లేకుండా ఉంది. కనీసం ఈ 5 సంవత్సరాలలో మంచి కార్యక్రమం మొదలుపెడదాము, పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేసే ప్రయత్నం చేద్దాము అనే మిషన్ జీల్ తో సాధారణ గవర్నమెంట్ ప్రోగ్రామ్ అనకుండా, ఒక మిషనరీ జీల్ అనే దాంట్లో ఉండాలని, మా చిత్తశుద్ధి ప్రజలకే కాదు, ప్రభుత్వ అధికారులకు తెలియాలి, సిస్టమ్‌కి తెలియాలనే ఉద్దేశ్యంతో జలయజ్ఞం అని పెట్టాము. ప్రతి పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన చేపట్టాలని చేస్తుంటే, ప్రతిపక్షాలు అనేక రకాలుగా దుమ్మెత్తిపోశారు. ఎక్కడుంది డబ్బు అన్నారు, నీళ్లె ఎక్కడున్నాయి అన్నారు. అవినీతి ఉందని గల్లీ నుండి ఢిల్లీ దాకా కోర్టులలో కేసులు వేశారు. హైకోర్టుకు వెళ్లారు, సుప్రీంకోర్టుకు వెళ్లారు. అన్ని రకాల ఇబ్బందులను అధిగమించాము.

మిస్టర్ ఛైర్మన్ : ఎట్లా అయినా కంప్లీట్ చేస్తామని అన్నారు. బారో ఆర్ బెగ్, తప్పకుండా చేస్తామని చెప్పారు.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి : థాంక్యూ. మూడు సంవత్సరాల తరువాత ఇవ్వాళ గర్వంగా చెప్పగలుగుతున్నాను. మేము మొదలుపెట్టిన ప్రతి కార్యక్రమం తప్పనిసరిగా అనుకున్న కాలపరిమితిలో పూర్తి అవ్వగలదు. ప్రాజెక్టులు కడుతున్నామనేది సమస్య కాదు. ప్రాజెక్టులు కడితే మాకు వచ్చేది ఏమిటి? రైతుకు ప్రాజెక్టుల ద్వారా నీళ్లు తన పొలానికి చేరుతాయి. అల్టిమేట్‌గా that should be the focus. ఆ ఫోకస్‌తో గడచిన మూడు సంవత్సరాలలో కొన్ని మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేసాము. మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు అడిషినల్‌గా ఆయకట్టు తీసుకొచ్చాము. గడచిన మూడు సంవత్సరాలలో క్రొత్తగా మేము క్రియేట్ చేసిన ఇరిగేషన్ పొటెన్షియల్ 12 లక్షల ఎకరాలు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా 9 సంవత్సరాలలో క్రియేట్ చేసిన కొత్త ఇరిగేషన్ పొటెన్షియల్ వారు తయారు చేసిన పుస్తకాల ప్రకారం పది లక్షల యాభై తొమ్మిది వేల తొమ్మిది వందల డెబ్బై ఒక ఎకరాలయితే మేము పన్నెండు లక్షల ఎకరాలకు గడచిన మూడు సంవత్సరాలలో ఇచ్చాము. ఇప్పటి నుండి ప్రతి సంవత్సరం కనీసం పన్నెండు లక్షల ఎకరాలకు కొత్తగా ఇరిగేషన్ పొటెన్షియల్ క్రియేట్ చేసే ఏర్పాటు చేస్తున్నాము. That is our target. మా టార్గెట్‌కి అయిదు శాతం అటూ ఇటూ అవ్వొచ్చు. But, this is our target. ఎక్కడ నుండి వస్తుంది డబ్బు అని అన్నారు. Thanks to our Hon'ble Finance Minister Rosaiah garu. ఒక్క కొత్త పన్ను వెయ్యకుండా, లూప్‌హోల్స్ ఎక్కడైతే ఉన్నాయో వాటిని తగ్గించి ఇవ్వాళ ఒక్క ఇరిగేషన్‌కి సంబంధించి నేను చెబుతున్నాను. ఇరిగేషన్‌కు సంబంధించి తెలుగదేశం పార్టీ అధికారంలో ఉన్న చివరి సంవత్సరంలో పదిహేను వందల యాభై కోట్ల రూపాయలు ఖర్చు

పెడితే మేము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే మూడు వేల మూడు వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాము. రెండవ సంవత్సరం ఆరు వేల ఆరు వందల కోట్ల రూపాయలు, మూడవ సంవత్సరంలో పదివేల కోట్లరూపాయలు బడ్జెట్‌లో ఏర్పాటు చేసుకుని ఖర్చు పెట్టలేకపోయాము. కేవలం తొమ్మిది వేల నూట ఆరు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాము. వచ్చే సంవత్సరం పదమూడు వందల కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయించుకున్నాము. అందులో పన్నెండు వేల అయిదు వందల కోట్ల రూపాయల మేరకు ఖర్చు పెడతామనే నమ్మకం ఉంది. ఒక్క ఇరిగేషన్‌లోనే కాదు ప్రతి ఇబ్బందిని అధిగమించాము. ఈ ప్రాజెక్టులలో అవినీతి జరుగుతుంది, అన్యాయం జరుగుతుందని ఒక పెద్దమనిషి సుప్రీంకోర్టులో పబ్లిక్ ఇంట్రస్ట్ లిటిగేషన్ వేస్తే, ఇది పబ్లిక్ ఇంట్రస్ట్ లిటిగేషన్ కాదు ప్రైవేట్ ఇంట్రస్ట్ లిటిగేషన్‌లాగ ఉందని సుప్రీంకోర్టు చెప్పింది. ప్రభుత్వం కష్టపడి ప్రాజెక్టులు కట్టాలని ప్రయత్నం చేస్తుంటే అడ్డుపుల్లలు వెయ్యడం మంచిది కాదని చెప్పింది. సుప్రీంకోర్టు చెప్పిన తరువాత కూడా ప్రతిపక్షాలు ఊరుకోలేదు. అవినీతి కోసం కాంట్రాక్ట్స్ కోసం మేము పనిచేస్తున్నామని అంటున్నారు. ఎక్కడుంది అవినీతి అని అంటున్నాను. ప్రతి ప్రాజెక్టు దగ్గర బహిరంగ చర్చ ఏర్పాటు చేసాము. ప్రతిపక్షాలను కూడా పిలిచాము. మీ దగ్గర ఏదైనా ఎవిడెన్స్ ఉంటే చూపించండి, ఎవరి వల్ల తప్పు జరిగిందో చెబితే ఆ తప్పు దిద్దుకునే ప్రయత్నం చేస్తామని చెప్పాము. 42 చోట్ల చర్చ జరిగినా, ప్రతిపక్ష పార్టీలు 42 చర్చల్లో పాల్గొన్నా ఒక్క చోటైనా తప్పు జరిగిందని రుజువు చెయ్యలేకపోయారు. పారదర్శకంగా మేము వ్యవహరిస్తున్నాము. ఎక్కడ తప్పు జరిగినా ఆ తప్పులపై చర్యలు తీసుకుంటున్నాము.

మ.1.20

వేరే రాష్ట్రాల్లో ఏదైనా ఒక ఇరిగేషన్ ప్రాజెక్టు కడితే ఆ రాష్ట్రానికి సంబంధించి అన్ని రాజకీయ పార్టీల వారు ప్రాజెక్ట్సు నిర్మాణం ఎంత త్వరగా పూర్తి చేయాలని ప్రయత్నం చేస్తారు. లేదంటే మనసులో అయినా కోరుకుంటారు. కాని మన రాష్ట్రంలో పులిచింతల కడుతుంటే కోర్టుకు వెళ్లారు మన రాష్ట్రం వాళ్లు. దాదాపు సంవత్సరం రోజులు ఆపారు. నానా కష్టాలు పడి అన్ని రకాల ఇబ్బందులు పడి పులిచింతల నిర్మాణం చేపట్టాము. పోలవరం కడుతుంటే మన రాష్ట్రానికి చెందిన వారు కొంతమంది దానిని కూడా ఆపే ప్రయత్నం చేశారు. దానిని అధిగమించాలని చూస్తున్నాము. నెల రోజులైనా దానిని అధిగమించే ప్రయత్నం చేస్తాము. ప్రజల విశ్వాసం, భగవంతుడి ఆశీర్వాదం, కాంగ్రెసు పార్టీ నిబద్దత ఉంది వీటి ద్వారా ఈ కార్యక్రమాలు పూర్తి చేయగలుగుతాము. ఆ విశ్వాసం నాకుంది. రఘునాధ రెడ్డిగారు ఎపిజెన్‌కో పవర్ డిస్ట్రిబ్యూషన్ గురించి మాట్లాడారు. మన రాష్ట్రం కంటే తమిళనాడు, కర్నాటక బాగుందని అన్నారు. అంటే దూరపు కొండలు నును పుగా కనపడుతున్నాయా? ఆల్ ఇండియా లెవెల్‌లో క్రిసిల్ రేటు ఇచ్చే సంస్థ గడచిన రెండు సంవత్సరాలలో దేశంలో అన్నిటికన్నా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విద్యుత్ సంస్థలు నెం .1 రేటు అని కితాబు ఇచ్చింది. గడచిన మూడు సంవత్సరాలలో ఒక్క ఎర్ర ఏగాణి రేట్సు పెంచలేదు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏడు సార్లు రేట్సు పెంచడం జరిగింది. 2002 సంవత్సరంలో రేట్లు పెంచినప్పుడు ఈ రేట్సు తట్టుకోలేమని అన్ని ప్రతిపక్ష పార్టీల శాసనసభ్యులు అందరూ 14 రోజులు నిరవధిక నిరాహారదీక్ష చేస్తే , ఆ పార్టీలకు చెందిన కార్యక ర్తలు చంద్రబాబు దగ్గరకు, ప్రభుత్వం దగ్గరకు మొరపెట్టుకోవడానికి అసెంబ్లీ వద్దకు వస్తుంటే పిట్టలను కాల్చి నట్టు కాల్చి మూడు నిండు ప్రాణాలను బలి తీసుకున్న ప్రభుత్వం వారిది. ఎన్నికలలో బీద వారికి బల్బు కరెంటు ఉచితంగా ఇస్తామని అన్నాము. ఆ వాగ్దానం నిలబెట్టుకునే ప్రక్రియలో ఒక బల్బుకు మినిమమ్ బిల్ 15 యూనిట్సు వస్తే ప్రతి నెల రు.40లు చెల్లించవలసి ఉంది. మేము ఒక బల్బుకు లెక్కవేస్తే రు.9లు వచ్చింది అంటే దాదాపు రు.10లు తగ్గించి 15 యూనిట్సు వినియోగం చేసుకునే వారికి రు.40 కాకుండా రు.30లు చేశాము. గడచిన మూడు సంవత్సరాలలో పరిశ్రమలకు సంబంధించి కరెంటు రేట్లు మూడు శాతం ఒకసారి,

నాలుగు శాతం ఒకసారి తగ్గించాము. ఏ ఒక్క వర్గానికి ఒక్కఎర్ర ఏగాణి కరెంటు ఛార్జీలు పెంచలేదు. తెలుగు దేశం పార్టీ రైతాంగానికి కరెంటు ఎలా ఇచ్చిందో అంతకంటే తక్కువగా నాణ్యతతో ఉచితంగా కరెంటు ఇచ్చే కార్యక్రమం చేస్తున్నాము. గడచిన మూడు సంవత్సరాలలో ఒక్క సబ్‌స్టేషన్ పైన ఒక్క రూపాయి అయినా ఖర్చు పెట్టారా అని రఘునాధ రెడ్డి అడిగారు. నాకు ఒక ముని శాపం గుర్తుకు వస్తుంది. ఒకరి పట్ల మునికి కోపం వచ్చింది. ఆ కోపంలో పొరపాటున ఎప్పుడైనా నిజం చెబితే నీ తల వేయి వక్కలవుతుందని అన్నాడంట.. ఆ విధంగా రఘునాధ రెడ్డికి కూడా అటువంటి శాపము ఉందేమో లేక వారి నాయకుడికి ఉందేమో నాకు తెలియదు. అనంతపురం గురించి లెక్కలు తీసుకునిరా. ఎన్ని సబ్‌స్టేషన్సు నిర్మించామో చూసి నువ్వు శాటిస్‌ఫై అయిన తరువాత మీ జిల్లాలకు సంబంధించిన లెక్కలు నేను తెస్తాను. మా కమ్యూనిస్టు సోదరులు ఏమన్నారంటే మేము వాగ్దానాన్ని నిలబెట్టుకోమేననే భయం వారికి ఉండి, మేము చేసిన వాగ్దానం నిలబెట్టుకునే విషయంలో కొంత సరైన పద్ధతులు అవలంభిస్తుంటే అ పద్ధతులను వ్యవహరించాలని అంటున్నారు. ఉచితంగా కరెంటు ఇస్తామని ఆ రోజు చెప్పాము. 23 లక్షల పంపుసెట్లకు కరెంటు ఇస్తామని ఆ రోజు చెప్పాము. ~~ఈ~~ రోజు 25 లక్షల పంపుసెట్లకు ఉచితంగా కరెంటు ఇస్తున్నాము. ~~ఈ~~ కరెంటు డిస్ట్రిబ్యూషన్ , ట్రాన్సిమిషన్ సక్రమంగా జరుగుతుందా లేదా తెలుసుకోవడం కోసమై పెద్ద రైతులకు ఐదు ఎకరాలు పైన మాగాణి ఉన్న రైతులకు , ఇన్‌కమ్ టాక్స్ కట్టే రైతులకు, నాలాగా వ్యవసాయం హాబీగా ఉన్నటువంటి వారికి కరెంటు ఛార్జీలు కట్టాలని అంటే, కమ్యూనిస్టు పార్టీ మమ్ములను దుమ్మెత్తి పోసింది. ప్రత్యేకంగా రాఘవులుగారు మాట్లాడుతూ మాట తప్పామని, మీరు అందరికీ ఇస్తామన్నారని, ఇస్తారా, ఛస్తారా అని అన్నారు.

(అంతరాయం)

ఇప్పటి వరకు కమ్యూనిస్టులు పేదవారి గురించి పోరాడతారని నేను అనుకున్నాను. కాని వారు ధనవంతుల గురించి, కమ్యూనిస్టుల గురించి, క్యాపిటలిస్టుల గురించి కూడా పోరాడతారని తెలిసింది.

డా.కె. నాగేశ్వరరావు: ఈ సభలో రాజకీయాలకు అతీతంగా మాట్లాడితే బాగుంటుంది..........

(అంతరాయం)

MR.CHAIRMAN: Let the reply be over.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి: రాజకీయాలకు అతీతంగా సభలుండవు. రాజకీయాలు తప్పకుండా మాట్లాడుతాము. అది ఏ లెవెల్‌లో మాట్లాడుతామనేది ఇంపార్టెంట్. పర్సనల్ ఎలిగేషన్ చేస్తున్నా? ప్రజల సమస్యలు మాట్లాడుతున్నామా? రాఘవులును వ్యక్తిగతంగా ఏమి అనడం లేదు. కమ్యూనిస్టులు పేదవారి గురించి పోరాడతారని నేను అనుకుంటున్నాను. నేను , కమ్యూనిస్టులను తప్పు అర్థం చేసుకున్నాను.

మ.1.30

పల్లె రఘునాథరెడ్డిగారు మాట్లాడుతూ, వారున్నపుడు కరెంటు ఉత్పత్తి బాగా పెరిగింది, మేము వచ్చిన తర్వాత విద్యుత్ ఉత్పత్తి పెరగడం లేదు, జెన్‌కో నిర్వీర్యం అయిపోయిందని, లేకుంటే కరెంటు ఉత్పత్తులు తగ్గాయని అన్నారు. అది కాదు సార్, కరెంటు ఉత్పత్తులు పెరిగాయి గానీ అంతకంటె ఎక్కువగా కన్‌జమ్షన్, డిమాండ్ పెరిగింది. అన్నిటికంటె ప్రధానమైన సమస్య ఎందుకు వచ్చిందంటే, ~~ఈ~~ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా దాదాపు ఎనిమిది సంవత్సరాల క్రితం అనుకుంటా, 15వందల

మెగావాట్ల కెపాసిటీతో నాలుగు ప్రైవేటు గ్యాస్ బేస్డ్ పవర్ ప్రాజెక్టులకు సంబంధించి పిపిఏ లు ఎంటర్ అయ్యారు. దురుదృష్టవశాత్తు తెలుగుదేశం పార్టీ అధికారంలో వుండగా ఎపి జెన్‌కోను పూర్తిగా నిర్వీర్యం చేశారు. మీరు అన్నారే బొగ్గు ఆధారిత పవర్ ప్రాజెక్టులుంటే బాగుండేదని, అటువంటి ఆలోచన ఆరోజు మీ నాయకునికి వచ్చి వుంటే ఈ సమస్యే వుండేది కాదు. అటువంటి ఆలోచన ఆయనకు రాలేదు. కారణాలేంటో నాకు తెలియదు గానీ నాలుగు ప్రైవేటు పవర్ ప్రొడ్యూసర్స్‌తో పిపిఏ లు ఎంటర్ అయ్యారు. అవి గ్యాస్ బేస్డ్ పవర్ ప్రాజెక్టులు . గ్యాస్ ఉండి అటువంటి ఒప్పందాలు చేసుకుంటే నాకు అభ్యంతరం లేదు. కేంద్ర ప్రభుత్వంపై, ఓఎన్‌జిసిపై, గెయిల్(గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్) పై ఒత్తిడులు తీసుకొచ్చి – గడచిన రెండు మూడు సంవత్సరాలలో చాలా మీటింగుల్లో వారన్నారు, మేమేమి చేస్తాం సార్, బలవంతంగా సంతకాలు పెట్టించి ఇవ్వండి, లెటర్స్ ఇవ్వమంటే ఇచ్చాం అని వారు చెప్పారు. అక్కడ గ్యాస్ లేకుండానే గ్యాస్ ఉందని చెప్పి ప్రైవేటు పవర్ ప్రొడ్యూసర్స్‌కు లెటర్స్ ఇప్పించారు , ఆవిధంగా లెటర్స్ ఇవ్వకపోతే ప్రైవేటు పవర్ ప్రొడ్యూసర్స్‌కు లోన్లు రావు . వాటి ఆధారంగా లోన్లు తీసుకొచ్చి ప్రైవేటు పవర్ ప్రొడ్యూసర్స్ నాలుగు గ్యాస్ బేస్డ్ పవర్ ప్రాజెక్టులను కట్టేశారు. వాటి ద్వారా 15 వందల మెగావాట్లు ఉత్పత్తి కావాలి. కాని ఒక్క యూనిట్ కూడా ఉత్పత్తి చేసే పరిస్థితిలో లేవు ఆ ప్రాజెక్టులు, కారణం – గ్యాస్ లేదు. ఈరోజు రాష్ట్రంలో కరెంటు కోతలున్నాయంటే, ఈరోజుడొమెస్టిక్ పవర్ షార్టేజెస్, ఇండస్ట్రియల్ పవర్ షార్టేజెస్ వున్నాయంటే దానికి కారణం మరొకరు కానే కాదు, దానికి కారణం నారా చంద్రబాబు నాయుడే అని మని చేస్తున్నాను, ఎవ్వరూ దీనికి కారణం కాదు. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత ఎపి జెన్‌కో కు మళ్లీ పూర్వ వైభవం తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాం .

నాలుగు గ్యాస్‌బేస్డ్ పవర్ ప్రాజెక్టులకు సంబంధించి అగ్రిమెంట్స్ ఎలా ఎంటర్ అయ్యారో రఘునాథరెడ్డికి తెలుసో తెలియదో గానీ అది తెలుసుకోవలసిన అవసరం వుంది. గెయిల్ ఈ ప్రైవేటు ప్రొడ్యూసర్స్‌కు గ్యాస్ సరఫరా చేయాలి. గెయిల్ గ్యాస్ సరఫరా చేస్తే, దాని వల్ల ప్రైవేటు ప్రొడ్యూసర్స్ ఉత్పత్తి చేసిన విద్యుత్ ను రాష్ట్ర ప్రభుత్వం కొనాలి. ఒకవేళ గెయిల్ గ్యాస్ సరఫరా చేయలేకపోతే నష్టాన్ని ఎవరు భరించాలి? అప్పుడు ఆ నష్టాన్ని గెయిల్ అయినా భరించాలి , లేదా ఉత్పత్తిదారుడైనా ఆ నష్టాన్ని భరించాలి. కానీ ఇక్కడ " deemed production" clause ఒకటి వుంది మీరు చేసిన అగ్రిమెంట్లలో . వాళ్లు ఉత్పత్తి చేయలేకపోయినా, గ్యాస్ లేకపోయినా, గెయిల్ గ్యాస్ ఇవ్వలేకపోయినా deemed production clause క్రింద ప్రొడక్షన్ వచ్చిందని అనుకుని ప్రతి సంవత్సరమూ ఈ నాలుగు పవర్ ప్రాజెక్టులకు సంబంధించి ఫిక్స్‌డ్ కాస్ట్‌ల గురించి రూ. 1200 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం అప్పనంగా చెల్లించే విధంగా క్లాజు ఏర్పాటు చేశారు.

(ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సభ్యులు షేమ్, షేమ్ అని అన్నారు. )

ఇటువంటి దౌర్భాగ్య అగ్రిమెంట్లను నేను నాజీవితంలో ఎక్కడా చూడలేదు. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి నయానో, భయానో నాలుగు మాటలు చెప్పి కనీసం ఈ deemed production clause ను తీసేయించే ప్రయత్నం చేస్తున్నాం, ఇంకా పూర్తి కాలేదు, కొన్ని కంపెనీలు ఒప్పుకున్నాయి, కొన్ని కంపెనీలను ఒప్పించే ప్రయత్నంలో వున్నాం . జెన్‌కో కు మళ్లీ పూర్వ వైభవం తీసుకరావాలనే ప్రయత్నం చేస్తున్నాం . జెన్‌కో ద్వారా విటిపిఎస్ ఎక్స్‌పాన్షన్ లో 500 మెగావాట్లు, భూపాలపల్లి ప్రాజెక్టు ద్వారా 500 మెగావాట్లు, ఆర్‌టిపిపి నుంచి 210 + మరొక 500 మెగావాట్లు, కొత్తగూడెం నుంచి మరొక 500 మెగావాట్లు, కృష్ణపట్నం – 1600 మెగావాట్లు, ఇవి గాక జూరాల నుంచి 210 మెగావాట్లు వస్తుంది. ఇంకా కేంద్ర ప్రభుత్వం నుంచి అల్ట్రా మెగా పవర్ ప్రాజెక్టు నుంచి నాలుగువేల మెగావాట్లు, దీంట్లో మొత్తం మనకు రాదు. నేను చెప్పిన వీటన్నింటిలో

కూడా except Hydro projects, మిగతావన్నీ కూడా బొగ్గు ఆధారిత ప్రాజెక్టులే. Most of the projects are being taken up by Genco, ఏ ఒక్క ప్రైవేటు ప్రొడ్యూసర్ లేరు . Either Genco or NTPC వుంటుంది. జెన్‌కో ద్వారా బొగ్గు ఆధారిత ప్రాజెక్టులను ఏర్పాటు చేసకోగలిగితే రాష్ట్రానికి శాశ్వత ప్రయోజనాలు ఉంటాయనే సంపూర్ణ విశ్వాసం, నమ్మకం నాకు వుంది. మన రాష్ట్రంలో వున్న సింగరేణి నుంచి వచ్చే బొగ్గు చాలడం లేదని ఎపి మైనింగ్ డెవలప్‌మెంటు కార్పోరేషన్ ద్వారా ఒరిస్సాలో కొంత మైనింగ్‌ను లీజుకు తీసుకున్నాం . ఆ లీజు ద్వారా వచ్చే బొగ్గును కూడా సరసమైన ధరకు మనం జెన్‌కోకు ఇప్పించే ప్రయత్నం చేస్తున్నాం . ఏదేమైనా other than hydro, coal based power projects will be the cheapest source of power production. So, ఈ కార్యక్రమాలన్నీ చేస్తున్నాం . ఈ కార్యక్రమాలన్నీ కొనసాగితే మరొక రెండు సంవత్సరాల తర్వాత మేము అనుకున్న మేరకు ఇండస్ట్రియల్ కన్‌జమ్షన్‌లో ఏ కొంచెమైనా తగ్గినా కూడా ఆంధ్రప్రదేశ్‌లో లభ్యమయ్యే సర్‌ప్లస్ కరెంటును ఎక్కడ అమ్ముకోవాలో దిక్కుతోచని పరిస్థితుల్లో వుంటామనే భయం కూడా నాకుంది. అంత పెద్ద ఎత్తున ఎపి జెన్‌కో ద్వారా విద్యుత్పుత్తిని చేయడానికి కార్యక్రమాలు చేస్తున్నాం .

ఇన్ని రకాలైన అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంటే, సంక్షేమానికి సంబంధించి ఏమైనా తక్కువ చేశామా? ఎస్‌సి, ఎస్‌టి లకు సంబంధించి saturation వుండేది. ఎస్‌సి, ఎస్‌టి లలో అర్హత గల బాయ్స్ అండ్ గర్ల్స్/విద్యార్థులు ఎంతమంది వుంటారో వారందరికీ స్కాలర్‌షిప్స్ ఇచ్చే ఆనవాయితీ ఉండేది. అందువల్ల కేంద్ర ప్రభుత్వం కొంత భరించేది, మెజారిటీ భాగం రాష్ట్ర ప్రభుత్వం భరించే ఆనవాయితే వుండేది. కానీ బిసిలకు, మైనారిటీలకు సంబంధించి ఎటువంటి ఆనవాయితీ లేదు . ఈ సంవత్సరం బడ్జెటులో మైనారిటీలకు, బిసిలకు ఇద్దరికీ కూడా ఎంతమందికి అర్హత వుందో, ఎస్‌సి ఎస్‌టి లకు ఏవిధంగా ఇస్తున్నామో అదే విధంగా బిసి, మైనారిటీలకు కూడా పూర్తి స్థాయిలో స్కాలర్‌షిప్స్ ఇచ్చే కార్యక్రమం ప్రభుత్వం చేస్తోంది. ఒక్క స్కాలర్‌షిప్స్ బడ్జెట్ చూస్తే, 2006-07 లో స్కాలర్‌షిప్స్‌కు రూ. 343 కోట్లు ఖర్చు పెడితే, 2007-08 లో రూ. 913 కోట్లు ప్రొవైడ్ చేశాం . వెల్ఫేర్ డిపార్టుమెంటుకు సంబంధించి పోయిన సంవత్సరం రూ. 3237 కోట్లు పెడితే, ఈ సంవత్సరం రూ. 4057 కోట్లు ఏర్పాటు చేశాం . బడ్జెటులో హౌసింగ్‌కు సంబంధించి పోయిన సంవత్సరం రూ. 1161 కోట్లు వుంటే, ఈ సంవత్సరం రూ. 4794 కోట్లు చేశాం . వ్యవసాయానికి సంబంధించి పోయిన సంవత్సరం రూ. 1788 కోట్లుంటే ఈ సంవత్సరం రూ. 2142 కోట్లు పెట్టాం . ఒకవైపు డెవలప్‌మెంటు ఖర్చు పెరుగుతోంది, రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు పెరుగుతున్నాయి . తెలుగుదేశం పార్టీ అధికారంలో వుండగా, తీసుకొచ్చిన అప్పుల మేరకైనా కూడా అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదు. అప్పులు రూ. 100 లుంటే కేపిటల్ ఎక్స్‌పెండిచర్ కేవలం 0.48 మాత్రమే ఉండేది. మె అధికారంలోకి వచ్చిన తర్వాత గడచిన మూడు సంవత్సరాలలో అప్పులు రూ. 100 లైతే కేపిటల్ ఎక్స్‌పెండిచర్ 0.97 కి వచ్చింది. వచ్చే సంవత్సరం అప్పు రూ. 100 లైతే కేపిటల్ ఎక్స్‌పెండిచర్ రూ. 140 కు చేరే పరిస్థితి వుంది. తెలుగుదేశం పార్టీ అధికారంలో వుండగా రాష్ట్రం ఆర్థికంగా దివాలా తీసిందనే విషయాన్ని ఇంతకు ముందు చాలా కేటగారికల్‌గా చెప్పారు. ఈరోజు ఏవిధమైన రెవెన్యూ డెఫిసిట్ లేకుండా అప్పుల కంటె ఎక్కువగా ఆస్తులను ఏర్పాటు చేసుకుంటున్నాం, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో తీసుకెళుతున్నాం, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాం . ఇంతకు ముందెప్పుడూ కూడా తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా వీకర్ సెక్షన్స్ ఇళ్లకు సంబంధించి ఇళ్ల స్థలాల అక్విజిషన్‌కు ఏ ఒక్క సంవత్సరం కూడా బడ్జెటులో కనీసం రూ. 20కోట్లు కూడా పెట్టలేదు. మేము పోయిన సంవత్సరం రూ. 500 కోట్లు పెట్టాం .

మ.1-40

లేకపోతే దాదాపు 5 లక్షల మందికి ఇళ్ల స్థలాలు కల్పించడానికి లేక ఇండ్లు కట్టించే కార్యక్రమం చేస్తున్నాం . పట్టణాల్లో, గ్రామాల్లో అన్ని చోట్లా ఈ కార్యక్రమాలు చేస్తున్నాం . ఎక్కడా, ఏ విధంగా తక్కువ చేయలేదు. అటువంటివి మా దృష్టికి వచ్చిన ప్రతి ఇబ్బందికరమైన పరిస్థితికి జవాబులు చెప్పగలిగాం . ఎన్నికల ప్రణాళికలో లేని విషయాలు కూడా మేం అధికారంలోకి వచ్చిన మూడు, నాలుగు మాసాలలోనే చేశాం . ఉదాహరణకు ఈ రాష్ట్రంలో పన్నెండు సంవత్సరాల కంటె తక్కువ వయస్సుగల పిల్లలకు గుండె ఆపరేషన్ చేయించుకోలేక వారి తల్లిదండ్రుల కళ్ల ముందే వారి పిల్లలు కాటికిపోయే పరిస్థితి ఉంటే ఈ విషయం మా దృష్టికి వచ్చిన వెంటనే ఇటువంటి కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించి పన్నెండు సంవత్సరాల వయస్సులోపు ఉన్న పిల్లలకు ప్రతి జిల్లాలోనూ హెల్త్ క్యాంప్స్ ఏర్పాటుచేశాం. గడచిన రెండు సంవత్సరాలలో ఆరు వేల మంది పిల్లలకు ఆపరేషన్లు చేపించాం. పిల్లలకు హైల్ప్‌లైన్ ఇకార్యక్రమం ఏర్పాటుచేయడం జరుగుతున్నది. ప్రతి సంవత్సరం మూడు, నాలుగు వేల మంది పిల్లలకు ఇటువంటి ఆపరేషన్లు చేయించి తల్లిదండ్రులు వారి పిల్లలు అన్యాయమైపోతున్న పరిస్థితి నుంచి కాపాడగలిగాం. తల్లిగాని, తండ్రిగాని తమ పిల్లలు పెరగాలని, బాగా వృద్ధిలోకి రావాలని అనుకుంటారు, ప్రయోజకులు కావాలనుకుంటారు. కానీ ఆ పిల్లలకు గుండెలో రంధ్రం లేక మరో ఇబ్బంది ఉండి ప్రాణాలు నిలబెట్టుకోలేకపోతుంటే వారిని బ్రతికించడానికి లక్ష రూపాయలు కావాల్సి వస్తే, ఆ మొత్తం లేక వారి పిల్లలు వారి కళ్లముందే చనిపోయే పరిస్థితి వస్తే ఇంతకంటె దారుణమైన పరిస్థితి లేదు. ఈ విషయాలు తెలిసి, మా ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వం కావున ప్రభుత్వంనుంచి సహాయం చేయలేకపోతే తప్పు అవుతుందని, బడ్జెట్‌లో ప్రొవిజన్ లేకపోయినా కూడా మేం సహాయం చేస్తున్నాం. అట్లాగే బడ్జెట్‌లో కేటాయింపులు లేకపోయినా ఇంకా కొన్ని కార్యక్రమాలకు ఖర్చు చేయడం జరుగుతున్నది.

గత సంవత్సరం మనం ఊహించని విధంగా ఎక్కువ వర్షపాతం రాష్ట్రంలో నమోదైంది. తెలంగాణాలోని కొన్ని చోట్ల, రాయలసీమలో తప్ప మిగిలిన రాష్ట్రమంతా బాగా వర్షాలు కురిసాయి. వర్షాలు బాగా కురవడంతో రైతులు బోర్లు వేసుకుని, బావులు తవ్వుకుని మోటార్లు పెట్టుకున్నందున కరెంటు వినియోగం బాగా పెరిగింది. రైతులకు విద్యుత్ తగినంత సరఫరా చేయకపోతే ఇబ్బందులు పడతారని తెలిసి, ఆ సంవత్సరం బడ్జెట్‌లో ప్రొవిజన్ లేకున్నా ఎలక్ట్రిసిటీ సబ్సిడీకింద పదమూడు వందల కోట్ల రూపాయలు ఇచ్చాం. అధికారులకు పిలిచి ఏదేమైనా కానీ రైతుల పంటలు ఎండిపోకూడదని రైతులకు విద్యుత్ ఏడు గంటలు రెండు విడతలుగా ఇవ్వాలని, అవసరమైతే గృహావసరాలకు కోతపెట్టి అయినా రైతులకు మాత్రం పంటలు ఎండిపోయే పరిస్థితి రానీయకూడదని గృహావసరాలకు, పరిశ్రమలకు కోత విధించి, రైతాంగానికి ఏడు గంటల విద్యుత్ సరఫరా చేసి పంటలు ఎండిపోకుండా చేశాం . ఆ సందర్భంలో అధికారులను పిలిచి విద్యుత్ కొనుగోలు గురించి అడిగినపుడు సార్, మామూలుగా ఇప్పుడు విద్యుత్ కొనే పరిస్థితిలో లేమని, యూనిట్ కాస్ట్ ఆరు రూపాయలు, ఏడు రూపాయలు పలుకుతుందని, కనీసం రాత్రిపూట కొనడానికి కూడా టాటా కంపెనీవారు యూనిట్ ధర ఆరు రూపాయలు యాభై పైసలు అంటున్నారని తెలియజేశారు. అంతకంటె తక్కువ ధరకు విద్యుత్ దొరకడం లేదని అధికారులు చెప్పినప్పుడు, ఆ ధరకు కొనమని ఆదేశించాను. బడ్జెట్‌లో ప్రొవిజన్ లేనందున

ఆర్థికశాఖ వెసులుబాటు చేయడంలేదు. అందుకోసం ట్రాన్స్‌కోకు స్టెబిలిటీ ఉంది కాబట్టి, స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థ కాబట్టి ట్రాన్స్‌కోను బ్యాంకుల దగ్గరకు వెళ్లి తనకు తాను అప్పు తెచ్చుకోమని ఆదేశించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ ఎఫ్.ఆర్.బి పరిధిలోకి రాకుండా ఉండేందుకు ట్రాన్స్‌కోను అథరైజ్ చేసి అప్పు తెచ్చుకోమని చెప్పడం జరిగింది. విద్యుత్ అవసరం ఎక్కువగా ఉంది కావున, విద్యుత్ కొనడానికి ట్రాన్స్‌కో బ్యాంకుల దగ్గరకు వెళ్లింది. ప్రభుత్వం బ్యాంకుల దగ్గర లోన్ తీసుకొంటే ఎఫ్.ఆర్.బి చట్టం తప్పినట్లు అవుతుంది కావున, ఏ మేరకు ప్రక్కకు జరిగినా కేంద్ర ప్రభుత్వంనుంచి వచ్చే వడ్డీ రాయితీ గానీ, అదనపు బెనిఫిట్స్ కానీ రావు. కేంద్ర ప్రభుత్వం నుంచి దాదాపు రెండు వేల కోట్ల రూపాయలు ఆ విధంగా ప్రయోజనం కలగడం జరిగింది. ప్రభుత్వమే అప్పు తీసుకొంటే అటువంటి అదనపు బెనిఫిట్స్ రాకుండా పోతాయి. అటువంటి బెనిఫిట్స్ రావాలి, కానీ రైతులకు సంబంధించిన సమస్యలు తీరాలని అటువంటి కార్యక్రమం చేయడం జరిగింది.

మేం మూడు సంవత్సరాల క్రితం అధికారంలోకి వచ్చినిప్పుడు అందరికి హెల్త్ ఇన్స్యూరెన్స్ చేసే కార్యక్రమం చేస్తున్నాం. మా ఎన్నికల మ్యానిఫెస్టోలో కూడా ఉంది. కేంద్ర ప్రభుత్వం కూడా సహాయం చేస్తానంటోంది. కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా చేయాలనా అని ఆలోచిస్తుంది కావున కాలయాపన జరుగుతోందని మన రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా మూడు జిల్లాలో ఎక్స్‌పెరిమెంటల్‌గా, ట్రయల్‌గా చూడడానికి డెబ్బై కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయింపులతో ఈ కార్యక్రమం మొదలుపెట్టాం . ఈ నెల ఒకటవ తేదీనుండి ఈ కార్యక్రమం మొదలైంది. I think tomorrow I am planning to visit some of the hospitals. కేవలం మూడు జిల్లాలో పేదలనుంచి ఒక్క రూపాయి కూడా ఇన్స్యూరెన్స్ ప్రీమియంగా తీసుకోకుండా వారికున్న తెల్ల కార్డునే టిక్కెట్‌గా ఉపయోగించి హాస్పిటల్‌కు వెళ్లవచ్చు. హాస్పిటల్‌లో గుండెకు, మూత్రపిండాలకు, మెదడుకు సంబంధించి ఏ సమస్యలున్నాగానీ, ఆపరేషన్లకు గానీ, మందులకు గానీ, కాలిన గాయాలకు గానీ, ప్రమాదవశాత్తు జరిగిన గాయాలకు గానీ లక్షా యాభై వేల రూపాయల వరకు ట్రీట్‌మెంట్‌కు అవసరమైనది వారి కుటుంబానికి ఉన్న white card itself is the ticket to the Hospital. ఈ మూడు జిల్లాలో తెల్లకార్డుదారులు హాస్పిటల్‌కు వెళితే పూర్తిగా ఉచితంగా చూసే కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమం మొదలైన మొదటి వారంలో ఆరోగ్యశ్రీ పథకంకింద ముప్పై రెండు ఆపరేషన్లు జరిగాయి. కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి ఎంతో కొంత సహాయం చేస్తుంది. వారు కూడా సహాయం చేస్తారనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టాం. ఇంకా వారు ప్రవేశపెడదామనుకున్న పథకాలు తుదిరూపం దిద్దుకోలేదు. కానీ మన రాష్ట్రంలో ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వాన్ని ఈ పథకంకోసం సహాయంకోసం అర్థించినపుడు తరువాత చూద్దాంలే అన్న వారు ఈ నెల ఏడవ తీదీని కేంద్ర ఆరోగ్యశాఖమంత్రి శ్రీ రాందాస్‌గారు మనం చేస్తున్న కార్యక్రమాన్ని చూసి కేంద్ర ప్రభుత్వం నుంచి ఏవిధమైన ప్యాకేజ్ కావాలంటే ఇది ఒక పైప్‌లైన్ అంటారు. మీరు పైప్‌లైన్‌ను అధిగమించారు, మంచి కార్యక్రమాలు చేస్తున్నారు I congratulate అన్నారు. మిగిలిన రాష్ట్రాలు కూడా ఇటువంటి కార్యక్రమాలు చేయమని కోరతామన్నారు. ఒక మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. పేదలకు మేలు చేయాలనే ఆలోచన, చిత్తశుద్ధి మాకుంది. ఏమైనా ఇబ్బందులంటే మేం వాటిని అధిగమించి కార్యక్రమాలు కొనసాగిస్తున్నాం .

జాతీయా గ్రామీణ ఉపాధి హామీ పథకం భారత ప్రభుత్వం కొనసాగిస్తున్న ముఖ్య పథకాలలో ఒకటి. We should congratulate the Government of India. భారత ప్రధానమంత్రిగారు కూడ special package for farm distressed districts ఇస్తామన్నారు. 9600 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులు ఈ కార్యక్రమం కింద వస్తున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా కరవు ఉన్న జిల్లాలో ఒక్క కుటుంబం కూడా కరవు

కారణంగా వలసలు పోకుండా చేస్తున్నాం . ప్రతి జిల్లాకు సంబంధించి యాభై కోట్లు అయినా, లేదా వంద కోట్ల రూపాయలు అయినా పనులు కల్పిస్తున్నాం. గత ప్రభుత్వం అమలుచేసిన పనికి ఆహార పథకంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన లక్షల టన్నుల బియ్యం అన్యాక్రాంతం అయిన విధంగా కాకుండా ఈ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసే ప్రతి వ్యక్తికి కూడా ప్రత్యేకమైన ఖాతా బ్యాంకులోగానీ, పోస్టాఫీసులో గానీ తెరిపించి చేసిన పనులకు రావలసిన మొత్తాన్ని నేరుగా ఆ ఖాతాలలో జమచేయడం జరుగుతుంది. ఇప్పటివరకు నలభై లక్షల మంది ఈ కార్యక్రమంకోసం నమోదుచేస్తునారు. ఇప్పటివరకు ఇరవై లక్షల మంది ఇప్పుడు పనులు చేస్తున్నారు. పనిచేసిన ప్రతి వ్యక్తి తను చేసిన పనికి వేతనాన్ని తన పోస్టాఫీసు లేదా బ్యాంకు అకౌంట్‌లో వేతనం చెల్లించే కార్యక్రమం భారతదేశంలో ఎక్కడా కూడా జరగడంలేదు. కేవలం మన రాష్ట్రంలోనే జరుగుతున్నది. మిగిలిన రాష్ట్రాలు కూడా మన రాష్ట్రంలో పాటిస్తున్న విధానాన్ని మోడల్‌గా తీసుకుంటున్నారు. వారు కూడా మనంచేసిన విధంగానే చేయాలనుకుంటున్నారు.

అలాగే రైతులకు సంబంధించిన ఇబ్బందులకు అధిగమించడానికి పెద్ద కార్యక్రమం అవుతుంది. ఫార్మ్ డిస్ట్రెస్‌కు సంబంధించి ప్రధానమంత్రిగారు ప్రత్యేక ప్యాకేజ్‌లో డ్రిప్ ఇరిగేషన్‌కు వేల కోట్ల రూపాయలు ఇచ్చేందుకు ముందు వస్తున్నారు. సీడ్ రీప్లేస్‌మెంట్‌కు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు అందరం కూడా కలిసి వ్యవసాయాన్ని పూర్తిగా ప్రోత్సహిస్తున్నాం . అంతకు ముందున్న ప్రభుత్వాలు వ్యవసాయం దండగ అన్నప్పుడు ఇప్పుడు వ్యవసాయం లాభసాటి అయిన వ్యాపారంగా తయారుకావాలని, వ్యవసాయంతో ఆధారపడ్డ మిగిలిన అన్నిరకాల మేలు జరగాలి. ఇవాళ గ్రామాలలో పొలంబడులు జరుగుతున్నాయి, రైతు సదస్సులు జరుగుతున్నాయి. రైతు చైతన్య యాత్రలు జరుగుతున్నాయి.

మ 1.50

విత్తన గ్రామాలను అభివృద్ధి చేశాము. 1100 గ్రామాలలో ఇవ్వాళ 10 లక్షల టన్నుల విత్తనాన్ని రైతులే ప్రొడ్యూస్ చేసుకునే పరిస్థితి తీసుకువచ్చాము. ఎక్కడ ఏ తప్పు చేస్తున్నాము? ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీలో గడచిన మూడు సంవత్సరాలుగా No.1 in the country. మంచి పరిశ్రమలు వస్తున్నాయి. మంచి మంచి ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ వస్తున్నాయి. ఐఐటి, బిట్స్, ఐఐఐటి కి సంబంధించి మూడు సెంటర్లు, 5 యూనివర్సిటీలు, నాలుగు మెడికల్ కాలేజీలు, మూడు జె.ఎన్.టియు ఇంజనీరింగ్ కాలేజీలు, 22 గురుకులాలు ఏర్పాటు చేసాము. ప్రతి ఒక్క చోటా కూడా, ఫలానా ప్రాంతానికి తక్కువ చేయకుండా అన్ని ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాము. ఇన్ని రకాలైన కార్యక్రమాలు చేస్తున్నాము. మా దృష్టికి ఇన్ని చేసి కూడా మేము చెప్పడం లేదు. మేము చేస్తున్నది నూటికి నూరు పాళ్లు కరక్టుగా ఉన్నాయి. అన్నీ సక్రమంగా జరుగు తున్నాయి. గవర్నమెంట్‌కు సంబంధించిన ఇంటెన్షన్‌లో తప్పు ఉండకపోవచ్చు. గవర్నమెంట్ ఇంటెన్షన్ కరక్టు గానే ఉంది. కానీ ఇంపిమెంటేషన్‌లో చిన్నా, పెద్ద తప్పులు *జరుగుతూనే ఉంటాయి. తక్కువ పనులు చేస్తే తక్కువ పొరపాట్లు జరుగుతాయి. ఎక్కువ పనులు చేస్తే ఎక్కువ పొరపాట్లు జరగవచ్చు. కానీ ఎక్కడ ఏ పొర పాట్లు జరిగినా కూడా మళ్లీ మళ్లీ అటువంటి పొరపాట్లు జరగకుండా ఉండే* ప్రయత్నం మేము చేస్తున్నాము. *ఇరిగేషన్ ప్రాజెక్టులలో* ***third party quality control*** చేయిస్తున్నాము. *ఇంతకు ముందు ఉన్న క్వాలిటీ కంట్రోలుకు ఏమాత్రం కాంప్రమైజ్ కాకుండా, క్వాలిటీ తగ్గించకుండా కొత్తగా* **third party quality control** *అని చెప్పి దేశంలోనే నిష్ణాతులైన, నైపుణ్యం గల మం* చి మంచి కంపెనీలను తీసుకు వచ్చి వారి ద్వారా మళ్లీ ప్రత్యే కమైన చెకింగ్ పెట్టాము. వారు చేసిన పనులకు పేమెంట్స్, వారికి సంబంధించిన ఫీజులు కూడా స్థానికంగా

ఉన్న ఇంజనీర్లు ఇవ్వకూడదని హైదరాబాదులోని చీఫ్ ఇంజనీర్ ఆఫీసు నుంచి వారికి పేమెంట్స్ ఇప్పించే ఏర్పాటు చేశాము.

ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి, పెన్షన్స్‌కు సంబంధించి ఇవి ఎక్కడైనా పొరపాట్లు జరుగుతున్నాయా, ఎక్కడైనా అనర్హులకు ఇళ్లు వచ్చాయా, అర్హులైన వారికి ఇళ్లు రాకుండా పోయాయా, అర్హులైన వారికి పెన్షన్స్ రాకుండా పోయాయా అని ఏప్రిల్ మాసంలో మొత్తం రాష్ట్రంలో ఇందిరమ్మ గ్రామాలలో మళ్లీ థర్డ్ పార్టీ వెరిఫికేషన్ చేస్తున్నాము. ఎక్కడైనా పొరపాట్లు ఉంటే మా దృష్టికి వచ్చినప్పుడు వాటిని వెరిఫై చేసే ప్రయత్నం చేస్తున్నాము. నిన్న ఉదయం అనుకుంటాను ఎన్.ఆర్.ఇ. జి.పి లో మహబూబ్‌నగర్ జిల్లాలో కొన్ని గ్రామాల పేర్లు చెప్పారు. ఆ గ్రామాల పేర్లు చెప్పి ఇక్కడి నుంచి ప్రజలు పనులు లేక వలసలు పోయారు అన్నారు. ఉదయం 4.30 గంటలకు మహబూబ్ నగర్ జిల్లా కలక్టర్‌తో మాట్లాడాను. "అమ్మా ఇవ్వాళ ఈనాడు చూశావా'' అంటే మాకు ఇంకా రాలేదు సార్ అన్నదామె. ఈనాడు పత్రిక చూడమ్మా, ఫలానా మూడు గ్రామాలకు ఎన్.ఆర్.ఇ. జి.పి సరిగా జరగడం లేదంట అని చెప్పాను. మళ్లీ నిన్న రాత్రి ఆమె ఫోన్ చేసింది. ఈ మూడు గ్రామాలలో *చిన్నచి న్న సమస్యలు ఉన్న మాట వాస్తవం అండీ. ఒక గ్రామంలో సర్పంచ్ గ్రామంలో తిరుణాళ్ల జరుగుతోంది కాబట్టి ఆ ప్రోగ్రామ్‌లో ఉన్నాడు, మరో గ్రామంలో మామూలుగా ట్రెడిషనల్‌గా వారికి బాంబే దగ్గర ప్రతి సీజన్‌లో వారు పనులకు పోతారంట. వారికి అక్కడ రెండు వందల రూపాయలు కూలీ వస్తుంది కాబట్టి ఇక్కడ వచ్చే 100, 80 రూపాయలు చాలడం లేదని మగవారు వలసలు పోతున్నారు. ఎంత చెప్పినా కానీ మాకు అక్కడ అదనంగా ఆదాయం వస్తుంది కాబట్టి అక్కడికే పోతాము అంటున్నారు. ఇంకో చోటేమో పి.డి లేక గడచిన* రెండు మాసాలుగా ఐడెంటిఫికేషన్ ఆఫ్ వర్క్స్ జరగలేదు కాబట్టి ఆ గ్రామంలో ప్రాబ్లమ్ ఉంది అని అన్నారు. ఎక్కడ ఏ ప్రాబ్లమ్ ఉన్నా, ఆ ప్రాబ్లమ్ మా దృష్టికి వచ్చినా చీఫ్ మినిస్టర్ ఆఫీసులో ఉన్న 4 ఐ.ఏ.ఎస్ ఆఫీసర్స్, 1 ఐ.ఏ.ఎస్ ఆఫీసర్ ఉన్నారు. వీళ్లందరికీ డిఫరెంట్, డిఫరెంట్ డిపార్ట్‌మెంట్స్ అప్పగించి ఉన్నాయి. ఆ డిపార్ట్ మెంట్స్‌లో ఎక్కడ ఏ విధమైన ఇబ్బంది జరిగినా, వారి దృష్టికి వచ్చినా, పేపర్లలో అటువంటి ఇన్‌ఫర్మేషన్ వచ్చినా అప్పటికప్పుడు చర్య తీసుకుంటున్నాము. ప్రతి రోజు ఎక్కడ ఏ విధమైన ఇబ్బంది వచ్చినా అన్నీ చూస్తున్నాము. నిన్నా, మొన్నా డిపెప్‌కి సంబంధించిన సమస్య వచ్చింది. డిపెప్‌కు సంబంధించిన సమస్య అధ్యక్షా, ఈ సమస్యకు ఆద్యం గడచిన 25 సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో ఇతర రాష్ట్రాలలో కూడా జరుగుతోంది. పి. డి ఎకౌంట్స్ అని మొదలయ్యాయి. అంతకు ముందు లేదు. పి. డి ఎకౌంట్ అంటె పబ్లిక్ డిపాజిట్ ఎమౌంట్. అంటే ఒకసారి ఒక డిపార్టుమెంట్‌కు బడ్జెట్ ఏలకేషన్స్ ఇస్తే – మామూలుగా గవర్నమెంట్ ఎకౌంట్స్ అయితే కనుక బడ్జెట్ ఏలకేషన్స్ ఉన్నా కూడా ఫలానా పనికి ఫలానా అని చెప్పి ఆ పనికి సంబంధించి ఫలానా ఖర్చుపెట్టుకోవాలనుకుంటే మళ్లీ సర్టిఫైడ్ ఆఫీసరో, ట్రెజరీ ఆఫీసరో సంతకం పెట్టాలి. ఆ విధంగా అయితే రోజూ చిన్న చిన్న పనులకు *ఇబ్బంది వస్తుంది, పనులు సజావుగా సాగవు, వేగవంతంగా జరగాలంటే పి. డిఎకౌంట్ అని ఏర్పాటు చేసే కార్యక్రమం 25 సంవత్సరాల క్రితం జరిగింది. మరీ ముఖ్యంగా డిపెప్ కి సంబంధిం* చి బాగా ఎక్కువగా విదేశాల నుంచీ కూడా డబ్బులు వచ్చాయి. దాదాపు 7, 8 సంవత్సరాల నుంచీ వచ్చిన ప్రాజెక్టు డబ్బులు పిడి ఎకౌంట్‌లో పెడితే ఆ పి.డి ఎకౌంటులో డైరెక్టుగా మళ్లీ ఎకౌంటింగ్ ప్రాసెస్ అయ్యేది కాదు కాబట్టి మళ్లీ ఖర్చు అయిపోయినట్లుగా కూడా చూపిస్తున్నారు. దాని తరువాత యుటిలైజేషన్ సర్టిఫికెట్ పంపిస్తున్నారు. యుటిలైజేషన్ సర్టిఫికెట్ ఇవ్వకపోతే మళ్లీ సెకండ్ రిలీజ్ రాదు కాబట్టి గవర్నమెంట్ కూడా, అధికారులు కూడా యుటిలైజేషన్ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుంది. తరువాత ఆ మొత్తాలను ఏదో రకంగా ఖర్చు పెట్టుకుందాము అని చెబుతారు. ఇట్లా రకరకాల ప్రాబ్లెమ్స్ ఉన్నాయి అధ్యక్షా. This is basically a system failure. డిపెప్‌లో ఇటువంటి ఫెయిల్యూర్ జరుగుతోంది అని 2003 లో ప్రభుత్వ దృష్టికి వచ్చింది. అది క్రమబద్ధం చేయడానికి

ప్రయత్నం చేశారు. ఆరోజు అక్కడున్న డిపెప్ ప్రాజెక్టు డైరెక్టర్ పూనం మాలకొండయ్య గారిని అక్కడి నుంచి తప్పించి వేశారు. అదంతా పేపర్లలో కూడా వచ్చింది. I think all the teachers know about it. ఆ రోజే దీనికి సంబంధించి జుడిషియరీ ఎంక్వయిరీనో మరొకటో వేసి ఉంటే ఈ రోజు ఈ సమస్య వచ్చి ఉండేది కాదు. ఇప్పుడు ఈ సరసాదేవికి సంబంధించి డిపెప్‌లో ఈ సమస్య కొత్తగా వచ్చింది కాదు. సమస్య వచ్చిన వెంటనే అధికారులు దృష్టికి తీసుకు వచ్చి చూపించారు. 2002 లో రు.10 లక్షలు బిల్లు ఇచ్చారు. 2001 లో బిల్లు ఇచ్చారు. 2003 లో బిల్లు ఇచ్చారు. కానీ దురదృష్టం ఏమంటే ఇంతకు ముందు ఉన్న పరిస్థితి ఏమంటే తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉండగా వారికి కొన్ని అడ్వాంటేజెస్ కూడా ఉన్నాయి. ఉదాహరణకు ఐ.ఎమ్.జి లాంటి సంస్థలకు – అది ఎందుకూ పనికిరాని సంస్థ. 1000 ఎకరాల భూమి గచ్చిబౌలిలో హైటెక్ సిటీకి పక్కనే రు.50 వేలకు ఇచ్చారు. వారు ఎక్కడైతే రు.50 వేలకు ఇచ్చారో అక్కడే దాని పక్కనే చంద్రబాబు నాయుడు గారి భార్య పేరుతో భూమి ఉంది. ఐ.ఎమ్.జి వారికి 2003 లోనో 2004 లోనో ఇస్తే అంతకంటే మూడు సంవత్సరాల క్రితం రు.3 కోట్ల రూపాయలు రిజిస్ట్రేషన్ వాల్యూతో చంద్రబాబు నాయుడి గారి భార్య మరొకరికి అమ్మారు. అంటే మూడు కోట్ల రూపాయలకు అంతకంటే ముందు మూడు సంవత్సరాల క్రితమే రిజిస్ట్రేషన్ అయిన భూమి అంటే ఎంత విలువ ఉంటుందో ఆలోచించండి. కనీసం రు. 6 కోట్లో, 8 కోట్లో, 10 కోట్లో విలువ ఉన్న భూమి ఎకరా రు.50 వేలకు ఇచ్చారు. ఒక ఐ.టి పరిశ్రమ వస్తుంది అనుకుంటే కొన్ని లక్షల మందికి ఉపాధి వస్తుంది అనుకుంటే అది కాదు. కొన్ని క్రీడలకు సంబంధించిన స్టేడియమ్స్ కడతారట. లేకపోతే కొంత రియల్ ఎస్టేట్ యాక్టివిటీస్ చేస్తారట. అటువంటి రియల్ ఎస్టేట్లకు, క్రీడలకు సంబంధించిన కార్యక్రమాలకు ఇచ్చే కార్యక్రమం చేశారు. ఇదే కాదు గవర్నమెంట్‌కు సంబంధించిన స్టేడియమ్స్ కూడా ప్రతి సంవత్సరం, రెండు కోట్లో, మూడు కోట్లో మెయిన్‌టెనెన్స్ డబ్బు కూడా ఇచ్చి ఆ ఐ.ఎమ్.జి కి అప్పగించే ప్రయత్నా లు చేస్తున్నారు. ఆ రోజు ఒక్క పేపర్ కూడా ఇదేదో తప్పు జరుగుతోంది అని రాయలేదు. కానీ ఆ రోజు స్టాంప్ డ్యూటీ కూడా ఫ్రీ. ఈ రోజు కడప లాంటి జిల్లాలో ఒక్క పరిశ్రమ వస్తుంది అనుకుంటే ఎంతో కష్టపడి పరిశ్రమ తెచ్చుకునే ప్రయత్నం చేస్తు న్నాము. నా కుమారుడు ఒక పరిశ్రమ పెడతాను అంటే ఐదు వేల రూపాయలు కూడా చేయని గుట్టపో రంబోకు భూమిని కేటాయించాము. నల్లింగాయపల్లి అనే ఒక గ్రామంలో మామూలుగా అగ్రికల్చర్ ల్యాండ్స్ ఉన్నాయి. ఊరి పక్కన గుట్ట ఉంది. ఆ గుట్ట పైన పెద్ద లెవల్ ల్యాండ్ ఉంది. అటువంటి గడ్డి కూడా మొలవని భూమిని ఊపగట్టే అంటాము.

మ. 2.00

అటువంటి గడ్డి కూడా మొలవని భూమి అది. అటువంటి భూమిని తక్కువ ధరకు యిస్తే , ముఖ్యమంత్రి కొడుకు కాబట్టి తక్కువ ధరకు యిచ్చారని అంటారని, నాకు చెడ్డ పేరు రాకుండా వుండాలని జిల్లా కలెక్టర్‌కు చెప్పాను. గుట్ట పోరంబోకుకు సంబంధించిన భూమి రిజిస్టర్ కాదు. ఎసైన్‌మెంట్ కూడా ఎప్పుడూ కాలేదు. అటువంటి భూమిని, ఊరిలో రిజిస్ట్రేషన్ వేల్యూ రు. 13 వేలో, రు. 18 వేలో వుంటే , జిల్లా కలెక్టర్‌కు ముందే చెప్పాను . కలెక్టర్ రు. 50 వేలకు రికమండ్ చేస్తే సిసిఎలతో లక్ష రూపాయలకు రికమండ్ చేయించాను. ముఖ్యమంత్రి కొడుకు కాబట్టి ఏమి చేసినా తక్కువకు చేశారు అనే అపవాదు రాకుండా చేయాలని చేశాము. దానికి నిన్న రకరకాలుగా ప్రతిపక్షాలు మాట్లాడాయి, పత్రికలు స్పందించాయి. నేను అన్ని పత్రికలను అనడంలేదు అధ్యక్షా. ఒకటి, రెండు పత్రికలు మరీ ప్రధానంగా పనిగట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పులు చేస్తోందని ప్రచారం చేస్తున్నాయి. మరీ ముఖ్యంగా ఒక పత్రిక తాను చేస్తున్న తప్పుడు వ్యాపారాలకు తప్పు చేస్తున్నావు అని రాష్ట్ర ప్రభుత్వం చర్య తీసుకునే ప్రయత్నం చేస్తే ఆ పత్రిక యజమాని హైకోర్టులో కేసు వేస్తాడు. ' నేను పత్రికా యజమానిని. కాంగ్రెస్ ప్రభుత్వం నా పైన కక్ష కట్టింది. కారణం ఏమంటే 1983లో

రామారావును అధికారంలోకి తెచ్చింది నేను. అప్పటి నుండి కాంగ్రెస్ పార్టీకి, కాంగ్రెస్ నాయకత్వానికి నేనంటే పడదు' అంటాడు. అధ్యక్షా, నేను ఏమి చేయాలో మీరే చెప్పండి. మొత్తం రాష్ట్రానికి సంబంధించి గడచిన మూడు, నాలుగు, ఐదు, ఆరు సంవత్సరాల్లో కోఆపరేటివ్ బ్యాంకులు ఏడెనిమిది మునిగిపోయాయి. మునిగిన అన్ని బ్యాంక్సుకు కలిపి డిపాజిటర్స్‌కు వారికి యివ్వవలసిన డబ్బు వెనక్కి యివ్వకుండా పోయింది దాదాపు రు.700 కోట్లు. పత్రికా యజమాని రు. 2700 కోట్లు చట్ట వ్యతిరేకంగా డిపాజిట్స్ తీసుకుంటే ఆ డిపాజిటర్స్‌ను పరిరక్షణ చేయవలసిన బాధ్యత చట్ట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి వుంటే, రాష్ట్ర ప్రభుత్వం దాన్ని నిర్వహించే ప్రయత్నం చేస్తూ వుంటే కొన్ని ప్రతి పక్ష పార్టీలు నేను కక్ష కట్టి రామోజీరావు పైన కక్ష తీర్చుకునే కార్యక్రమం చేస్తున్నానని అంటున్నాయి. పత్రికా స్వేచ్ఛను హరిస్తున్నానని అంటున్నారు. తనకు పత్రిక వుంది కాబట్టి తాను యిర్రెగ్యులర్ యాక్టివిటీస్ ఎన్ని చేసినా మాట్లాడకూడదు. నాంపల్లి నుండి న్యూ ఢిల్లీ దాకా అన్ని కోర్టులను ఆశ్రయించి, ఏదో ఒక విధంగా రాష్ట్రప్రభుత్వం దీనికి సంబంధించిన డిపాజిటర్స్ లిస్ట్ తీసుకునే ప్రయత్నం చేస్తే ఆ లిస్టు రానీయకుండా అన్ని కోర్టులను ఆశ్రయించే కార్యక్రమం చేశారు. కోర్టుల్లో టెక్నికల్ సమస్యలు వుంటాయి కనుక వాటిని అధిగమించే ప్రయత్నం చేస్తున్నాము. అధ్యక్షా, మీకు తెలుసు. కొంతమంది ఎంత పారదర్శకంగా వుండే ప్రయత్నం చేసినా ఏదో ఒకటి అనేవారు వుంటారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో వుండగా ఎన్ని రకాల ఎలిగేషన్స్ వారి పైన వచ్చినా ఒక్క జ్యూడిషియల్ ప్రోబ్ వేసుకోలేదు. ఒక్క సిబిఐ ఎంక్వయిరీ వేయలేదు. మేము అధికారంలో వున్నప్పుడు అడిగిన ప్రతి చోట, మేజర్ ఎలిగేషన్ వచ్చిన ప్రతిచోట జ్యూడిషియల్ ఎంక్వయిరీ కావాలంటే జ్యూడిషియల్ ఎంక్వయిరీ, సిబిఐ ఎంక్వయిరీ కావాలంటే సిబిఐ ఎంక్వయిరీ వేశాము. కారణం ఏమంటే తెలుగుదేశం పార్టీ అధికారంలో వుండగా ఏ ఎంక్వయిరీ వేసినా వారి లొసుగులు బయటకు వస్తాయనే భయం వారికివుండేది. మా దగ్గర ఏవిధమైన తప్పులు లేవు కాబట్టి యిబ్బంది లేకుండా ఎప్పుడు ఏవిధమైన అవసరం వచ్చినా సిబిఐ ఎంక్వయిరీ అంటే సిబిఐ ఎంక్వయిరీ, జ్యూడిషియల్ ఎంక్వయిరీ అడుగుతే జ్యూడిషియల్ ఎంక్వయిరీ వేసుకుంటున్నాము. నిన్న హౌస్‌లో నాగం జనార్దనరెడ్డిని కూడా అడిగాను.

మిస్టర్ ఛైర్మన్: చిన్న కథ వుంది భాగవతంలో. నిజంగా చాలా ఆవేదనతో చెబుతున్నారు. రేపల్లెలో యశోదమ్మ గోపికలతో చెబుతుందట ఊరంతా మా కృష్ణుడేనా అని. అది అందరికీ తెలుసు.

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షాజనార్దనరెడ్డిని అడిగాను ఎంక్వయిరీ వేయమంటావా అని. ఏ ఎంక్వయిరీ వేయడానికైనా మేము సిద్ధమే అధ్యక్షా. ఎప్పుడైనా, అర్థరాత్రి అయినా, అపరాత్రి అయినా ఫలానా విషయంలో నిగ్గుతేల్చాలంటే మేము ఎప్పుడూ వెనుకాడము. చిత్తశుద్ధితో మేము పని చేస్తున్నాము. ప్రభుత్వాధికారులు ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో పని చేయాలని మేము ఆశిస్తున్నాము. ఏ ఒక్కచోట అయినా వారు చేయవలసిన కార్యక్రమాలలో పొరబాట్లు చేస్తే, వాళ్లు బోనఫైడ్ యింటెన్షన్‌తో, తప్పుడు యింటెన్షన్‌తో కాకుండా పొరబాట్లు చేస్తే వారిని కాయాలి. తప్పులు చేసే వారిని క్షమించే పరిస్థితి వుండనే వుండదని మనవి చేస్తున్నాను.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

అటువంటి వారిని మీరు ప్రొటెక్ట్ చేస్తే అల్టిమేట్‌గా నష్టం వచ్చేది మాకు, మా గవర్నమెంట్‌కు అని మాకు తెలియదా? ఈ రాష్ట్రంలో గడచిన మూడు సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుంది. మంచి చేసే ప్రయత్నం చేస్తున్నాము. ప్రజలకు యిచ్చిన వాగ్దానాలు నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తున్నాము. ఇవ్వని

వాగ్దానాలకు సంబంధించి కూడా ఏదయినా యిబ్బంది వుందంటే రెస్పాండ్ అవుతున్నాము. రైతులు, రైతు కూలీలు, పరిశ్రమలు, ఈ రకంగా ప్రతి విషయంలో ఎక్కడా రెస్పాండ్ కాలేదు అనిపించుకోకుండా ప్రతిచోట రెస్పాండ్ అవుతూ అన్ని రకాలుగా ఈ రాష్ట్రంలో ప్రగతిపథంలో ముందుకు తీసుకుపోతున్నాము. ప్రతిపక్షాలను, మిత్రపక్షాలను కోరుతున్నాము , మీ దృష్టికి యిబ్బందులు వస్తే చెప్పండి. ప్రతి యిబ్బందిని అధిగమించే ప్రయత్నం చేద్దాము. సహచర పరిషత్ సభ్యులకు ఒకటి మనవి చేస్తున్నాను. టెన్త్ క్లాస్ ఎగ్జామినేషన్స్‌కు సంబంధించి యిన్‌విజిలేషన్ చేయవలసి వుంటుంది టీచర్స్. పరీక్షలు వచ్చినప్పుడే వారి సమస్యలు లేవనెత్తితే ఎలా? స్పాట్ వేల్యుయేషన్ చేయాలి. ఈ సమస్యను యిప్పుడు తీర్చకపోతే we will not cooperate with the Government and we will go on agitation అని అనడం పద్ధతి కాదు. డెమోక్రసీలో మీరు కూడా ఒక భాగం . వారికి మామూలుగా అవకాశం లేకపోయినా, టీచర్స్ రిప్రజెంటేటివ్స్‌ను యిక్కడ పెట్టుకున్నది వారి సాధకబాధకాలను తెలియజేయడానికే కదా. టీచర్స్ అంటే మాకు అత్యంత గౌరవ భావం వుంది. సమాజాన్ని ఒక మంచి సమాజంగా తీర్చిదిద్దేది వారే. అవసరమైన సమయంలో గొంతు మీద కత్తి పెట్టవద్దండీ. 12 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు వున్నారు. సమస్యలు చాలా వుంటాయి. ప్రతి సంవత్సరం , ప్రతి రోజు సమస్య తీరాలంటే తీరదు. సమయం వచ్చినప్పుడు తప్పకుండా తీర్చవలసిన అవసరం వుంటుంది. కానీ ఆ సమయం పరీక్షలు వచ్చినప్పుడు చూపించవద్దని అంటున్నాను. మీరు అడుగుతున్నారు నోషనల్ యింక్రిమెంట్ యివ్వాలని. నోషనల్ యింక్రిమెంట్ యిచ్చే విధానం మిగతా డిపార్ట్‌మెంట్స్‌లో వుందో, లేదో వెరిఫై చేయాలి. మిగిలిన డిపార్ట్‌మెంట్స్‌లో లేదంటే దానికి సంబంధించిన ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ రు. 32 కోట్ల లోపు వుంటే we will take it up and we will do it. ఫైనాన్స్ వారు వెరిఫై చేస్తే రు. 40 కోట్లని ప్రిలిమనరీగా తేలినట్లుగా చెబుతున్నారు. మనం సమస్యను పరిష్కరించుకోవాలి.

గవర్నమెంట్ అంటే మంత్రివర్గం కాదు. మా దృష్టిలో మంత్రివర్గం ఏదయినా పాలసీ యింప్లిమెంట్ చేయండని ఆదేశాలు యివ్వగలదు తప్ప చేయవలసింది అల్టిమేట్‌గా The delivery mechanism is totally in the hands of the Government Servants.

మ.2.10

మీ ద్వారానే చేయించుకోవాలి మేము. అల్టిమేట్‌గా మేము ఏ ఆలోచన చేసినా, ఎంత ఖర్చు పెట్టినా, ప్రజలకు ప్రాపర్‌గా దానికి సంబంధించిన డెలివర్సీ మీ ద్వారానే జరగాలి. ఫేయిర్ ప్రైజ్ షాపుల్లోని బియ్యం డెలివరీ దగ్గర నుండి, వైద్యులు చేసే వైద్యం దగ్గర నుండి, టీచర్స్ ఇచ్చే విద్య దగ్గర నుండి ప్రతి డెలివరీ you can take it that we will do. మిమ్మల్ని ఏ ఒక్కసారి కూడా తప్పుగా చూడము, తక్కువుగా చూడము, మీకు సంబంధించిన ప్రతి సమస్యను తీర్చే ప్రయత్నం చేస్తున్నాము. పే రివిజన్ కమీషన్‌కు సంబంధించి మా దగ్గర ఉన్నా, లేకపోయినా ఎంత కష్టపడి చేశామో మీకు బాగా తెలుసు. ఆర్టీసి సంస్థకు మేము ఎంత పెద్దగా సహాయం చేశామో మీకు తెలుసు. ఆర్టీసి గురించి ఇక్కడ మాట్లాడలేకపోయాము కాని, నిన్న అసెంబ్లీలో దాని గురించి నేను వివరించడం జరిగింది. ఆర్టీసికి సంబంధించి రూ. 500 కోట్లు మేరకు రాయితీలు ఇవ్వడం జరిగింది. ఒకవేళ తెలుగుదేశం పార్టీయే అధికారంలో ఉండి ఉంటే, ఈపాటికి ఆర్టీసి అడ్రస్సే లేకుండా పోయేది. నష్టాల బాటలో నడుస్తున్న ఆర్టీసిని ఈనాడు తిరిగి పట్టాల పైన పెట్టాము. నడిపిస్తున్నాము. ప్రతి చోట కూడా ఇం the delivery mechanism is totally in the hands of the Government servants including teachers. మీరు కోఆపరేట్ చేయండి. మీకు ఏదైనా సమస్య ఉంటే ఎప్పటికప్పుడు మాతో

మాట్లాడండి. ఆ సమస్యను పరిష్కరించే కార్యక్రమం చేద్దాము. నేను ఇప్పుడు కూడా మనవి చేస్తున్నాను. మా మంత్రిగారిని పిలిచి చెప్పాను -- JACTO సభ్యుల్ని పిలిపించి మాట్లాడమన్నాను. నేను కూడా ఈ సభ ద్వారా వారిని రిక్వెస్టు చేస్తున్నాను--ఎటువంటి పరిస్థితుల్లో మీరు ఆపొద్దండీ. రోశయ్యగారు ఉన్నారు. నేను ఉన్నాను. సంబంధిత మంత్రులు ఉన్నారు. మీ రిప్రజెంటేటివ్స్ ఉన్నారు. మీరు మా దగ్గరకు ఎప్పుడైనా రావచ్చు. ఏ అర్ధరాత్రి అయినా వచ్చి మా తలుపులు తట్టండి, ఫలానా సమస్య ఉంది అని చెప్పండి. అంతేకాని స్ట్రైక్‌లోకి పోతాము అంటే ఎలా? స్ట్రైక్‌లోకి పోతే గవర్నమెంట్‌కు ఇబ్బంది, పిల్లలకు ఇబ్బంది. తల్లిదండ్రులకు టెన్షన్, పిల్లలకు అనవసరంగా టెన్షన్. కాబట్టి స్పాట్ వాల్యూయేషన్ కార్యక్రమం కొనసాగిద్దాము. కాని మీరు అన్నట్లుగా ఇన్‌ఎలిజిబుల్ లేదా విద్యా వాలంటర్లీతో పేపర్స్ కరెక్షన్ చేయించడం లేదు. నేను కూడా చెక్ చేశాను. రేపటి నుండి తప్పకుండా డ్యూటీస్‌కు అటెండ్ కమ్మని చెప్పండి. We have highest regard to the Government Employees. I request you to kindly use your good offices and see that they should attend the duties. .లేకపోతే చెక్‌బుక్ మీద సంతకం పెట్టేసి ఇవ్వండని రోశయ్యగారిని అడగడానికి వీల్లేదు. మాకు budget constraints చాలా ఉంటాయి. మేము చేసే ప్రతి పని కూడా సామాన్య ప్రజలకు, పేద వర్గాలకు మరీ ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వెనుకబడిన తరగతులు, ఇటువంటి అణగారిపోయిన ఇబ్బందికరమైన పరిస్థితుల్లో ఉన్న ప్రతి ఒక్కరికి ప్రతి మేలు జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం చేసే ప్రతి పనిని మీరు సమర్థించండి. తగిన సలహాలివ్వండి. ప్రతి సలహాను కూడా మేము సీరియస్‌గా కన్సిడర్ చేస్తాము. ఈ విషయాలన్నింటిని ఒక పాలసీగా రూపొందించబడిన గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని I request all the Opposition Parties including the Independent Member to kindly cooperate with the Government and see that the Motion of thanks to the Governors' address is passed unanimously.

శ్రీ పి. రఘునాథ రెడ్డి : సార్, ముఖ్యమంత్రిగారు దాదాపు రెండుగంటలపాటు సుదీర్ఘ ఉపన్యాసం చేశారు. మా మీద ఆరోపణలు చేశారు. వెల్. సంతోషము. కాకపోతే సార్ చెప్పిన వాటిల్లో కొన్నింటికి క్లారిఫికేషన్స్ అడుగుతున్నాము. సార్, అధికారంలోకి వచ్చే ముందు 2.5 లక్షల ఉద్యోగాలిప్పిస్తామని చెప్పారు. అదే విధంగా 1.20 లక్షల బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేస్తామని చెప్పారు. వీటిలో ఇప్పటి వరకు ఎన్ని భర్తీ చేశారో సభకు సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను. రెండవది, ఇంతకు ముందు ఎస్సీ, ఎస్టీ, బిసి లకు పూర్తిగా స్కాలర్‌షిప్పులు ఇచ్చారని చెప్పారు. మార్చి,31 వరకు అన్ని జిల్లాల్లో ఆ విధంగా ఇచ్చారా? వాస్తవానికి బి.సి.ల్లో 55 శాతం దాటి ఇచ్చిన పరిస్థితులు లేవు. అది వాస్తవమా కాదా ముఖ్యమంత్రిగారిని క్లారిఫై చేయమనండి. మూడవది, అనంతపురం జిల్లాకు సంబంధించి నేను ఇంతకు ముందే వాయిదా తీర్మానం ఇస్తే, దాన్ని మీరు డిస్‌అలౌ చేయకముందే రెఫ్యూజ్ చేశారు. మా అనంతపురం జిల్లాలో ముఖ్యమంత్రిగారికి అతి సన్నిహితులైన ఇద్దరు మంత్రులు ఉన్నారు. మెడికల్ కాలేజీ విద్యార్థులు 700 మంది ఈ రోజున రోడ్డున పడ్డారు. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇంతవరకు పర్మిషన్ ఇవ్వలేదు. వారు ఒకవేళ ఎంబిబిఎస్‌పాస్ అయినా, ఎటువంటి పరిస్థితుల్లోనూ పి.జి. కోర్సు చేయడానికి అర్హులు కాలేరు. అక్కడ కనీసం మౌలిక సదుపాయాలు కూడా లేవు. ఏడు సంవత్సరాలైంది. ప్రక్కనే కడపలో రిమ్స్ మెడికల్ కళాశాల పెట్టారు. చాలా సంతోషం. మా ప్రక్క జిల్లాకే వచ్చింది కాబట్టి సంతోషపడుతున్నాము. అదే పద్ధతిలో చూసి, అనంతపురం కాలేజీకి కూడా ఎం.సి.ఐ. పర్మిషన్ ఇప్పించి, ఆ విద్యార్థుల జీవితాల్ని ఆదుకోవలసిందిగా ముఖ్యమంత్రిగారిని మరీ మరీ కోరుతున్నాను.

నాల్గవది, మా నియోజకవర్గంలోనే సైన్స్ సిటీ ప్రతిపాదించారు. చాలా మంచి కార్యక్రమం అది. పది వేల ఎకరాల్లో దాదాపు లక్ష కోట్ల రూ.లతో నెలకొల్పి, 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు అధ్యక్షా. అయితే దీని గురించి ప్రజల్లో చాలా ఆందోళనలు ఉన్నాయి. ఇంత పెద్ద ప్రాజక్టుకు విద్యుత్ ఎట్లా ఇస్తారు? 10 టిఎంసిల వాటర్ ఎట్లా ఇస్తారు, దాని గురించి ఏమి ఆలోచన చేస్తున్నారు? లక్ష కోటి రూ.ల పెట్టుబడి అంటే విదేశీయులకు ఎట్లా ఇస్తారు? వాళ్ల క్రెడిబిలిటీ ఏమిటి? ప్రజలు చాలా అంధకారంలో ఉన్నారు. ఎంఓయు ఏమయింది? దాని గురించి కూడా ముఖ్యమంత్రిగారు సభాముఖంగా చెప్పాలి. వారు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు, మేము శాసనసభ్యులుగా ఉన్నప్పుడు, వారు ఒక మాట చెపుతుండేవారు. చాలా అందంగా ఉండేది. నేను అధికారంలోకి వస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఒక్క రైతు కూడా ఆత్మహత్య చేసుకోడు అని అంటే, చాలా ఆనంద పడ్డాము అధ్యక్షా. కాని ఈ రోజున 400 మంది అన్నదాతలు, రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు చెప్పవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు పాదయాత్ర చేశారు అధ్యక్షా. దాని గురించి ఇంతకు ముందే వారు చెప్పారు ........

(ఈ దశలో శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి జోక్యం చేసుకోబోయారు)

సార్, నేను క్లారిఫికేషన్స్ అడిగిన తర్వాత వారిని చెప్పమనండి. దివాకర్‌రెడ్డిగారు చాలా చక్కగా చెప్పారు. ఆయన చెప్పిన దాని ప్రకారం, సోనియా గాంధీ వచ్చినపుడు ఆయన కూడా ఒక candidate ని దత్తత తీసుకున్నాడు అధ్యక్షా. ఆ దత్తత గురించి ఇప్పటి వరకు ఆయన పట్టించుకోని విషయాన్ని దివాకర్‌రెడ్డిగారికి గుర్తు చేస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : డబ్బు ఇస్తానని చెప్పలేదు. హాస్టల్‌లో పెట్టిస్తానని చెప్పాను. ఇప్పటికి కూడా నేను రెడీ, వారికి కావలసిన స్కూల్‌లో చేర్పించడానికి, కావలసిన సదుపాయాలు కల్పించడానికి.

మిస్టర్ ఛైర్మన్ : రఘునాథరెడ్డిగారు ప్లీజ్ క్లారిఫికేషన్స్ అడగండి.

శ్రీ పి. రఘునాథరెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఏకపక్షంగా ప్రతిపక్షం గొంతు నొక్కడం కరెక్టు కాదు. వారు ఎన్ని ఆరోపణలు చేసినా మేము మారు మాట్లాడకుండా కూర్చొన్నాము. ఎందుకంటే ముఖ్యమంత్రిగారికి గౌరవం ఇవ్వాలి, సభకు గౌరవం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో. మేము అడిగే వాటిలో న్యాయబద్ధమైనవి అయితే చేయండి, లేకపోతే విడిచి పెట్టండి. మీ దృష్టికి తీసుకుని వస్తున్నాము. 1400 కి.మీ. మేరకు ముఖ్యమంత్రిగారు పాదయాత్ర చేశారు. చాలా సంతోషము. నల్గొండ జిల్లా పోచంపల్లిలో జి. నర్సింహ అనే ఒక చేనేత కార్మికుని ఇంటికి ప్రతిపక్షనాయకుడిగా వెళ్లి ఒక మాట అన్నారు -- ఇంకా ఈ దుర్భర పరిస్థితుల్లో చేనేత కార్మికులు ఉన్నారా, మీకు ఇల్లు లేదా, నూలు లేదా అని అడిగారు. ఆ ఇంటికి ఇప్పటికీ కూడా సరైన సౌకర్యాలు కల్పించలేదు అధ్యక్షా. 492 మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటే, ఈ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటున్నదో గవర్నర్‌గారి ప్రసంగంలో చెప్పలేదూ, ఇప్పుడు ముఖ్యమంత్రిగారు కూడా తమ ప్రసంగంలో చెప్పలేదు.

(అధికారపక్ష సభ్యుల నుండి అంతరాయం)

నేను yield కాను అధ్యక్షా. ముఖ్యమంత్రిగారు సమాధానం చెపుతారు. మంత్రులు ఎందుకు లేస్తున్నారు?

(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు నిలబడి అంతరాయం కల్గించసాగారు)

మిస్టర్ ఛైర్మన్: రఘునాథరెడ్డిగారు స్పీచ్‌లు వద్దు, క్లారిఫికేషన్స్ మాత్రమే అడగండి.

శ్రీ కె. రోశయ్య : రఘునాథరెడ్డిగారూ, నేను మీ ప్రసంగానికి అడ్డురావడం లేదు. నా రిక్వెస్టు ఒకటే. జనరల్‌గా ప్రొసీజర్ ఏమిటంటే, జవాబు అయిన తర్వాత, జవాబులో ఏదైనా ఒకటి రెండు సందేహాలుంటే, మీరు కాని, నాగేశ్వరరావుగాని, మిగతా వారు కాని క్లారిఫికేషన్స్ అడిగి ముగించుకోవాలి. ఇప్పుడు ఏమవుతుందంటే, మళ్లా కొత్త కొత్త ఇష్యూస్ ప్రస్తావిస్తే, ఉదాహరణకు పోచంపల్లిలో ఒక ఇంటిలో ఏదో జరిగిందని చెప్పారు. It was not mentioned by the Hon'ble Chief Minister. అది సెపరేట్ ఇష్యూ. నేనేమంటున్నాను అంటే,

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

రఘునాథరెడ్డిగారూ, ఇంత విజ్ఞత కల్గిన మీరు చేనేత కార్మికుల గురించి నేను అనని మాటను నా నోట్లో పెట్టి, అన్నానని చెప్పడం భావ్యం కాదు. ఇండివిడ్యుయల్ కేసును మీరు మెన్షన్ చేశారు.

మ.2.20

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, దయచేసి క్లారిఫికేషన్సు అంటే ఏమిటో పెద్ద లెవరినైనా అడగమనండి. నా మాట అక్కర లేదు. what is clarification?

డా. కె. నాగేశ్వర్ : నిర్దిష్టమైన క్లారిఫికేషన్సు అడగాలి.

CHAIRMAN: Do not make another speech. In clarification there will be one or two mentions only. It cannot be like that. If you want reply it is not good. You have got experience there also.

శ్రీ పి. రఘునాధరెడ్డి : మేము కోఆపరేట్ చేస్తాము.

CHAIRMAN: You are making another speech but not supplementary.

శ్రీ పి. రఘునాధరెడ్డి : ఆంధ్రప్రదేశ్‌లో రాయలసీమ ఉంది. తెలంగాణా ఉంది. సర్కారు ఉంది. తెలంగాణాకు ..

CHAIRMAN: Do you want to make supplementary speech? Then, I have to call P. Nageswara Rao.

శ్రీ పి. రఘునాధరెడ్డి : ముఖ్యమంత్రి గారిని అడిగేది, మూడు ప్రాంతాలకు తగిన బడ్జెట్ కేటాయించండి. తెలంగాణా ప్రత్యేకవాదం ఉందని విపరీతంగా ఇచ్చి, సస్యశ్యామలంగా చేస్తున్నారు. కాకపోతే మా ఆంధ్రకు, రాయలసీమకు కూడా కేటాయించాలని కోరుతున్నాను.

CHAIRMAN: Do not make it an issue. It cannot be a speech. పువ్వాడ నాగేశ్వర రావు గారూ.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, మీ ద్వారా ముఖ్యమంత్రి గారి అభినందిస్తున్నాను సార్, వారు ఓపిగా, లాజిగ్గా, నిదానంగా రిప్లయ్ ఇచ్చినందుకు.

( శ్రీ పి. రఘునాధరెడ్డి నుంచి అంతరాయం)

CHAIRMAN: I cannot give mike to you. Another Member is on his legs.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, 2004 మే 14వ తేదీన ప్రమాణ స్వీకారం చేశారు. వారు చెప్పినట్లు ఎన్నికల వాగ్దానాలను చాలా వరకు అమలు చేయడానికి ప్రయత్నాలు చేశారు. కొంత సఫలీకృతం అయ్యారు. ఇంకా కొన్ని ఆన్‌గోయింగ్ ఉన్నాయి. 5 సంవత్సరాల టెర్మ్ కదా. నేను అడిగేవాటికి మీరు రిప్లయితో సంసిద్ధంగా లేకపోయినా తర్వాత ఇవ్వవచ్చును. I will be very happy. My doubts should be clarified. 2004 లో మీరు అధికారంలోకి వచ్చినపుడు పన్నులు వేయలేదు రోశయ్య గారు, I know pretty well. మేము ఇక్కడ లేకపోయినా, స్టడీ చేస్తూ వుంటాము. వ్యాట్ ద్వారా పదే పదే అనేక పాయింట్సులో పన్నులు పడుతున్నాయి. 2004లో వ్యాట్ ద్వారా ఈ రాష్ట్రానికి ఆదాయం ఎంత? ఈ వేళ 2007లో ఏప్రిల్ వచ్చేసరికి వ్యాట్ ఆదాయం ఎంత? రిజిస్ట్రేషన్ ద్వారా 2004లో ఎంత ఆదాయం వచ్చింది? ఇప్పుడు రిజిస్ట్రేషన్సు ద్వారా ఎంత ఆదాయం వస్తోంది? ఎక్సైజు ద్వారా 2004లో మీరు అధికారంలోకి వచ్చినపుడు ఎంత ఆదాయం వస్తోంది? ఇపుడెంత వచ్చింది? కొన్ని చర్యలు తీసుకున్నారు. మాకు తెలుసు. 1993 అనుకుంటాను, no more further recruitment in the Government Sector అని చట్టం చేశాము. అందరం పాత్రధారులమే. అప్పుడు వాకవుట్ చేశాం. There was an act. ఈ జాబ్సు కంప్లీట్ కాకపోవడం వల్ల ఆనాడు వారు అధికారంలోకి వచ్చినపుడు ఎంత సేవింగ్ అవుతోంది? ఇప్పుడు మీరు అధికారంలోకి వచ్చేక ఆ ఉద్యోగాలు భర్తీ చేయకపోవడం వల్ల సంవత్సరానికి ఎంత మిగులు సేవింగ్ అవుతోంది?

ప్రభుత్వ స్థలాల విషయంలో, హుడా, either HUDA or VUDA or whatever it is and where it is అవసరం లేనివి అమ్మకం పెడుతున్నాం. వేలం వేస్తున్నాం. Though it is transparent. దాని ద్వారా ఆదాయం ఎంత వస్తుంది? I am not making any allegations against it. దయచేసి, ఈ నాలుగైదు పాయింట్సు వీలైతే ఇప్పుడు క్లారిఫై చేస్తే, I will be very happy. రోశయ్య గారి నోటి మీద ఉంటుందేమో. ముఖ్యమంత్రి గారికి సప్లయి చేస్తారు. లేకపోతే తర్వాత పంపించినా సరే. ప్రభుత్వం ఈ 3 ఏళ్లల్లో ఆదాయం ఎంత పెంచుకున్నారు? ప్రపోర్షనేట్‌గా డెవలప్‌మెంటు ఎంత అవుతోంది? తెలుసుకుంటే, వారికి ఉపయోగపడుతుంది, మాకు ఉపయోగపడుతుంది. మేము వారన్నట్లే, సద్విమర్శ చేస్తూ వుంటాము, ప్రజల పక్షాన. మంచిదనిపిస్తే తీసుకోండి. లేకపోతే వదిలిపెడదాము. కరప్షన్ కంట్రోల్ చేయడానికి మీరు చేసే ప్రతి ప్రయత్నాన్ని అభినందిస్తున్నాము. I also heard the speech of the Chief Minister. ఎంక్వయిరీలు వేశారు. It should take place. అందులో కరప్షన్ ఛార్జెస్ మీద. వ్యవస్థలో వచ్చిన లోటుపాట్లు, ప్రభుత్వ ధనం దుర్వినియోగం అయ్యే పరిస్థితి చూస్తున్నాము. ఎంత వీలైతే అంత దానిని కంట్రోల్ చేసి, సిస్టం మార్చడానికి ప్రయత్నం చేస్తే మేము అభినందిస్తాము. వీలైతే సమాచారం సప్లయి చేయమని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. సీతారాములు : పెద్దలు గౌ. ముఖ్యమంత్రి గారు చాలా విషయాలు తెలియజేశారు. సంతోషం. అయితే, ఒక్క విషయం. చేసిన వాగ్దానాలను అమలు చేయాలని మేము కోరుతున్నాము. వాగ్దాన భంగం చేయవద్దని కోరుతున్నాం. కరెంటు విషయంలో కూడా తమరు ఎన్నికల ముందు వాగ్దానాలు చేశారు. ఆ వాగ్దానాలు భంగం కాకుండా అక్షరాలా అమలు చేయాలని కోరుతున్నాము. మా రాఘవులు గారు కూడా అదే విజ్ఞప్తి చేశారు. ఇంకొక అంశం, ఎన్నికల కంటే ముందు పెద్దలు ముఖ్యమంత్రి గారు కాక ముందు, మా పార్టీకి సంబంధించిన వాళ్లం అనేక ఉద్యమాలు చేశాము. ప్రపంచబ్యాంకు విధానాలను వ్యతిరేకిస్తూ , వారి షరతులను వ్యతిరేకిస్తూ ఆ విధానాలను చంద్రబాబు నాయుడు గారి లాగా అమలు చేయబోమని ఆ రోజు చెప్పడం జరిగింది. దురదృష్టకరంగా అవే విధానాలు ఇప్పుడు అమలు జరుగుతున్నాయి. ఇది వాగ్దాన భంగం కాదా అని అడుగుతున్నాను.

అదే విధంగా నల్గొండ జిల్లాకు ఫ్లోరిన్ ఎఫెక్టు అయిన వారికి 2 సంవత్సరాలుగా నీళ్లు ఇస్తామని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు నల్గొండ జిల్లాకు 26 సార్లు రావడం జరిగింది. ఈ రోజుకు కూడా పూర్తిగా నీళ్లు అందడం లేదు. కొన్ని గ్రామాలకు మాత్రమే అందుతున్నాయి. ఇంకా కొన్ని గ్రామాలకు అందజేయాల్సి ఉంది. ఈ 2 సంవత్సరాలలో రూ.1170 కోట్లు ఖర్చు చేసి, హైదరాబాదుకు ఆఘమేఘాల మీద నీళ్లు ఇచ్చారు. రూ.42 కోట్లు నల్గొండకు ఇస్తామని ఇవ్వలేదు. వివిధ డిపార్టుమెంట్సు మధ్య సమన్వయం లేక సర్కారు డబ్బు ఖర్చు అయినా నిరుపయోగంగా ఉండే పరిస్థితి ఉంది. గ్రామాలలో పైపులు వేశారు. అలాగే వదలి వేశారు. అది గ్రామాల సమస్య అంటున్నారు. డిపార్టుమెంట్సు మధ్య సమన్వయం ఉంటే ఇప్పటికే కొన్ని గ్రామాలకు నీళ్లు అందించే అవకాశం ఉంది. దయచేసి, తక్షణం నల్గొండ జిల్లాకు ఫోరిన్ రహిత నీటిని అందించాలని కోరుతున్నాను.

చేనేత కార్మికులకు చనిపోయిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇస్తామన్నారు. చనిపోయిన వారి కుటుంబాలకు ఇవ్వలేదు. దయచేసి, ఇవ్వాలని కోరుతున్నాను.
మ . 2 . 30

రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయి . ఆ ప్రభుత్వంలో జరిగింది, ఈ ప్రభుత్వంలో కూడా జరుగుతున్నాయి . దీనిని ఆపాలంటే జయతి ఘోష్ కమీషన్ నివేదిక ఇంప్లిమెంట్ చేయాలని, అది గవర్నరుగారి ప్రసంగంలో కూడా ఉండాలని కోరాము . దురదృష్టం . ఆ అంశం రాలేదు . గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాము . జయితి ఘోష్ కమిటీని ఇంప్లిమెంట్ చేస్తే అనేక సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది . రైతులకు రు . 3 వేల కోట్లు ప్రభుత్వం వడ్డీ మాఫీ ప్రకటించింది . అసలు ఆ ప్రసక్తే లేదు . ఇంతవరకు ఇంప్లిమెంట్ చేయలేదు . గౌరవ ముఖ్యమంత్రిగారు ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీలకు సంబంధంచి చాలా విషయాలు చెప్పారు . నా అభిప్రాయం ఏమిటంటే ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు జనాభా ప్రాతిపదికగా బడ్జెట్ కేటాయింపులు జరిపితే బాగుంటుంది . సాంకేతికంగా అంకెలు బేస్ చేసుకుని చెప్పడం మంచిది కాదు . జనాభా ప్రాతిపదికగా నిధులు కేటాయించాలి . గ్రామ పంచాయతీలకు అధికారాలు, నిధులు ఇస్తామని చెప్పారు . అధికారాలు లేవు, నిధులు లేవు . గ్రామాలు కుంటుపడుతున్నాయి . ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు స్పందించి, ఖచ్చితంగా అధికారాలు, నిధులు ఇవ్వాలని కోరుతున్నాను . గ్రామసేవకులకు , గ్రామ పంచాయతీ వర్కర్లకు నెలసరి వేతనాలు రావడంలేదు . వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

(Interruptions)

CHAIRMAN: Now, Mr. Dilip Kumar. Please resume your seat. Please resume your seat.

శ్రీ కె . దిలీప్‌కుమార్ : (వరంగల్, ఖమ్మం అండ్ నల్గొండ) అధ్యక్షా, లక్షలాదిమంది తెలంగాణా ప్రాంత నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారు . 610 జీవో ఎప్పటివరకు అమలుచేస్తారు ? ముఖ్యమంత్రిగారు నిర్దిష్టమైన హామీ ఇస్తారా ? ఎప్పుడు ఈ 610 జీవో అమలవుతుంది . పోతిరెడ్డిపాడుకు మిగులు జలాలు తీసుకుని పోతున్నాము 600 నుండి 800 టిఎంసి వరకు గత 30 సంవత్సరాల నుండి సముద్రం పాలవుతున్నదని ఇరిగేషన్ మంత్రిగారు చెప్పారు . సంక్రాంతినాడు టివిలలో చూశాము . అని వారి మాటలలోనే చెబుతున్నాను . అదే మిగులు జలాల నుండి నల్గొండ జిల్లా లో ఫ్లోరిన్‌తో విలవిల లాడుతుంది కాబట్టి 200 టిఎంసి కేటాయించి విముక్తి చేస్తారా లేదా ? తెలంగాణా ప్రాజెక్టులకు మీ ప్రయారిటీ ఏమిటి ? మీ ప్రాంతంలో ఆఘమేఘాల మీద ప్రాజెక్టులు కడుతుంటే, తెలంగాణా ప్రాజెక్టులకు కూడా అట్లాగే ఇస్తారా ? తెలంగాణా ప్రాంతానికి ఇచ్చే నీరు ఎంత ? ఎన్ని టిఎంసిలకు మీరు ఇచ్చే లెక్కలతో సంబంధం లేకుండా తెలంగాణాకు ఎన్ని టిఎంసిల వాటా ఇవ్వబోతున్నారు . పెండింగ్ ప్రాజెక్టులు ఎప్పుడు పూర్తిచేస్తారు . దుమ్ముగూడెం, ఎస్ఆర్ఎస్‌పి గానీ ఏ ప్రాజెక్టయినా సరే తెలంగాణా ప్రయోజనాలను పక్కకుపెట్టి వేరేప్రాంతానికి ప్రాధాన్యతలు ఇస్తున్నారు . ప్రాజెక్టులు కట్టి దుర్భిక్ష, క్షామపీడిత ప్రాంతాలకు నీరు ఇస్తామంటే మేము వద్దనడంలేదు . కానీ తెలంగాణా ప్రాంతంలో సాగునీరుకు కానీ, త్రాగునీరు విషయంలో కానీ చాలా అన్యాయానికి గురి కావడమే కాకుండా ఇబ్బందులలో ఉన్నాము . కాబట్టి ఈ ప్రాజెక్టులను పక్కకుపెట్టి వేరే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వడం సమంజసం కాదు . వరద కాలువ గాని, ఎస్ ఆర్ఎస్‌పి గానీ తెలంగాణా ప్రాంతానికి సంబంధించి ఈ ప్రాజెక్టుల వివరాలు ముఖ్యమంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, రఘునాథ రెడ్డిగారు ఉద్యోగాల విషయం అడిగారు . రెండున్నర లక్షల ఉద్యోగాలు భర్తీచేయాలని అన్నారు . ప్రతి డిపార్ట్‌మెంట్ లోను ఎన్నయితే భర్తీ చేయాలో వాటిని చేసే కార్యక్రమం చేస్తున్నాము . ఉదాహరణకు దాదాపు 10 సంవత్సరాల నుండి డాక్టర్లు, నర్సుల రిక్రూట్‌మెంట్ లేదు . మేము అధికారంలోకి వచ్చిన తరువాత రెండువేల మంది డాక్టర్లు, 4, 5 వేల మంది నర్సులను రిక్రూట్ చేశాము . పంచాయతీ రాజ్ ఇంజనీర్లను రిక్రూట్ చేశాము . పారా మెడికల్ సిబ్బందిని తీసుకున్నాము . పోలీసులు, టీచర్లను రిక్రూట్ చేశాము . బ్యాక్‌లాగ్ వేకెన్సీలకు సంబంధించి సమస్య లేనే లేదు . సూపర్‌న్యూమరీ పోస్టులు క్రియేట్‌చేసి బ్యాక్‌లాగ్ ఫిలప్ చేస్తాము . బ్యాక్‌లాగ్ వేకెన్సీలు దాదాపు లేవు . ఉద్యోగావకాశాలు జనరల్‌గా గవర్నమెంట్‌లో వచ్చే ఎంప్లాయిమెంట్ చాలా తక్కువగా ఉంటుంది . ప్రైవేటులో చాలా ఎక్కువగా ఉంటుంది . The other day ఐసి ఐ సి ఐ బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ మిస్టర్ కామత్ నాలుగయిదు రోజుల క్రితం వచ్చారు . నాలెడ్జి జోన్‌లో 10 ఎకరాల ల్యాండ్ తీసుకుని వారు బిల్డింగు కడుతున్నారు . ఆ బ్యాంకుకు సంబంధించిన ఆ బిల్డింగులో దాదాపు 25 వేల మంది ఉద్యోగులు పనిచేస్తారు . సుమారు 20 వేల ఉద్యోగాలు వారు ఇస్తున్నారు . దేశానికి సంబంధించి బ్యాంకు ఆఫీసు అక్కడ

కడుతున్నారా అంటే కేవలం సౌత్ ఇండియా నాలుగు రాష్ట్రాలకు సంబంధించిన బ్యాంకు ఆఫీసు అక్కడ వుటుందని వారు చెప్పారు . అంటే ఆ బ్యాంకులో ఒకే రూఫ్ క్రింద 25 వేల మంది ఉంటారు . ఫ్యాబ్‌సిటికి సంబంధించి విశాఖపట్టణంలో రిక్రూట్‌మెంట్ ప్రారంభం అయింది . వచ్చే రెండు సంవత్సరాలలో కనీసం 30 వేలు, వారు 60 వేలు ఇస్తామని అంటున్నారు Most of them are women. నెల్లూరులో అప్యాచి కనస్ట్రక్షన్ ప్రారంభం అయింది . ఇప్పటికి రెండువేల మందిని రిక్రూట్ చేశారు . వచ్చే రెండు సంవత్సరాలలో మరొక 20 వేల మంది రిక్రూట్ అవుతున్నారు . ఎంప్లాయిమెంట్ విపరీతంగా పెరుగుతుంది . వారు కూడా ఇంగ్లీషు వచ్చిన వారు కానే కాదు . కేవలం 5వ తరగతి చదివిన వారు మాత్రమే . ఇప్పుడున్న ఉద్యోగ అవకాశాల మేరకు గవర్నమెంట్ ఎంప్లాయిమెంట్ మీద అధారపడే సమస్య లేదు . ప్రైవేటు ఎంప్లాయిమెంట్ బాగా పెరుగుతున్నది . పోయిన సంవత్సరం బిసి స్కాలర్‌షిప్స్ ఇవ్వలేదని రఘునాథ రెడ్డిగారు చెప్పారు . 100% saturation for B.Cs and Minorities. పోయిన సంవత్సరం ఇవ్వలేదు . అంతకుముందు సంవత్సరం ఇవ్వలేదు . అంతకు ముందు పది సంవత్సరాల నుండి ఇవ్వలేదు . అంతకుముందు 30 సంవత్సరాల నుండి ఇవ్వలేదు . బిసిలకు నూరు శాతం ఇచ్చే పరిస్థితి లేదు . ఈ సంవత్సరం నుండి నూరు శాతం బిసి, మైనారిటీలకు శ్యాచురేట్ చేసుకున్నాము . అంతకు ముందు మిగిలిపోయి ఉంటారు . అనంతపూర్ మెడికల్ కాలేజ్‌కు సమస్యలున్నాయని అన్నారు . We are trying to take steps at the earliest. It is very important issue and we are also concerned about it. తప్పకుండా సైన్స్ సిటీకి సంబంధించి మేము తెచ్చామని చెప్పుకోము గానీ తెచ్చే ప్రయత్నం చేస్తామని అంటున్నాము . దానికి కూడా ఎంవోయులో ఎంటర్ అయ్యాము . ముందు పదివేల ఎకరాలు తీసుకోవాలని చెప్పారు . మొదట రెండు టిఎంసిలు మీరు ఇస్తే మిగిలింది సముద్రం నుండి తెచ్చుకుంటామని అన్నారు . మొదట రెండు టిఎంసి గండికోట నుండి ఇవ్వడానికి చూశాము . వాళ్లు చెప్పింది చూస్తే నాకు కూడా నమ్మబుద్ధి కావడంలేదు . వాటికి కన్‌సార్షన్ గురించి మిగిలిన సోర్స్ ద్వారా ఎంక్వయిరీ చేసుకుంటే They are very, very strong people. Wherever they have gone they have got high international reputation. క్రెడిబిలిటీ ఉన్న పెద్ద కంపెనీలు . అటువంటి బ్యాక్‌వర్డ్ ఏరియాలో ఇంత తక్కువకు ఇచ్చే కార్యక్రమం జరిగితే, మీ కౌంటర్‌పార్ట్ మోహన్ రెడ్డిగారు కదిరి ఎంఎల్‌ఏ వస్తే అడిగాను . ల్యాండ్ ఇవ్వడానికి జనరల్‌గా నేను చెప్పింది లక్షన్నరకు ప్రిపేర్ కావాలని చెప్పాను . రు . 30, 40 వేలు ఉంటాయి అంటూ ఇప్పడయితే లేవు, ప్రస్తుతానికి రు . 15, 20 వేలు భూములు ఉన్నాయని అన్నారు .

మ.2.40

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : సర్, మా మిత్రులు రఘువీరా రెడ్డి గారు మడకశిరకు మళ్లిస్తున్నారని విన్నాము.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అటువంటిదేమీ లేదు, అది ఒ.డి.సి. ప్రాంతంలోనే వుండబోతోంది. అక్కడ భూములకు రు.15000, రు.20000 విలువ కూడా లేదు. ఎం.ఒ.యు. అయినప్పటి నుంచి ఎవరెవరో కార్లు వేసుకుని వస్తున్నారు, బెంగుళూరు నుంచి వస్తున్నారు, హైదరాబాదు నుంచి వస్తున్నారు అని చెబుతున్నారు. ఆ న్యూసెన్స్ ప్రతి చోటా వుంటుంది. ఎవరూ పేదవారి దగ్గర భూములు కొనకుండా ఆపివేయమని చెప్పాను. అఫిషియల్‌గా, నాన్ అఫిషియల్‌గా చేసే రిజిస్ట్రేషన్లను ఆపివేయమని చెప్పాను.

అక్కడ ఉద్యోగ అవకాశాలను పెంపొందింపజేస్తున్నాము. ఎకరం రు.15000, 20,000 కూడా చెయ్యని భూమిని ఇవ్వాలంటే, వారిని కనీసం లక్ష, లక్షన్నర రూపాయలకు ప్రిపేర్ కమ్మని చెప్పాను. ఎందుకంటే రైతుల భూములకు ఎంత ఎక్కువగా వీలుంటే అంత ఎక్కువగా ఇప్పించే ప్రయత్నం చేస్తున్నాము.

మనం ఇచ్చిన ఎం.ఒ.యు. లో భూములను ఎవరికీ అమ్మకోడానికి అవకాశం లేకుండా ఒక క్లాజు వుంది. అది కాదండీ, ఒకసారి భూములను కొన్న తరువాత మేము డవలపర్స్‌కు బిల్డింగ్ కట్టమనో, ఫ్యాక్టరీలు నెలకొల్పడానికో మేము అమ్మాల్సి వుంటుంది కదా, అందువల్ల మమ్మల్ని అలౌ చేయకపోతే ఎట్లా అని వారు క్లారిఫికేషన్ అడగడానికి వచ్చారు, అది కూడా ఒప్పుకుంటున్నాము. వారి వెంటబడుతున్నాము. వారు కనుక రావడం జరిగితే, 10000 ఎకరాలో, 20000 ఎకరాలో తీసుకుని సైన్స్ సిటీ కనుక వస్తే, ఆ ప్రాంతం స్వరూపమే మారిపోతుంది. అక్కడ వున్న అడ్వాంటేజ్, అక్కడ బెంగుళూరు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు వుంది. మంచి రోడ్లు వుంటే, మీ ఒ.డి.సి.కు, బెంగుళూరుకు మధ్య వున్న 100 కిలో మీటర్ల దూరాన్ని 10 నిమిషాలలో ప్రయాణించవచ్చు. ఆ అడ్వాంటేజ్‌తో వారు వస్తున్నారు. Let us try for that and I will seek your good offices to help in all needful ways.

తరువాత సూయిసైడ్స్ గురించి చెప్పారు. మేము అధికారంలోకి వచ్చాక చాలా ఎక్కువగా జరిగాయి రఘూ. దానికి కారణం ఎవరో నేను చెప్పవలసిన అవసరం లేదు. మొదటి 6 నెలల నుంచి సంవత్సరం లోగా బాగా తగ్గాయి కూడా. దానికి కారణం ఎవరో కూడా అందరికి తెలుసు, నేను చెప్పనక్కర లేదు. అయితే అవి పూర్తిగా ఆగిపోయాయని చెప్పడానికి నేను సిద్ధంగా లేను. ఫార్మర్స్ డిస్ట్రెస్ ఇంకా వుంది. ఇంత కష్టపడినా ఇంక పూర్తిగా అయిపోయాయని చెప్పడానికి వీలు లేదు. కాబట్టి let us all try to solve that problem.

అగ్రికల్చర్‌కు సంబంధించి ఇప్పుడు వున్న గ్రోత్ ఒక్కటే కాదు, అట్లాగే అగ్రికల్చర్ ఒక్కటే కాదు, ఆ అగ్రికల్చర్ మీద డిపెండ్ అయిన వారు వున్నారు,More of people should come in the employment either in industry or knowledge services. డిపెండెంట్స్ తగ్గాలి, వారికి వున్న ప్రొడక్టివిటి పెరగాలి. అగ్రికల్చర్‌తోపాటుగా ఇంకా అనుబంధంగా వున్న యాక్టివిటీస్ లైక్ హార్టీకల్చర్, డెయిరీయింగ్, షీప్ రేరింగ్, ఇవన్నీ చూస్తే, we will try to make sure that things will be lot better.

తరువాత పోచంపల్లి గురించి చెప్పారు. చేనేత కార్మికులకు సంబంధించి ఒక ప్రత్యేక కార్యక్రమం వుంది. మనం చేనేత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నాము. So there is no problem about that. పువ్వాడ నాగేశ్వర రావు గారు మాట్లాడుతూ ఇన్‌కమ్ గురించి అడిగారు. ' వాట్ ' లో, ఎక్సైజులో, రిజిస్ట్రేషన్‌లో ఆదాయం ఎట్లా వుందని అడిగారు. 2004-05లో , అప్పుడు వ్యాట్ లేదు, కమర్షియల్ టాక్సెస్ వుంది. కమర్షియల్ టాక్సెస్‌లో రు.9969 కోట్లు, 2005-06లో అది రు.16200 కోట్లయింది. ఎక్సైజులో 2004-05లో రు.2093 కోట్లు, 2006-07లో రు.3429 కోట్లు, రిజిస్ట్రేషన్‌లో 2004-05లో రు.1883 కోట్లు, 21006-07లో రు.3130 కోట్లు ఆదాయం సమకూరింది. జనరల్‌గా మన ఆదాయంలో మంచి గ్రోత్ వుంది. 20, 25 శాతం అట్లా పెరుగుతోంది. Basically it is because of the general growth. In fact you will be surprised to know that we are the largest consumers of cement in the country as of now. సిమెంట్‌లో మొత్తం భారత దేశంలోనే మన రాష్ట్రం లార్జెస్ట్ ప్రొడ్యూసర్. But consumption is more important. We are the highest consumers in cement.

భూములకు సంబంధించి బడ్జెట్‌లో ఒక సోర్స్ ఆఫ్ ఇన్‌కమ్ లాస్ట్ ఇయర్ నుంచి చూపించుకునే కార్యక్రమం చేసాము. డిపార్ట్‌మెంట్ వారిచ్చిన ఇన్‌ఫర్మేషన్ కాదు కాని, నాకు గుర్తున్నంద వరకూ లాస్ట్ ఇయర్ బడ్జెట్‌లో సుమారు రు.2,500 కోట్ల ఆదాయం భూములు అమ్మగా ప్రభుత్వానికి వస్తుందని బడ్జెట్‌లో చూపించుకుంటే, సుమారుగా రు.2200 కోట్లు వచ్చిందని అనుకుంటాను. ఈ సవంత్సరం రు.8700 కోట్ల మేరకు వస్తుందని అనుకుంటున్నాము. ఇందులో భాగంగానే హౌజింగ్ బోర్డును ఒక స్పెషల్ పర్పస్ వెహికిల్‌గా చేసి కొంత ల్యాండ్ అమ్మి, కొంత పార్ట్ డిజ్ ఇన్‌వెస్ట్ చేసే కార్యక్రమం చేస్తున్నాము. Ultimately we must find innovative ways as to how to get more of money without bothering the common man.

రియల్ ఎస్టేట్ కంపెనీలు విపరీతంగా, ఒక ల్యాండ్ బ్యాంక్‌గా మారుతున్నాయి. మొన్న ఐ.సి.ఐ.సి.ఐ. బ్యాంకు ఎం.డి. చెప్పారు, ఇంత వరకూ మీరు ఈ కార్యక్రమం చేయలేదు, ఇప్పటికే ఆలస్యమైందని అన్నారు. రియల్ ఎస్టేట్ కంపెనీల వారు ఒక్కొక్కరు వన్ లాక్ క్రోర్ అట్లా అసెట్స్ పెట్టుకుని, అందులో 5 శాతం, 10 శాతం అమ్మి, 10000 కోట్లు, 20000 కోట్లు తెచ్చుకునే పరిస్థితి వారికి వున్నపుడు, the Government also should do the same thing and earn more money. What is wrong in it?

సి.పి.ఎం.కు సంబంధించిన సీతారాములు గారు ప్రపంచ బ్యాంకుకు సంబంధించిన కండిషనాలిటీస్ గురించి మాట్లాడారు. మేము వచ్చిన మొదటి రోజు నుంచీ చెప్పింది, ఫ్రీ పవర్ గురించి. ప్రపంచ బ్యాంకుకు ఫ్రీ పవర్ ఇవ్వడం ఇష్టం లేదని మాకు తెలుసు. అయినప్పటికీ మేము లెక్కపెట్టలేదే. ప్రజలకు మేలు జరిగే విషయాలలో ప్రపంచ బ్యాంకు ఇష్టాయిష్టాల ప్రకారం పని చేయము. మేము అనుకున్న మేరకు ఫ్రీ పవర్ ఇచ్చాము. మేము ఫ్రీ పవర్ ఇస్తే, ఫర్దర్ లోనింగ్ వుండదు అనే పద్ధతిలో రియాక్షన్స్ వచ్చాయి. I said, 'O.K., let us see.' But later they themselves came down and they fell into our own line.

నేను ఒకటే మనవి చేస్తున్నాను. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కాని, వరల్డ్ బ్యాంక్ కాని, ఏదైనా కాని, కొన్ని బెటర్ ప్రాక్టీసెస్ విషయంలో సజెషన్స్ ఇస్తే, ఆ సజెషన్స్ ఎవరు చెప్పినా చేస్తాము. బెటర్ ప్రాక్టీసెస్, బెటర్ అడ్మినిస్ట్రేషన్, బెటర్ గవర్నెన్స్. అప్పులు ఇచ్చిన వారు ఫలానా మంచి పని చేయాలంటే, మాకు ఎటువంటి అభ్యంతరమూ వుండదు. ఒకరు చెప్పిన పనుల వల్ల ప్రజలకు ఇబ్బంది వుంటుందని తలిస్తే అది చేయము. అంత వరకూ గ్యారంటీ. నల్గొండకు సంబంధించిన ఫ్లోరైడ్ ప్రాబ్లమ్ గురించి చెప్పారు. హైదరాబాదుకు రు.1200 కోట్లు ఖర్చుపెడుతున్నారంటే, ఖర్చు పెడతాము. ఇంతమంది జనాభా వున్నారు, వారి కోసం ఫేజ్-2 కూడా పెట్టాము. కాని నల్గొండ జిల్లాకు తక్కువేమీ చేయలేదు. గడచిన 2 సంవత్సరాలలో రు.270 కోట్లు ఖర్చు పెట్టాము. మొత్తం ఫ్లోరైడ్ అఫెక్టెడ్ ఏరియాలు 680 గ్రామాలు వున్నాయి. అందులో 356 గ్రామాలకు ఇప్పటికే మంచి నీటిని ఇచ్చాము. ఇంకా మరొక 300 గ్రామాలకు మంచి నీరు ఇచ్చే కార్యక్రమం మరొక రెండు మూడు నెలల్లో పూర్తవుతుంది. ఇంకొక 51గ్రామాలకు పనులు మొదలు కాలేదు. ఈ సంవత్సరంలో మొదలు పెట్టి వచ్చే సంవత్సరానికి పూర్తి చేస్తాము.

శ్రీ సిహెచ్. సీతారాములు : సర్, మంచి నీటి పథకాలను గ్రామాలకు హాండోవర్ చేసేస్తున్నారు, గ్రామ పంచాయతీల దగ్గర డబ్బులు వుండడం లేదు.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : ఇటువంటి లోకల్ ప్రాబ్లమ్స్ వుంటే we will ask the Department to look into it. ఇంతకు ముందు మీరు సి.పి.ఎం. పార్టీ సెక్రటరీ. ఇప్పుడు మీరు ఎం.ఎల్.సి. You are part of

us. You use your good offices to sort it out. తరువాత జయతీ ఘోష్ కమిషన్ నివేదికను గురించి మాట్లాడారు. నాకు తెలిసి అది కంప్లీట్ చేసినట్లున్నాము. Out of 170 recommendations, 140 have already been implemented. మిగిలినవి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చేయవలసింది రకరకాలుగా వున్నాయి. జయతీ ఘోష్ కమిషన్ రిపోర్టులో in fact she herself appreciated. ఆయన కాని, స్వామినాథన్ గారు కాని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ మధ్య కాలంలో వ్యవసాయానికి సంబంధించి జరుగుతున్న కార్యక్రమాలను అప్రిషియేట్ చేస్తున్నారు.
మ.2.50

జిల్లాలలో వ్యవసాయానికి సంబంధించి వ్యవసాయదారులకు, ప్రైమ్ మినిస్టర్ ప్యాకేజ్‌లో రు.3,000 కోట్ల వడ్డీ వయబుల్ క్రింద దాదాపుగా అది వచ్చే పరిస్థితి ఉంది. మళ్లీ వ్యవసాయ శాఖామంత్రిగారు మట్లాడడానికి వెళుతున్నారు. మనకు తప్పకుండా వస్తుందనే అనుకుంటున్నాము. ఇప్పుడు రు.2,000 కోట్ల వరకూ అయింది. ఇంకా రు.1,500 కోట్లు క్లియర్ కావలసి ఉంది. అయితే మనం మళ్లీ సగం పెట్టుకోవాలి. సగం మనమూ, సగం వారూ పెట్టుకోవాలి.

ప్రభుత్వ ఉద్యోగాల గురించి మాట్లాడారు. ఎన్.జీ.ఓ. హౌజింగ్ గురించి మాట్లాడలేదు. నేను అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్.జీ.ఓలకు, టీచర్లకు హౌజింగ్ ఇవ్వాలని ఇంతకుముందు ఎప్పుడూ ఇవ్వని విధంగా ప్రతీ చోట్లా ఇళ్ల స్థలాలు ఇప్పించే కార్యక్రమం చేయడం జరిగింది. ఒక్క హైదరాబాదులోనే రు.3,000 కోట్ల విలువైన స్థలాన్ని గచ్చీబౌలి ప్రాంతంలో లెక్కచేయకుండానే ఇచ్చాము. ఎస్.సి., ఎస్.టి.,లకు స్పెషల్ కాంపొనెంట్ ఖర్చుల గురించి అడిగారు. పోయిన సంవత్సరం 25 శాతం, కరెక్ట్‌గా చెప్పలేకపోతున్నాము. ఈ విధంగా, ఖర్చు బాగా పెంచగలిగాము కాబట్టి ఎస్.సి., ఎస్.టి కాంపొనెంట్‌లో ఇందిరమ్మ 20 సూత్రాల పథకం ఇంప్లిమెంటేషన్‌లో దాదాపు 12వ ఫేజ్‌లో ఇక్కడ ఉన్నాము. ఇప్పుడు నంబర్ వన్ స్థానానికి వచ్చాము. ఎక్కడయినా, ఇండివిడ్యుయల్ సమస్య ఉంటే, ఉండవచ్చు, డిపార్ట్‌మెంట్ ద్వారా పరిష్కరించుకోవచ్చు. మొత్తం మీద ఎస్.సి., ఎస్.టిలకు కలిపి 23 శాతం స్పెషల్ కాంపొనెంట్ ప్రోగ్రామ్ ద్వారా ఇవ్వాలి. పోయినసారి 25 శాతం చేయడం జరిగింది. అంతకన్నా తగ్గకుండా చేస్తాము. గ్రామ పంచాయితీలకు సంబంధించి, అధికారాలు, నిధులు ఇచ్చారు. Whatever is to be done, we are totally for it. డి.పి.సిల నియామకాలు అన్నీ పూర్తయ్యాయి. రంగారెడ్డి జిల్లా తప్ప అన్నీ అయ్యాయి. Whatever is to be done to strengthen the Panchayat Raj, we will definitely do it.

ఉత్తర్వు నెం:610 ఇంప్లిమెంటేషన్‌కి సంబంధించి అన్ని కార్యక్రమాలు చేస్తున్నాము. క్యాబినెట్ సబ్ కమిటి ఉంది. ఆఫీసర్స్ కమిటి ఉంది. హౌజ్ కమిటి ఉంది. వారంతా ఫ్రీక్వెంట్‌గా డీటైల్డ్‌గా మానిటరి చేస్తున్నారు. ఎంత త్వరగా అయితే అంత త్వరగా ఈ 610 జీ.ఓని ఇంప్లిమెంట్ చేయాలని ఈ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. ఇది చాలా చిన్న ఇష్యూ. అనవసరంగా సెన్సిటివ్‌గా తయారుచేస్తే ఎవరికీ మంచిది కాదు. We are totally aware of it. నేను ఇంకా చెబుతున్నాను. It is not only in letter, but also in spirit. ఎక్కడెక్కడ అవకాశం ఉందో, రెట్రాస్‌పెక్టివ్‌గా కాకుండా, ప్రాస్పెక్టివ్‌గా స్పిరిట్‌తో పోదామని అంటున్నాను. బేసిక్‌గా లోకల్‌వారికి లోకల్ జాబ్స్ కావాలి. అందులో ఎవరికి అభ్యంతరం ఉండాలి? ఏ జిల్లాలో వారికి ఆ జిల్లాలోనే ఉద్యోగాలిచ్చే కార్యక్రమం చేస్తే, మొన్ననే, ఆర్.టి.సిలో ఇదే విషయం చెప్పాను. అలా చేస్తే, ఇంకా బాగా ఎఫెక్టివ్‌గా పని చేసే అవకాశం ఉంటుంది.

నల్గొండ జిల్లాకి సంబంధించి వాటర్ అలొకేషన్ గురించి మాట్లాడారు. ఆల్‌రెడి ఉన్న ప్రాజెక్టులలో ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులలో ఫ్యూచర్‌లో ఎక్స్‌ర్‌సైజ్ చేసినా, నల్గొండ ప్రాజెక్టులలో డ్రింకింగ్ వాటర్‌కి, ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కి మొత్తం 200 టి.యం.సి.,లకుగాను 197.5 టియంసి., పైప్‌లైన్ ఉంది. దానికి ప్రత్యేకంగా ప్రయత్నం చేస్తున్నాము. తెలంగాణా ప్రాజెక్టుల గురించి మాట్లాడారు. అక్కడ రావలసిన ప్రపోర్షనేట్‌కన్నా ఎక్కువగా వస్తోంది. మాకు తెలుసు. తెలంగాణా, రాయలసీమ రెండూ బ్యాక్‌వర్డ్ ఏరియాస్. ఎక్కడ బాగా అభివృద్ధి చెందినవిగా ఉన్నాయో, అక్కడ కొంత తక్కువ డెవలప్‌మెంట్ ఉంటుంది. దురదృష్టం, గోదావరి జిల్లాలలో కూడా అప్‌ల్యాండ్ ఏరియాస్ ఉన్నాయి. అక్కడ కూడా అభివృద్ధి చెందాలి. ఇక్కడ చేస్తూనే అక్కడ కూడా అభివృద్ధి చేయాలంటే, టి.ఆర్.ఎస్., ఏదో ఒక విధంగా పోలవరానికి అభ్యంతరం సృష్టిస్తోంది. I would request you to please use your good offices with your leaders and see that they do not come in the way of Polavaram. తెలంగాణాకి ఎక్కడా తక్కువకానీ, తప్పుకాని చేయము. కానీ పోలవరానికి వారు అడ్డుపెట్టకుండా ఉండాలని కోరుతున్నాను.

## అనధికార సవరణలు

SRI CHERUPALLI SEETHA RAMULU: Sir, I beg to move:

"Add the following at the end:

"It is, however, regretted that no mention has been made in the address about the recent agreement with the World Bank, its consequences for the people and about further loans under negotiation with the Bank and their purpose,"

"It is, however, regretted that nomention has been made in the address about the implementation of Jayathi Ghosh Commission recommendations in spite of repeated demands of the farmers; and waiver of interest component of merged 2004 rescheduled loans of farmers and erroneously mentioning that central rehabilitation package helps to write off overdue interest of Rs.3000 crores,"

`"It is, however, regretted that address erroneously mentions creation of 12 lakh acre irrigation potential though the said projects have not yet been completed along with canals to convey water from the reservoirs."

"It is, however, regretted that the allocated special component and triabl sub-plan funds of 2006-07 were kept unutilized deliberately without mentioning the same in the address but stating that the allocation has been raised to 25% of the budget,"

"It is, however, regretted that no mention has been made in the address about continuing suicides of the farmers, handloom workers, rural artisans, unbridled price raise, failing public distribution system, increasing unemployment and underemployment and steps contemplated to mitigate the same,"

"It is, however, regretted that no steps have been mentioned regarding payment of ex-gratia to all eligible suicide committed handloom workers disregarding the commitment of the Government in the matter,"

"It is, however, regretted that no mention has been made in the address about implementing any rational and scientific policy to allocate assured, excess and flood

waters to various projects in the State to avoid inter and intra-regional discrimination and acrimony over water allocation,"

"It is, however, regretted that mention has been made in the address about construction of 17.85 lakh rural pucca houses without completing even 10-15% of already sanctioned houses under Rajiv Gruhakalpa,"

"It is, however, regretted that no mention has been made in the address about the steps taken to fill up all existing vacant posts with regular employment in various Government departments, public institutions and undertakings in the State to help unemployed youth,"

"It is, however, regretted that no steps have been mentioned in the address to fill up all existing vacancies in public hospitals in the State; and to allocate required funds, to purchase medicines, equipment etc., for treating the poor patients, without any budgetary constraints,"

"It is, however, regretted that no mention has been made in the address to improve the quality of school education t9 bridge the gap in the standard between public and private institutions but mentioning about opening of concept schools leading to further widening of the existing gap,"

"It is, however, regretted that no mention has been made in the address about introduction of comprehensive legislation to promote the welfare of increasing millions of unorganized workers in the State,"

"It is, however, regretted that no mention has been made in the address about comprehensive legislation for the welfare of over a crore of agriculture workers in the State,"

"It is, however, regretted that no steps have been mentioned in the address to ensure regular and monthly payment of wages to Anganwadi workers, Municipal workers, Gram Panchayat workers, Vidya volunteers, Health workers, Contract workers; and salaries to the lecturers of aided Junior and Degree colleges in the State,"

"It is, however, regretted that no mention has been made in the address about the steps contemplated to implement the recommendations of Koneru Ranga Rao Committee about assigned and other lands in the State,"

"It is, however, regretted that no mention has been made in the address about the effective and full utilization of allocated funds and increasing the allocations to improve of BC welfare in the State," and

"It is, however, regretted that no mention has been made in the address about improving the living conditions of minority communities through any expansion of development avenues,"

SRI M.V.S.SARMA: Sir, I beg to move:

"Add the following at the end:

"It is, however, regretted that no mention is made in the Governor's address about the failure of the State Government in preventing the spate of farmers' suicides in the State,"

"It is, however, regretted that no mention is made about the failure of the State Government in rehabilitating the displaced persons under Gangavaram Port Project and certain other Projects,"

"It is, however, regretted that no mention is made about the inability of the State Government in evolving HRD Training Programmes for Graduates of the State, especially the unemployed graduates of North Andhra districts such as communication skills in English language, to enable them to stand up to the competition in employment in the IT industry fast developing around Visakhapatnam,"

"It is, however, regretted that no mention is made in the Governor's address about the failure of the State Government in filling all the vacancies in the agency area of the State,"

"It is, however, regretted that no mention is made in the Governor's address about he failure of the State Government in allocating house sites to the poor people of Visakhapatnam," and

"It is, however, regretted that no mention is made in the address about the failure of the State Government in redressing the problems of Government Teachers and Grama Sevaks of the State,"

SRI CHUKKA RAMAIAH: Sir, I beg to move:

"Add the following at the end:

"The issue of giving regular time scale to Educational Volunteers appointed through DSC-1998, will be considered,"

"The Teachers selected in DSC-2006 will be given jobs in the beginning of 2007-08 academic year,"

"Permission will be granted to fill up the vacant posts and for promotions in aided schools,"

"A legislation on Right to Education will be enacted by introducing the bill in Legislative Assembly and in Legislative Council,"

"Unemployment allowance will be paid to those unemployees who could not get employment in Public Enterprises within two years after completing their education,"

"Regular pay scale will be given to the teachers appointed on contract basis in Social Welfare Residential Schools,"

"Head Masters and Teachers as per staff pattern, Watchmen will be appointed in all the Zilla Parishads and Municipal High Schools,"

"The posts of Mandal Educational Officers and Clerks to maintain the offices will be sanctioned,"

"Order issued to include two year of apprenticeship in appointment orders of teachers though such period of apprenticeship is not found in subordinate service rules pertaining to teachers," and

"Vocational Educational Teachers appointed in 1983-84 in High Schools will be absorbed in to regular posts of Art, Craft and Drawing Teachers posts."

CHAIRMAN: Motions moved. The question is:

"Add the following at the end:

"It is, however, regretted that no mention has been made in the address about the recent agreement with the World Bank, its consequences for the people and about further loans under negotiation with the Bank and their purpose,"

"It is, however, regretted that nomention has been made in the address about the implementation of Jayathi Ghosh Commission recommendations in spite of repeated demands of the farmers; and waiver of interest component of merged 2004 rescheduled loans of farmers and erroneously mentioning that central rehabilitation package helps to write off overdue interest of Rs.3000 crores,"

`"It is, however, regretted that address erroneously mentions creation of 12 lakh acre irrigation potential though the said projects have not yet been completed along with canals to convey water from the reservoirs."

"It is, however, regretted that the allocated special component and triabl sub-plan funds of 2006-07 were kept unutilized deliberately without mentioning the same in the address but stating that the allocation has been raised to 25% of the budget,"

"It is, however, regretted that no mention has been made in the address about continuing suicides of the farmers, handloom workers, rural artisans, unbridled price raise, failing public distribution system, increasing unemployment and underemployment and steps contemplated to mitigate the same,"

"It is, however, regretted that no steps have been mentioned regarding payment of ex-gratia to all eligible suicide committed handloom workers disregarding the commitment of the Government in the matter,"

"It is, however, regretted that no mention has been made in the address about implementing any rational and scientific policy to allocate assured, excess and flood waters to various projects in the State to avoid inter and intra-regional discrimination and acrimony over water allocation,"

"It is, however, regretted that mention has been made in the address about construction of 17.85 lakh rural pucca houses without completing even 10-15% of already sanctioned houses under Rajiv Gruhakalpa,"

"It is, however, regretted that no mention has been made in the address about the steps taken to fill up all existing vacant posts with regular employment in various Government departments, public institutions and undertakings in the State to help unemployed youth,"

"It is, however, regretted that no steps have been mentioned in the address to fill up all existing vacancies in public hospitals in the State; and to allocate required funds, to purchase medicines, equipment etc., for treating the poor patients, without any budgetary constraints,"

"It is, however, regretted that no mention has been made in the address to improve the quality of school education t9 bridge the gap in the standard between public

and private institutions but mentioning about opening of concept schools leading to further widening of the existing gap,"

"It is, however, regretted that no mention has been made in the address about introduction of comprehensive legislation to promote the welfare of increasing millions of unorganized workers in the State,"

"It is, however, regretted that no mention has been made in the address about comprehensive legislation for the welfare of over a crore of agriculture workers in the State,"

"It is, however, regretted that no steps have been mentioned in the address to ensure regular and monthly payment of wages to Anganwadi workers, Municipal workers, Gram Panchayat workers, Vidya volunteers, Health workers, Contract workers; and salaries to the lecturers of aided Junior and Degree colleges in the State,"

"It is, however, regretted that no mention has been made in the address about the steps contemplated to implement the recommendations of Koneru Ranga Rao Committee about assigned and other lands in the State,"

"It is, however, regretted that no mention has been made in the address about the effective and full utilization of allocated funds and increasing the allocations to improve of BC welfare in the State,"

"It is, however, regretted that no mention has been made in the address about improving the living conditions of minority communities through any expansion of development avenues,"

"It is, however, regretted that no mention is made in the Governor's address about the failure of the State Government in preventing the spate of farmers' suicides in the State,"

"It is, however, regretted that no mention is made about the failure of the State Government in rehabilitating the displaced persons under Gangavaram Port Project and certain other Projects,"

"It is, however, regretted that no mention is made about the inability of the State Government in evolving HRD Training Programmes for Graduates of the State, especially the unemployed graduates of North Andhra districts such as communication skills in English language, to enable them to stand up to the competition in employment in the IT industry fast developing around Visakhapatnam,"

"It is, however, regretted that no mention is made in the Governor's address about the failure of the State Government in filling all the vacancies in the agency area of the State,"

"It is, however, regretted that no mention is made in the Governor's address about he failure of the State Government in allocating house sites to the poor people of Visakhapatnam,"

"It is, however, regretted that no mention is made in the address about the failure of the State Government in redressing the problems of Government Teachers and Grama Sevaks of the State,"

"The issue of giving regular time scale to Educational Volunteers appointed through DSC-1998, will be considered,"

"The Teachers selected in DSC-2006 will be given jobs in the beginning of 2007-08 academic year,"

"Permission will be granted to fill up the vacant posts and for promotions in aided schools,"

"A legislation on Right to Education will be enacted by introducing the bill in Legislative Assembly and in Legislative Council,"

"Unemployment allowance will be paid to those unemployees who could not get employment in Public Enterprises within two years after completing their education,"

"Regular pay scale will be given to the teachers appointed on contract basis in Social Welfare Residential Schools,"

"Head Masters and Teachers as per staff pattern, Watchmen will be appointed in all the Zilla Parishads and Municipal High Schools,"

"The posts of Mandal Educational Officers and Clerks to maintain the offices will be sanctioned,"

"Order issued to include two year of apprenticeship in appointment orders of teachers though such period of apprenticeship is not found in subordinate service rules pertaining to teachers," and

"Vocational Educational Teachers appointed in 1983-84 in High Schools will be absorbed in to regular posts of Art, Craft and Drawing Teachers posts."

(Pause)

The motions were negatived and the amendments were lost.

CHAIRMAN: The motion moved by Sri Palvai Govardhan Reddy is before the House. The question is:

"That the Address be presented to the Governor as follows:

"That the Members of Andhra Pradesh Legislative Council assembled in this First Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Members of Legislative Council on 3.4.2007."

(Pause)

The motion was adopted and the Address was presented.

## శాసన పరిషత్తు మొదటి సమావేశపు గణాంక వివరముల పట్టిక

CHAIRMAN: Now I announce the statistics for the First Session of Andhra Pradesh Legislative Council from 02.04.2007 to 10.04.2007.

| | | |
|---|---|---|
| 1. No. of days for which the Council sat | ... | 5 |
| 2. No.of Hours for which the Council worked | ... | 15 Hrs. 40 Mts. |
| 3. No.of Speeches made by the Members | ... | 81 |
| 4. No.of Statements made by the Minister | ... | 1 |

**Party position in the Council as on 10.04.2007**

| | |
|---|---|
| 1. Indian National Congress | 23 |
| 2. Telugu Desam Party | 9 |
| 3. Telangana Rashtra Samithi | 3 |
| 4. Communist Party of India (Marxists) | 1 |
| 5. Communist Party of India | 2 |
| 6. All India Majlis Ittehad-Ul-Muslimeen | 1 |
| 7. Independents | 13 |
| 8. Nominated | 12 |
| 9. Vacant | 26 |
| Total:- | 90 |

Now with the consent of the House I adjourn the House sine die.

(The House adjourned sine die at 2.57 p.m.)